సంపుటము – III
నెం. 2

5 ఏప్రిల్, 1998,
శుక్రవారము,
(శక సం. 1920,
చైత్రం – 13).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. వాయిదా తీర్మానముల అనుమతి గురించి. .. | 97 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. .. | 100 |
| 3. | సభా కార్యక్రమము. .. | 138 |
| 4. | జీరో అవర్. .. | 142 |
| 5. | అర్జీల సమర్పణ. .. | 169 |
| 6. | సంతాప తీర్మానము. .. | 170 |
| 7. | సభా సమక్షంలో ఉంచిన పత్రము. .. | 171 |
| 8. | ప్రభుత్వ బిల్లులు : (1) 1998 రిజిస్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు. .. | 171 |
| | (2) 1998 భారతీయ స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు. (ప్రతిపాదించబడినవి). .. | 171 |


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1998.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **సభాపతి** | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| **ఉప సభాపతి** | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| **అధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ సి. వెంకటేశన్ |
| **కార్యదర్శి** | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనిబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : పదునాల్గవ రోజు)

---

శుక్రవారము, 3 ఏప్రిల్, 1998

---

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(గౌ॥ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- స్పీకర్ సర్, ఇంటర్మీడియేట్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్స్ రాక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఈ విధంగా వుంటే వాళ్ళు ఏ విధంగా పరీక్షలు వ్రాస్తారు సార్?

శ్రీ పి· రామయ్య (నిడుమోలు):- విద్యార్థుల గతి ఏమవుతుందో ఒకసారి ఆలోచించండి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):- పరీక్షా విధానం సరిగా లేకపోవడంవల్ల కొన్ని లక్షల మంది విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు·

శ్రీ పి· రామయ్య:- అధ్యక్షా, పరిస్థితి ఈ విధంగా వుండడంవల్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- నిన్న బోర్డులో జరిగిన విషయంపై చర్చించడానికి అనుమతి యివ్వండి సార్, గవర్నమెంట్ ఏమి చేస్తోందో తెలుసుకుందాం·

Mr. Speaker:- I have received one notice of adjournment motion given by Sarvasri P. Nageswara Rao, Vanka Satyanarayana,

K. Subba Raju. Ch. Vittal Reddy. K. Ramakrishna. D. China Mallaih V Abbaiah G. Yadagiri Reddy. M Anjaneyulu. U. Narayana Rao. G. Demudu. P. Janardhana Reddy. M. Kodanda Reddy Gade Venkat Reddy Dr D.L. Ravindra Reddy Kanna Lakshmi Narayana. D.S. Redya Naik, K.R. Suresh Reddy. D Nagender J C Diwakar Reddy. K Rambhupal Reddy. S. Sambaiah. C K. Jayachandra Reddy T. Jeevan Reddy. M. Sikhamani. R. Venkat Reddy. N. Venkata Rama Raju Gudibandi Venkat Reddy. N. Varadarajulu Reddy. K Yanadi Reddy. E. Pratap Reddy M. Sashidhar Reddy Dr P.V. Ranga Rao. R. Damodhar Reddy. Devineni Rajasekhar. G. Muddukrishnama Naidu. M. Narsimhulu, Gade Lingappa, Kotha Kota Prakash Reddy. Paturu Ramayya, N. Raghava Reddy, J. Venkaiah, D. Raja Gopal. M.A. Gafoor, S Venkata Veeraiah, Ch. Raja Reddy, T. Chenchaiah, K. Ramulu, K. Bojji, K. Venkatanarasaiah, Smt. P. Bharathi -- with regard to the failure of the Government in conducting the Intermediate Examinations in the State causing most inconvenience to the students appearing for the examinations and also the rift between the staff of the Intermediate Board which has gone to the extent of fist fighting on 2nd April, 1998. It has been disallowed.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఇది ఏడు లక్షల అరవై వేల మంది విద్యార్థుల బాధ. వారికి హాల్‌టికెట్స్ రాక, ఎకామొడేషన్ సరిగా లేక చాలా యిబ్బందులు పడుతున్నారు. ఈ వాయిదా తీర్మానాన్ని ఎలా వేయుండి సార్.

**Mr. Speaker:-** You give notice under Rule 304 which I will admit so that you can discuss it.

(Interruptions)

Already. a Statement on that has been given by the Government yesterday. You were clarified by the Government also. If you want to discuss it under Rule 304 then I have no objection to it.

(Interruptions)

That is why I have disallowed it.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది సార్·

Mr Speaker:- Let me first complete the question hour. You can raise the issue during zero hour.

(Interruptions)

If you allow me to conduct the business, you will get an opportunity during zero hour.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- ప్రభుత్వం బ్రహ్మాండంగా పని చేస్తోందని అంటున్నారు, ఏమి చేస్తోంది, హాల్ టికెట్స్ లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారు, డిపార్టుమెంట్ వుందా, అసలు గవర్నమెంట్ వుందా?

Mr. Speaker:- I have scrapped the special mention. If you are so particular then you can raise the issue during zero hour.

(Interruptions)

During zero, I will permit one from each political party to speak on the subject and see that the Government answer the same.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, విద్యార్థులను నేలమీద కూర్చోబెడుతున్నారు, నిన్న మీరు ఏమి చెప్పారు, అన్నీ సజావుగా జరుగుతున్నాయని చెప్పారు, చంద్రశేఖర్‌రెడ్డిగారూ చూడండి, మీ పరీక్షా విధానం ఏవిధంగా వుందో·

Mr. Speaker:- I will go according to my procedure. At this juncture, I do not give mike to any body.

(Interruptions)

During zero hour, I will give opportunity to all the political parties to react and I will ask the Government to reply to some extent.

(At this juncture, S/Sri T. Jeevan Reddy, N. Varadarajula Reddy M. Narsimhulu, G. Muddukrishnama Naidu went to the podium and showed the news paper to the Hon'ble Speaker)

Don't come to the podium. Before coming to the Assembly, I will go through all the newspapers. You need not show it to me.

(Interruptions)

Since it is very important issue, I will give opportunity during zero hour to all the political parties to react. I have relaxed the rigid rules soa s to enable all the political parties to react on the issue.

(The Congress Party Members resumed their seats.)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

అటవీశాఖ పునర్వ్యవస్థీకరణ

141—

*6797– సర్వశ్రీ పాటూరు రామయ్య, జక్కా వెంకయ్య (అల్లూరు), ఎన్. రాఘవ రెడ్డి (నక్రేకల్), ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), టి. వెంచయ్య (సంతనూతలపాడు), కె. బొజ్జి (భద్రాచలం), డి. రాజగోపాల్(ఆచంట), శ్రీమతి పి. భారతి(సత్తెనపల్లి) :– అడవులు, పర్యావరణం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ ఫర్ డెవలప్‌మెంట్‌కు చెందిన అధ్యయన బృందం రాష్ట్రంలో అటవీ శాఖ పునర్వ్యవస్థీకరణకు సిఫారసు చేసిన విషయం వాస్తవమేనా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి;

(ఆ) ఆ సిఫారసుల ప్రతిని సభాసమక్షంలో వుంచగలరా,

(ఇ) 1–4–1997 తేదీన సర్వీసులనుండి తొలగించిన గ్రామ అటవీ సేవకులకు ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

అడవులు, పర్యావరణ శాఖమంత్రి (శ్రీ ఎన్. రామకిషన్‌రావు):– (అ) అవునండి. ఆంధ్రప్రదేశ్ అటవీ పెంపకం ప్రాజెక్టు సంస్థాగత అభివృద్ధి అధ్యయనంలో ఒక అంశాన్ని కలిగివున్నది. హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంటుకు ఈ అధ్యయాన్ని అప్పగించడమయింది. (సి.ఒ.డి.) అధ్యయనాన్ని నిర్వహించి, వివిధ

స్థాయిలలోని శాఖీయ అధికారులతోను, శాఖలోని వివిధ సర్వీసు సంఘాలతోను ఈ విషయాన్ని చర్చించిన తరువాత, శాఖ ప్రతిపాదిత సంస్థాగత అభివృద్ధికి తమ సిఫారసులతోపాటు నివేదికను సమర్పించింది· 1995, డిసెంబరులో సంస్థ తన నివేదికను సమర్పించింది· నివేదిక అందిన తరువాత, సిఫారుసులను కూలంకషంగా విశ్లేషించి, నివేదిక సమర్పించడం కొరకు శాఖీయ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది· అటవీ పరిశోధన, భౌగోళిక సమాచార విధానం (జి·ఐ·ఎస్·) సమాచార నిర్వహణ విధానానికి (ఎం·ఐ·ఎస్·) సంబంధించి, కన్సెల్టెంట్ల సిఫారసులను అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ ప్రొటెక్టెడ్ అండ్ అప్లికేషను సిస్టం (ఐ·పి·ఎ·ఎస్) రక్షిత ప్రాంతాల నిర్వహణపై శాఖీయ కమిటీ (1995) అటవీశాఖ పునర్ వ్యవస్థీకరణపై శాఖీయ కమిటీ (1992) కన్సెల్టెంట్ల సిఫారసులను, ప్రధాన పరిపాలనా విభాగంలోని సిఘా, అమలుశాఖ డైరెక్టరు సిఫారసులను, అదేవిధంగా శాఖలోని వివిధ సర్వీసు సంఘాలుచేసిన సూచనలను పరిశీలించి కమిటీ తన నివేదికను సమర్పించింది· ఆ ప్రకారంగా, ముసాయిదా పునర్వ్యవస్థీకరణ నివేదికను 27–6–1996 తేదీన ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది· 22–7–1996 తేదీన ప్రభుత్వస్థాయిలో జరిగిన సమావేశంలో ఈ నివేదికపై చర్చించి, మరికొన్ని సూచనలు చేయడం జరిగింది· ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నందున తాత్కాలిక చర్యగా ఏవిధమైన ఆర్థిక చిక్కులు లేకుండా రీడిప్లాయిమెంటుద్వారా కొన్ని చర్యలను వెంటనే చేపట్టాలని భావించడం జరిగింది· ఈ విషయాన్ని దృష్టిలోవుంచుకొని సవివరమైన ప్రయోగాలు చేయడం జరిగింది· సంస్థాగత అభివృద్ధి అధ్యయనం (ఐ·డి·ఎస్) లక్ష్యలలో చాలావాటికి అనువుగావుండే పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలను రూపొందించడం జరిగింది· ఈ ప్రతిపాదనలను 7–1–1997 తేదీన ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది· వీటిని 22–10–97 తేదీన మరల మార్పుచేయడం జరిగింది· ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి·

(ఆ) అవునండీ·

## అనుబంధము

## RECOMMENDATIONS OF CENTRE FOR ORGANIZATION DEVELOPMENT (COD) HYDERABAD

**Goals and Strategies :**

1. For effective implementation of the strategic shift from policing to participation, re-orientation of the forest department in terms of competence, systems, skills and attitudes will be necessary.

2. Goal clarity needs to be enhanced by clearly communicating the department s goals and priorities.

3. The positive elements of the external enlvironment (increased availability of funds and technical support) need to be utilized effectively to counter the impact of negative factors and constraints.

4. The goal of generating revenue for the department as well as the state should be consistent with the goal of sustained development and the carrying capacity of the forests.

5 The forest department should influence the state government to limit the free grazing policy.

6. The success of JEM will depend on the forest guard. Therefore the forest guards have to be trained in order to equip them with the skills required to effectively communicate the essence and meaning of the JEM movement.

7. The forest department should have a clear policy of involving other departments in implementing JEM. Such co-operation and co-ordination needs to be institutionalized and sustained through various mechanisms like district/state level co-ordination committees as well as by inter personal relations

8. Selected officers should be sent on deputation to other agencies engaged in tribal and rural development as well as secretariat postings to enhance inter-departmental co-ordination.

9. The new statergic thrusts need to revolve around the elements of (i) participation (ii) co-operation and (iii) specialization.

10. Local people should be involved in the planning and management of forests.

11. The forest department should seek the private sector involvement in popularizing non-conventional energy products, such as solar chulha, biogas and products made of wood substitutes.

12. R & D driven policies for forest management should be developed. Further, it will be necessary to bring in outside expertise at mid-career levels to augment the avilable expertise.

13. The forest department should discontinue or transfer to other institutions such activities which do not belong to the core functions of the department e.g., distribution of seedlings or which can be handled better outside the departmental structure, eg , saw mills.

14. The external environment needs to be managed by internal actions of the department as also with support from others. In this context, it will be imperative that the forest department takes the first step forward and seeks collaboration from all those who have a stake in the forestry sector.

15. The forest department can influence the state/central governments in amending the legislation for minimum punishments and to make it more contemporary (indexed to inflation).

16. The decision to establish a forest development fund should be expedited.

17. A small structure, both at the head quarters and the territorial circles needs to be created so as to communicate to employees and outside public about the good work being done by the department.

18. An effective intelligence network needs to be built.

19. Use HRD as a strategy for managing change effectively.

Structure and Systems :

20. Employment of forest guards to be done on the basis of forest cover and the work load of JFM in respective areas. Further, the average beat area to be demarcated on the basis of GIS data.

21. Concept of forest station to be effectively implemented, with existing manpower and resources.

22. Range to be co-terminus with the mandal. Depending on the extent of forest land, a range may have one or more mandals.

23. Merge functional divisions like logging, bamboo wighment and plantation with territorial devisions and redeploy the staff.

24. Abolish the sub-division concept and introduce small and multifunctional divisions.

25. For better co-ordination with district administration, ensure regular meetings of the district level co-ordination committee.

26. A district forest officer, to be appointed as a staff officer to the conservator of forests for the purpose of co-ordination with district administration. He will also be the focal point of district level planning and externsion of technical support to farmers for tree cultivation.

27. All territorial and functional divisions in a circle should report to the territorial conservator of forests for better co-ordinlation.

28. Regional CCFs to be established to strengthen the territorial thrust of the forest department. Specific powers of the PCCF need to be delegated to RCCFs.

29. The proposed Board of Management consisting of PCCF and CCFs should be activated to ensure continuity of strategic thinking and action.

30. R&D and HRD need to be strengthened at head quarters and should be headed by a CCF level officer. Also appoint a conservator of forests level officer to head publicity and public relations wing at the head quarters.

31. A policy planning and budgeting unit, should be established and it should supply the department with supply demand projections.

32. The planning period for forestry should synchronize with the five-year development plans. Forestry plans need to be integrated with plans of other sectors.

33. There should be strategic planning at the district level and working plans at the division level. Further, there is a need for reforming the working plan concept into a forest management planning system.

34. More administrative and financial powers need to be delegated down the line and rationalized by inflation indexing.

35. Infrastructural facilities (viz., housing, staff, communication equipment and vehicles) need to be augmented. Details of requirement must be worked out by matching needs with resources.

36. For effective co-ordination, a state level forest committee should be established under the chief secretary's chairmanship. Similar committees at district and mandal levels should promote interdepartmental co-operation for the forestry sector.

37. There is a need to emphasize participatory decision making and decentralization of power.

Culture and Values :

38. Four core values, viz., (i) Concern for environment (ii) Concern for employees (iii) Concern for people in and around forests and (iv) Co-operation with other departments and agencies must be articulated and communicated to every one. Appropriate norms of behaviour under each core value must be built into the systems of management and reward systems.

39. Four strategies for building a new culture which revolves around the four core values were suggested. These are: (i) Reward mechanisms for reinforcement (ii) Communication by seniors (iii) Systems and (iv) Training.

H.R.D. :

40. The postings at the senior levels should be for a minimum period of three years and postings in vulnerable and sensitive areas can be for shorter period.

41. Placement in specialized functions like R & D, Wild Life, Soil conservation and Watershed management etc, should be based on expertise and functional specialization should be encouraged by providing incentives so as to make them attractive.

42. Concerted effort should be made to redeploy the staff working in some of the functional divisions such as teak plantation, logging, bamboo weighment etc.

43. The performance of an employee should be linked with specific and measurable standards of performance. In this context, the performance appraisal for deputy range officers

and below and senior assistants and below in the ministerial staff should be revived.

44. In order to build a sense of team work, the performance appraisal at the lower levels should be linked with team performance.

45. It is important to introduce incentive schemes to motivate employees.

46. A clear training policy needs to be formulated to ensure that competence building efforts and career advancement needs are consistent with the department's goals and the emerging challenges.

47. The foundation course for IFS and SFS need to be redesigned to include managerial, interpersonal and conceptual skills also.

48. For range officers, apart from forestry, training should also focus on computers, interpersonal and managerial skills.

49. The training for foresters and forest guards must be made mandatory and they should not be posted before the successful completion of training. Apart from technical forestry, training should include elements of human behaviour, communication skills, public relations, and liaisoning skills.

50. Duration of training prescribed now is OK but keeping in view the limitations of training infrastructure, duration can be reduced to enable larger coverage and to clear the backlog. This deficiency can later be made up by refresher courses.

51. Special training should be given to those officers who will be posted in functional areas.

52. Special computer training should be organized for all officers at the level of range officer and above.

53. Refresher courses should be conducted, atleast once in three years, for all employees on a continuous basis.

54. Those officers who get promoted from DRO to FRO from FRO to SFS or from SFS to IFS should be given compulsory training before confirmation in the new cadre.

55. Special thrust is required for understanding and practice of core values for changing the mind set of the employees. Thus, reorientation training should be conducted to change the traditional dysfuncltional beliefs and attitudes of employees.

56. Special training for trainers should be given to the officers who will be imparting in-house training. This can be organized by external training institution.

57. Keeping in view, the above training requirement, the infrastructure needs to developed further. At the Dullapally training centre additional administrative block, hostel facilities and can be augmented.

It is worth noting that the sanction for this expansion had been granted but, work has not started as yet. It can be taken up immediately.

**Management of Change :**

58. Management of Change should be on the personal agenda of senior officers occupying the key leadership positions in the department.

59. A clear vision and future role of APFD needs to be articulated and communicated to all the employees.

60. The department should begin implementing those changes on which there is general agreement and which can be implemented without approval of external agencies (e.g., mandatory training for forest guards).

61. Officers in the key leadership positions should identify impediments to change and make appropriate use of change management instruments i.e. Police (coercion), media (persuasion) and school (education).

62. Leaders at various levels should ensure improvement in productivity of the existing resources, before additional resources are mobilized.

A.P.F.D.C. :

63. There is a strong need for making A.P.F.D. a profit making and market oriented organization.

64. Strategies focusing on productivity improvement need to be emphasized and implemented.

65. A.P.F.D.C. should develop an identity of its own, as different from that of A.P.F.D.

66. For continuity at the top, the principle of minimum tenure of two years for the Vice-Chairman/Managing Director should be adopted.

67. A selection procedure for appointment of the Vice-Chairman/Managing Director should be established in place of the escalator system. Further, apart from other normal attributes, business acumen, organizational leadership qualities etc. should be considered important.

68. Three core values viz., (i) Commercial viability (ii) Customer satisfaction and (iii) Concern for employees,

along with an indicative list of norms of behaviour must be articulated, communicated and cultivated.

69. Both managerial and techrical training leading to productivity improvement need to be focused.

70. At the time of selecting direct recruits, exposure to business management should be given.

71. Clear cut performance measure should be evolved for each level of the employees.

72. Continuous training and development of employees must be ensured. Since the small size of the organization may not justify an in-house training facility, A.P.F.D.C. can use training facilities of other institutions providing training in forestry and management.

(ఇ) 13–3–1997 తేదీన ఆంధ్రప్రదేశ్ గ్రామ అటవీ పనివారల యూనియను చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం పరిశీలించింది· 22–4–1994 తేదీగల ఆర్థిక, ప్రణాళిక శాఖ, ఎంఎస్·నెం·212 జీ·ఓ· నిబంధనల పరిధిలోనికి గ్రామ అటవీ పనివారల కేటగిరి రానందున, తొలగింపబడిన గ్రామ అటవీ పనివారలకు రెగ్యులరు ఉద్యోగానికి బదులుగా, ఆంధ్రప్రదేశ్ అడవుల పెంపకం ప్రాజెక్టు, సంయుక్త అటవీ నిర్వహణ కార్యక్రమాలలో ఉపాధికల్పించ వచ్చునని 19–9–1997 తేదీగల మెమోనెం·2914/అడవులు·11·1/97 ద్వారా ప్రభుత్వం, ప్రధాన ముఖ్య అటవీసంరక్షణ అధికారికి ఆదేశాలు జారీచేసింది· భవిష్యత్తులో శాఖలో ఏర్పడే ఖాళీలలో, నియమాలను అనుసరించి తొలగించబడిన గ్రామ అటవీకార్యకర్తలను తీసుకోవటానికిగల అవకాశాలను పరిశీలించవలసిందిగా కూడ ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారిని ప్రభుత్వం ఆదేశించింది·

ఆంధ్రప్రదేశ్ అటవీ పెంపకం ప్రాజెక్టులో గ్రామ అటవీకార్యకర్తలకు ఉద్యోగం కల్పించటానికి ఏవిధమైన అవకాశంలేదని ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి తెలియ జేసినందున, భవిష్యత్తులో శాఖలో ఏర్పడే ఖాళీలలో తొలగించబడిన గ్రామ అటవీ కార్యకర్తలను విలీనం చేసికోవటానికిగల అవకాశాలను పరిశీలించటానికి తగిన చర్య తీసుకోవలసిందిగా, మెమో నెం· 291/అటవి·11/97, తేదీ 28–10–97 ద్వారా ప్రభుత్వం ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారికి ఆదేశాలు జారీచేసింది·

మిస్టర్ స్పీకర్:– ఆన్సర్ లెంగ్తీగా వుంటే, కొంచెం చదివి సప్లిమెంటరీ క్వశ్చన్స్‌కు అవకాశం యివ్వండి, సభా సమయం వృధా అవుతుంది·

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– అధ్యక్షా, 'ఇ' క్వశ్చన్‌కు సంబంధించి, తొలగించ బడిన గ్రామ అటవీ పనివారలను మళ్లీ పనిలోకి తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

9.10 ఉ. శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ఈ విషయం గురించి ప్రతిసారి సభలో చర్చించ బడుతుంది. దీని గురించి మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు హామీలు ఇస్తూనే ఉన్నారు. "కాలు మాత్రం గడప దాటడంలేదు". అందుకని మరల దీనిని ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. సి.ఒ.డి. వేశారు. దానికి రూ. 24 లక్షలు ఖర్చు పెట్టారు. వారు కొన్ని సిఫారసులు చేశారు. వాటిలో పై స్థాయిలో ఉన్న ఉద్యోగుల సంఖ్య పెరుగుతుందని, క్రింది స్థాయి ఉద్యోగాల సంఖ్య తగ్గిపోతుందని అందువల్ల అటవీ సంరక్షణ సాధ్యంకాదు. మూడువేల పోస్టులు క్రింది స్థాయి ఉద్యోగాలు ఇచ్చినట్లయితేనే అటవీ సంరక్షణ సాధ్యం అవుతుంది. సబ్ డివిజన్సు కంటే డివిజన్సు పెంచితే డెసిషన్సు తీసుకోటానికి ఉపయోగకరంగా ఉంటుంది. దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో చెప్పాలి. అటవీ ఉద్యోగులు మొత్తం 1200 మంది ఉన్నారు. వారిని తీసివేశారు. వారిని 1987లో అపాయింటు చేశారు. వన రక్షణ సమితిలో పది సంవత్సరాలు సర్వీసులో ఉన్న తరువాత ఆ స్కీము అయిపోయింది. కాబట్టి మమ్మల్ని ఏమి చేయమంటారనే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుంది. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వారిని డిపార్టుమెంటులో చేర్చుకుంటామని హామీ ఇచ్చారు. డిపార్టుమెంటువారు గవర్నమెంటుకు వ్రాశారు. దాని గురించి గవర్నమెంటు ఏమి చేయదలచుకుంది? ముఖ్యమైన విషయం మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. వరల్డు బ్యాంకు వన సంరక్షణ సమితులకు నిధులు ఇస్తుంది. ఈ నిధులతో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడానికి వీలులేదని వరల్డు బ్యాంకు వారు చెప్పారు. అటువంటప్పుడు వారిని పెట్టి పనిచేయిస్తాము, వారికి ఉద్యోగాలు ఇస్తామనే మాట పూర్తి అసంబద్ధంగా ఉంది. డిపార్టుమెంటులో వెయ్యి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వేరే వాటితో ముడిపెట్టకుండా, రిటైర్ అయిన వారి స్థానంలో సర్దుబాటు చేస్తే బాగుంటుంది. దాని గురించి అడిగితే పరిశీలనలో ఉంది అని అంటున్నారు. ఎంతకాలం పరిశీలనలో ఉంటుంది? టైము లేదా? దానికి నిర్ణీత కాలం లేదా? రిట్రెంచ్‌మెంటు చేసిన వారిని డిపార్టుమెంటులో ఉన్న ఖాళీలలో భర్తీ చేస్తే బాగుంటుంది. ఎంత కాలం పరిశీలనలో ఉంటుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– సి.ఓ.డి. రిపోర్టు ఇచ్చిన తరువాత అన్ని యూనియన్లతో కలిసి చర్చించిన తరువాత ఆ పోస్టులు ఎన్ని ఉంచాలో ఒక నిర్ణయానికి వచ్చాము. దానికనుగుణంగా ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. వారు అన్నట్లు డివిజన్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సి.ఓ.డి. వారు కూడా రికమెండ్ చేశారు. కాని డివిజన్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని శాఖాపరంగా మేము నిర్ణయం తీసుకున్నాము. 47 డివిజన్సు ఉన్నాయి. అదే ప్రకారం 47 సబ్ డివిజన్లు ఉన్నాయి. డివిజన్ అధికారి చేసే సబ్‌డివిజన్ అధికారి కూడా చేస్తాడని మేము సిఫారసు చేయడం జరిగింది. వివిధ స్థాయిల్లో కూడా సి.ఓ.డి. వారు రికమెండ్ చేశారు. కాని ఆర్థికపరంగా కొత్త ఉద్యోగాలను సృష్టించే స్థితిలో లేమని మనందరికి తెలుసు. కాని......

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య:– డిపార్టుమెంటులో ఉన్న ఖాళీలలో నింపండి. అవి శాంక్షన్డ్ పోస్టులు.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– అధ్యక్షా, కొత్త శాంక్షన్డ్ పోస్టులు లేవు. 500 పాత పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఫారెస్టు వాచర్సు అన్నీ కలిపి 301 పోస్టులు, టోటల్‌గా 500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో ఎలిజిబిలిటీ ఉన్న వారిని తీసుకుంటాము. దాని గురించి పరిశీలిస్తున్నాము.

శ్రీ పి. రామయ్య:– ఎప్పుడు అలాగే అంటారు. రెండు సంవత్సరాల నుండి చేయడం లేదు. అదే మాట చెబుతున్నారు.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– మిగతా వారికి ఏజ్ గురించి చూడాలి. విలేజ్ ఫారెస్టు వర్కర్సు గురించి 304 కూడా ఉంది. దానిలో సవివరంగా వాటి గురించి డిస్కస్ చేద్దాము

శ్రీ పి. రామయ్య:– ఎప్పుడు పరిశీలిస్తారు? ఆ ఖాళీలను ఎప్పుడు, ఫిలప్ చేస్తారు?

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– త్వరలోనే తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– త్వరలోనే అనబట్టి చాలా రోజులు అయ్యింది. ప్రతిసారి త్వరలోనే అని చెబుతున్నారు ఈ విషయం సభ దృష్టికి ఎప్పుడు వచ్చిందో తమరు సీరియస్‌గా గమనించండి. రూ. 26 లక్షలతో ఒక ప్రయివేటు సంస్థను ఏర్పాటు చేశారు. ఈ శాఖను ఏలా మార్పు చేయాలో ఆ సంస్థను చెప్పమన్నారు. వారు 70 సూచనలు చేశారు. వాటిలో ప్రభుత్వం ఎన్ని అమలు చేసింది? ఈ 70 సూచనలు ఉండగా మరల శాఖీయ కమిటీని ఏర్పాటు చేశారు. అది కూడా దానికి విరుద్ధంగా కొన్ని సూచనలు చేసింది. వీటన్నింటిని ప్రభుత్వం పరిశీలించింది. పరిశీలన చేయడం, పంపడం, మరల కమిటీ వేయడం తప్ప, పని జరిగింది లేదు. వీరిని ఉద్యోగాలలో తీసుకోమని ఫారెస్టు శాఖ ఆదేశాలు ఇచ్చిందని మంత్రిగారు చెబుతున్నారు. ఎంతమందిని తీసుకున్నారు? కొంతమందికి ఏజ్ బార్ అయింది, ఇప్పుడు వారు అర్హులు అవుతారా? వారు మరల ఇప్పుడు యంగ్ కావాలి. 10 సంవత్సరాల సర్వీసును లెక్కలోనికి తీసుకోవాలి. లేదా ఏజ్
9-20 బార్ అయిన వారికి రిలాగ్జేషన్ ఇవ్వాలి. యంగ్ ఎట్లా అవుతాడు? పదేళ్ల
ఉ- సర్వీసును మీరు లెక్కలోకి తీసుకోవాలి, ఏజ్ బార్ అయితే ఎగ్జెంప్షన్ ఇవ్వాలి, ఇవేమీలేకుండా వారికి అర్హత వుంటే తీసుకొంటాం, లేకుంటే లేదు అనే పద్ధతి ఏం పద్ధతి? అట్లాగే డివిజన్సును తీసివేసి సబ్–డివిజన్సును పెడతారట. డివిజన్లను పెట్టమని మీరు ఇచ్చిన 26 లక్షల రూపాయలు తీసుకొన్న కమిటీ చెప్పింది, శాఖాపరమైన కమిటీ సబ్–డివిజన్లను పెట్టమన్నదట, అసలు కేవలం సబ్–డివిజన్ వుంటే ఫారెస్టును ఎట్లా కంట్రోల్ చేస్తుందో చెప్పాలి. ప్రతిదానికీ ఫారెస్ట్ డి.ఎఫ్.ఓ.ను అడిగి రావాలి. అందువల్ల ఇదంతా

అసమగ్రంగా వుంది. ప్రైవేటు వ్యవహారమంటే ఇట్లాగే వుంటుంది. వారొక తీరుగా చెప్పి, వీరొక తీరుగా చెప్పి, అధికారులు ఇంకొక తీరుగా చెప్పే పద్ధతి ఏం పద్ధతి?.....

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్‌లో ఇంతసేపు అడిగితే ఎట్లా? రామయ్యగారు పది నిమిషాలు మాట్లాడారు, మీరొక పది నిమిషాలు మాట్లాడితే ఎట్లా?....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నివేదిక చూడండి, ఇంత పెద్ద నివేదిక పెట్టి తొందరగా చెప్పమంటే ఎట్లా?....

మిస్టర్ స్పీకర్:– 304 వుంది కదా? అప్పుడు డిస్కస్ చేయండి....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అది కేవలం విలేజ్ వర్కర్స్ గురించి వుంది. ఇదేమో ఫారెస్టు డిపార్టుమెంట్ నడవడికి మొత్తంమీద ఉంది. ఇంత పెద్ద నివేదిక మీద రెండు గంటల చర్చకు అవకాశం ఇస్తే సమగ్రమైన చర్చ జరుగుతుందని నేను తమరిని కోరుతున్నాను...

మిస్టర్ స్పీకర్:– చర్చకు పెట్టిన ఇష్యూస్‌నే పూర్తి చేయలేదు, ఇంకా కొత్తవి ఏం వస్తాయి?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రెండు గంటల చర్చకు అనుమతిస్తే న్యాయం జరుగుతుంది. ఏజ్ ఎగ్జంప్షన్ ఇస్తారో లేదో చెప్పమనండి, అదేవిధంగా ఇంకో రెండు, మూడు విషయాల గురించి మంత్రిగారిని చెప్పమనండి. అనుభవాన్ని ప్రాతిపదికగా తీసుకొమ్మనండి....

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, దీనిపై చర్చ పెట్టండి, ఎందుకంటే ఫారెస్టు వర్కర్స్‌ను మేము తీసుకొంటామని ఇదే శాసనసభలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఒక స్పెసిఫిక్ డేట్ పెట్టి ఆ లోగా ఈ వర్కర్స్‌ను అబ్జార్బ్ చేసుకొంటామని చెప్పాలి. పోస్టులు ఖాళీగా వున్నాయి. ఒకవైపు పర్యావరణాన్ని కాపాడాలని అడవుల్ని రక్షించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాం. అందువల్ల పది సంవత్సరాలు పని చేసిన విలేజ్ వర్కర్స్‌ను ఎప్పటిలోగా తీసుకొంటారో స్పెసిఫిక్‌గా చెప్పమనండి....

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):– అధ్యక్షా, ఇది ఫారెస్టు ఏరియాకు సంబంధించిన విషయం. ఇప్పుడున్న కొత్త ప్రాజెక్టు ప్రకారం మంత్రిగారు వర్కర్స్ అందరినీ తీసుకొంటామని చెప్పారు. కాని ఏజ్ బార్ అయిందనీ, క్వాలిఫికేషన్ లేదనీ ఇలా రకరకాల కారణాలు చూపితే ఏ ఒక్కరినీ ఇప్పుడున్న ఖాళీలలో నియమించేందుకు వీలుపడదు. ఇప్పుడున్న వర్కర్స్ దాదాపు 10, 15 సంవత్సరాలుగా పనిచేశారు. అలాంటి వారిని టోటల్‌గా డిపార్టుమెంట్‌లో అబ్జార్బ్ చేసుకొంటే తప్ప వారికి న్యాయం జరగదు. ఎందుకంటే తెలంగాణా ప్రాంతంలోని ఫారెస్టు ఏరియాలో వారు టెంపరరీ బేసిస్‌మీద అనేక సంవత్సరాలు సర్వీస్ చేశారు, తీవ్రవాదులతో దెబ్బలు తిని వారెంతో కష్టపడ్డారు.

అందువల్ల వారికి ఉద్యోగాలు ఇస్తేనే సర్వైవ్ అవుతారు, లేకుంటే లేదు. వారికి ఉద్యోగాలు ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. జనార్ధన్ (వెన్నూరు):– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 19.9.97న ఒక మెమో ఇచ్చామని చెప్పారు. వారికి ఉద్యోగాలు కల్పించమని ఆ మెమో ద్వారా ప్రిన్సిపల్ సి.సి ఎఫ్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు, అయితే వారికి ఉద్యోగాలు కల్పించే అవకాశం లేదని ప్రిన్సిపల్ సి.సి.ఎఫ్.గారు చెప్పినట్లు ఆన్సర్‌లో వుంది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రిన్సిపల్ సి సి.ఎఫ్. అమలు చేస్తారా, లేదా? దానిమీద స్పష్టంగా చెపితే బాగుంటుంది. ఎందుకంటే మనం చాలా మెమోలు ఇస్తున్నాం, జి ఓ.లు ఇస్తున్నాం, కాని అవి ఇంప్లిమెంట్ కావడంలేదు. ప్రభుత్వ ఆదేశాలను ఇంప్లిమెంట్ చేయని అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకొంటారని అడుగుతున్నాను.

శ్రీ డి. చనమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, 28.2.97వ తేదీన అసెంబ్లీలో మంత్రిగారు సమాధానం ఇస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని 1100 మంది విలేజ్ ఫారెస్ట్ వర్కర్స్‌కు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అది ఇంతవరకూ అమలుకాలేదని వారు బాధపడుతున్నారు. 1100 మంది కుటుంబాలకు సంబంధించిన సమస్య ఇది. అసలు 1975 వరకు ఒక చీఫ్ కన్సర్వేటర్, ఇద్దరు ఎడిషనల్ కన్సర్వేటర్స్ వుంటే ఇప్పుడు కన్సర్వేటర్ల సంఖ్యను పెంచారు తరువాత క్రమంగా వారి సంఖ్య పెరిగి ప్రస్తుతం 10 మంది కన్సర్వేటర్లకు బదులు వారి సంఖ్యను 28కి పెంచుకొన్నారు. పై అధికారుల సంఖ్య ఈ రకంగా పెరిగినప్పుడు ఫారెస్ట్ వర్కర్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని ఇప్పటికైనా అమలుచేసే విషయం ఆలోచిస్తారా? ....

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, విలేజ్ ఫారెస్ట్ వర్కర్స్ యూనియన్ నుంచి మాకు కూడా ఒక రిప్రజెంటేషన్ వచ్చింది. ఈ రిప్రజెంటేషన్‌లో అనేక అంశాలు ఉన్నాయి. వారి డిమాండ్ న్యాయమైంది. ఇదే శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు. ఇందులో రెండు అంశాలు వున్నాయి. అవేమిటంటే 1100 మందికి ఉద్యోగాలు కల్పించడం, రెండవది సి.ఓ.డి.కి సంబంధించిన సిఫారసుల అమలు. అందులో చాలా ఇంపార్టెంట్ అంశాలు అవి. ఈ 72 అంశాలగురించి క్వశ్చన్ అవర్‌లో డిస్కస్ చేయడం అసాధ్యం. 1100 మందిని అబ్జార్బ్ చేయాలని ప్రభుత్వం 1997 సెప్టెంబరు 19వ తేదీన మెమో నెంబర్ 2914. ఈ అంశంపై సెక్రెటేరియట్ మరియు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మధ్యన ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. అయినా ఇప్పటివరకూ వారి న్యాయమైన కోరిక తీరలేదు. ఈ విషయంలో ప్రభుత్వం వాగ్దానం ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి – అధ్యక్షా, రాఘవరెడ్డిగారు అన్నట్లు మేము డివిజన్స్‌ను తీసివేసి సబ్–డివిజన్స్‌ను ఏర్పాటు చేయడంలేదు. డివిజన్స్‌ను ఉంచి వాటిక్రింద సబ్–డివిజన్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. పోతే విలేజ్ ఫారెస్ట్ వర్కర్స్ విషయంలో అన్నీ తయారుచేశాం. రెండు మాసాలలో వారికి పని కల్పించే ఏర్పాటు చేస్తాం.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, రెండు రూపాలలో వారిని ఎడ్వాన్స్ చేస్తామని చెప్పారు. మంత్రిగారు అప్పటినుంచీ ఈ విషయం చెప్పలేదు, ఇప్పుడు చెప్పారు. వరల్డ్ బ్యాంక్ మా డబ్బుతో జీతాలు ఇవ్వడానికి వీలులేదు అంటున్నారు.. అందువల్ల ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో వుండే ఖాళీలలోనే విలేజ్ ఫారెస్ట్ వర్కర్స్‌ను నింపితే మాకు అభ్యంతరం లేదు. ఎట్లా నింపుతారో అది చెప్పండి, అదే అసలు పాయింట్.

శ్రీ కె. బొజ్జు:– అధ్యక్షా, వన సంరక్షణ సమితి పేరుమీద ఏజెన్సీ ఏరియాలలో 11 మంది చదువురాని వేలిముద్రలు వేసే వ్యక్తుల్ని ఏరుకొని సభ్యులుగా నియమించి వారి పేరుమీద ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారు లక్షలు ఖర్చు పెట్టినట్లు చూపిస్తున్నారు. దిన కూలీగా ఒక డి.ఎఫ్.ఓ. వారికి 20 రూపాయల చొప్పున ఇస్తే నేను 30 రూపాయల చొప్పున ఇప్పించడం జరిగింది. ఈ రకంగా వరల్డ్ బ్యాంకునుంచి వచ్చిన కోట్ల రూపాయల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. మరోవైపు అడవులు నాశనం అయిపోతున్నాయి. ఇలా కుంభకోణాలు జరుగుతున్నాయే తప్ప జనానికి న్యాయం జరగడంలేదు. కావాలంటే నేను చూపిస్తాను, నా ఏరియా మొత్తంలో ఎక్కడా ఒక్క మొక్కలేదు. ఫెన్సింగ్ వేశారు. కానీ ఎక్కడా ఒక్క మొక్క కూడా బ్రతకడంలేదు. అడవులు సర్వనాశనం అయిపోతున్నాయి.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:– అధ్యక్షా, వి.ఎస్.ఎస్.లో డబ్బు దుర్వినియోగం అవుతుందంటున్నారు. స్పెసిఫిక్ కేసు వుంటే నాకు చెప్పండి, నేను పరిశీలిస్తాను. వారు
9.30 ఉ. నారమ్స్‌లో ఫిట్ అయితే తప్పకుండా వారికి ఇస్తాము. ఫిట్ కానివారికి వేరే పని కల్పిస్తాము.

ప్రకాశంజిల్లాలోని "ఇమ్మడి చెరువు" రైతులకు నష్టపరిహారం చెల్లింపు

142—

*4723–(ఎల్)– సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి), ఎం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు):– చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1985లో నిర్మాణం పూర్తయిన ప్రకాశం జిల్లా, వెలిగండ్ల మండలంలోని అలుగువాగుపైగల ఇమ్మడి చెరువు రైతుల భూములకు నష్టపరిహారమును చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేవి;

(ఇ) చెరువుక్రింద మునిగిపోయిన భూములకుగాను రైతులకు నష్టపరిహారాన్ని ఎప్పుడు చెల్లిస్తారు;

(ఈ) ప్రకాశం జిల్లాలో అటువంటి కేసులు ఇంకేమైనాకలవా;

(ఊ) అయినచో, వాటి వివరములెవ్వి?

చిన్నతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ బి· గోపాలకృష్ణారెడ్డి) :– (అ) అవునండీ·

(ఆ) భూసేకరణ ప్రొసీడింగులు ఖరారు కానందున నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగలేదు· ప్రస్తుతం అవి ప్రొసెస్‌లో వున్నాయి·

(ఇ) 1998, మే నాటికి నష్టపరిహారం చెల్లింపుకోసం నిధులను భూసేకరణ అధికారివద్ద వుంచడమవుతుంది·

(ఈ) అవునండీ·

(ఉ) రూ· 68·30 లక్షలు అవసరమయ్యే 14 కేసులు వున్నాయి·

శ్రీ ఎం· కాశిరెడ్డి:– మంత్రిగారు ఈ కేసులో మే నాటికి చెల్లించడం జరుగుతుందన్నారు· సంతోషం· 1985లో ఎస్టిమేట్ చేసిన ఈ టాంకు కన్‌స్ట్రక్షన్ పూర్తి అయింది· అప్పటి నుంచి ఈ రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు· వారు పండించే పంటలు నష్టపోవడమేకాకుండా, ఎకరాకు రూ· 1500 మాత్రమే నష్టపరిహారంగా చెల్లిస్తామని వారి ప్రొసీడింగ్సులో వుంది· చాలా అన్యాయం· 1983లో ప్రక్కనవున్న కొనుగూరు టాంకుకు సంబంధించి ఎకరాకు 20 వేలు చెల్లించి, వీరికి 1500 మాత్రమే చెల్లించే విధంగా రెకమండేషన్ చేయడం జరిగింది· అట్లాగే కనిగిరి మండలంలో 1975లో ఉత్సవవారి పాలెంలో కన్‌స్ట్రక్షన్ అయినా ఇంతవరకు కూడా నిధులు చెల్లించలేదు· ఈ విషయంలో మంత్రిగారు మార్కెట్ వెల్యూను తీసుకోవాలి· సబ్ రిజిస్ట్రారు దగ్గర చాలా తక్కువ వాల్యూ వుంటుంది· రివైజ్ చేయలేదు· వున్నటువంటి వాస్తవమైన మార్కెట్ రేటు ప్రకారం చెల్లిస్తారా, లేదా? 15 సంవత్సరాలవరకు పండించే పంటలు నష్టపోయారు రైతాంగం· వారి విషయంలో కన్‌సిడర్ చేసి త్వరగా చెల్లించాలి·

శ్రీ బి· గోపాలకృష్ణారెడ్డి:– అది శ్రీ కాశిరెడ్డిగారి స్వంత గ్రామం· వారు మంత్రిగా వున్నప్పుడు ఈ చెరువు నిర్మాణం జరిగింది· వారికి నేను సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది· లాండు ఎక్విజిషన్ డబ్బులు పే చేస్తాము తప్ప, ఎంత కాంపెన్‌సేషన్ అనేది రెవిన్యూ అధికారులు ఫిక్సు చేస్తారు· వారు ఎంత ఇవ్వమంటే అంత ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం·

శ్రీ ఎం· పెదరత్తయ్య:– మినిష్టరుగారు చెప్పినట్లు వారు డబ్బులు డిపాజిట్ చేసిన మా జిల్లాలో రెవిన్యూ డిపార్టుమెంటు వారి నెగ్లిజెన్సువల్ల – లంచాలకోసం, కావాలని ప్రొసీజరు డిలేచేసి ఏళ్లతరబడి రైతులను బాధపెడుతున్నారు· దీనిపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి· మా జిల్లాలో, నా కానిస్ట్యుయేన్సీలో అధికారపార్టీ అయినప్పటికీ కూడ

రైతులు విసిగి వేసారి పోయి నిరాహారదీక్షలు చేయడానికి సిద్ధం అవుతున్నారు. దీనిని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం వుంది. ఎవరు చెప్పినా వినిపించుకునే వారు లేరు.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- స్పీకర్ సార్, 1985లో ల్యాండు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంతవరకూ డబ్బు పే చేయలేదు. 1998లో పే చేసాం అన్నారు. డిలే చేయడానికి కారణాలు ఏమిటి? రెండవది, ఇంకా 68 లక్షల 38 వేలు కావాలి. ఇవి ఎప్పుడు చెల్లిస్తారు. డబ్బు ఆటోమెటిక్‌గా ఆర్.డి.వో.కు పంపించాలి; పంపించారా లేదా? ఈ డబ్బు ఆర్.డి.వో. దగ్గర వుందా? గవర్నమెంటు దగ్గర వుందా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రత్యేక కేసులో ప్రకాశం జిల్లాలో దీని గురించి 1985లోనే రూ. 68 లక్షలు 38 వేలు డిపాజిట్ చేయడం జరిగింది. ఎక్విజిషన్ ప్రొసీడింగ్సు ప్రకారం కాంపెన్‌సేషన్ పే చేయాలి. ఇది రెండు నెలల్లో పే చేస్తామని చెప్పాము. మిగతా 14 కేసుల గురించి - ప్రకాశం జిల్లాలో 68 లక్షల 38 వేలు వుంది. రాష్ట్రం మొత్తం మీద 11 కోట్ల రూపాయలు బకాయిలు వున్నాయి. కాని, మూడు మాసాల్లో 200 కోట్లు నష్టపరిహారం కోసం రిలీజ్ చేయడం జరిగింది. త్వరలో చెల్లిస్తాము. ప్రకాశం జిల్లా గురించి శ్రీ గాదె వెంకటరెడ్డిగారు అడిగారు. త్వరలో టోటల్‌గా యివ్వడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి.- రీజన్స్ ఫర్ డిలే.... త్వరలో అంటున్నారు డేట్ ఫిక్సు చేయండి?

మిస్టర్ స్పీకర్:- డేట్ ఫిక్సు చేయమంటున్నారు.....

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- పెద్దిరత్తయ్యగారు చెప్పింది దృష్టిలో పెట్టుకుని, రెవిన్యూ మినిష్టరుగారితో సంప్రదించి డేట్ ఫిక్సు చేస్తాను. మే లో పే చేస్తామని చెప్పాము. రిటిన్ ఆన్సర్‌లోనే వుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది కొత్తకాదు; ఎందుకు డిలే అవుతోంది? లాండు ఎక్విజిషన్ ప్రొసీజరుకు రెండు సంవత్సరాలు; గవర్నమెంటు రిపోర్టు అప్రూవ్ చేసిన తరువాత మళ్లీ రెండు సంవత్సరాలు పడుతున్నది. కాలయాపన జరుగుతావుంది. పవర్స్ గవర్నమెంటుకుకాకుండా, కలక్టరుకు ఇస్తే బాగుంటుంది. కలక్టరు ఎట్లాగూ డి.ఎన్.డి. పబ్లికేషన్ ఇస్తారు. పబ్లిష్ చేసిన తరువాత ఇంతకాలం ఎందుకు డిలే అవుతుంది? డిలే కావడానికి కారణభూతులైనవారిపై చర్య తీసుకుంటారాలేదా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- తప్పకుండా, దానిని స్పీడ్ అప్ చేసి రైతులకు ఇబ్బంది లేకుండా అతి త్వరలో మొత్తం కాంపెన్‌సేషన్ పే చేయడానికి చర్యలు తీసుకుంటాము. ఏది ఏమి అయినా రైతులకు సహాయం చేస్తాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మినిష్టరుగా ఎవరువున్నా ప్రొసీజరును మార్చండి?

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:– తప్పకుండా లా సెక్రటరిగారితో, రెవిన్యూ సెక్రటరిగారితో మాట్లాడి మార్పు చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మంత్రులు సరైన జవాబు ఇవ్వడంలేదు. మీలాంటి వారు మంత్రులు అయితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్.– సలహా బాగానే వుందండి?....

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మీరు మంత్రి అవుతారని రూమర్ కూడా వుంది.

Mr. Speaker:- Not at this stage.

కర్మాగారాల చట్టం క్రింద లైసెన్సు ఫీజు పెంపు

143—

*5094– సర్వశ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి), పి. సింగన్నదొర (పోలవరం), కె. చిట్టినాయుడు (సూర్యాపేట), ఎ. సుదర్శన్ (పాడేరు), శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), పి. శ్రీనివాసరెడ్డి (బాన్స్‌వాడ), శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చర్ల):– కార్మికశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్మాగారాల చట్టం క్రింద లైసెన్సు ఫీజును పెంచడాన్ని సవాలు చేస్తూ యాజమాన్యాలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టునందు రిట్ పిటీషనును దాఖలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, తద్వారా వస్తుందనుకున్న అదనపు రాబడి ఎంత;

(ఇ) కర్మాగారాల శాఖపై ప్రస్తుతం అవుతున్న వ్యయమెంత?

కార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):– (అ) అవునండి.

(ఆ) రూ. 5.04 కోట్లు.

(ఇ) రూ. 2.70 కోట్లు.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– పెంచిన లైసెన్సు ఫీజు పరిధిలోకి ఎన్ని ఫ్యాక్టరీలు వస్తున్నాయి? హైకోర్టులో కేసుల వేశారా అంటే, 'యస్' అన్నారు. ఎన్ని పెండింగులో ఉన్నాయి? సుప్రీంకోర్టుకు పోయారు – అక్కడ ఎన్ని పెండింగులో వున్నాయి. వాటి దశ

ఏమిటి? ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో లైసెన్సు ఫీజు ఎక్కువ వుందా; తక్కువ వుందా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:— అధ్యక్షా, 129 యాజమాన్యం వారు సుమారు 80 పిటిషన్స్ దాఖలు చేయడం జరిగింది. దాంట్లో 69 పిటిషన్స్‌ను డిస్మిస్ చేసినటువంటి విషయాన్ని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. జడ్జిమెంటు రాకుండా 11 పిటిషన్స్ పెండింగులో వున్నాయి. మిగతా 39 యజమానులలో 33 మంది సుప్రీంకోర్టుకు
9.40 ఉ. వెళ్ళడం జరిగింది. సుప్రీంకోర్టులో వారికి డైరెక్షన్ దొరికింది. 25 శాతం రుసుం చెల్లించాలని డైరక్షన్ యివ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రం చాలా మెరుగ్గానదని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:— అధ్యక్షా, దేశంలోని ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రం మెరుగ్గానదని అంటే ఎక్కువ అయినదనా, లేక తక్కువ అయినదనా? మెరుగ్గానదని అంటే ఎక్కువ అయినట్లు అర్థం అవుతుంది. అది చెప్పాలని కోరుతున్నాను. ఈ ఎన్‌హాన్స్‌మెంట్‌కు ప్రాతిపదిక ఏమిటి?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:— ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువగా వున్నదని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సింగన్నదొర:— అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అసలు ఆ ఫ్యాక్టరీచట్టం క్రింద లైసెన్స్ రుసుం ఎంత అంటే రూ. 5.04 కోట్లు అన్నారు. ఇది అసలు రుసుమా, లేకపోతే పెంపుదల చేసిన రుసుమా? వివరణ చెప్పాలి. రూ. 2.70 కోట్లు ఖర్చు చేయడానికి ఇది అసలు రుసుంలో రూ. 5.04 కోట్లలోనా? లేక పెంచిన దానిలోనా అనేది వివరంగా చెప్పాలి.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీ చట్టం క్రింద లైసెన్స్ రుసుం విషయంలో యాజమాన్యం వారు హైకోర్టులో పిటీషన్ వేశారా అంటే అవునండీ అన్నారు. అయితే ఈ యాజమాన్యం వారు హైకోర్టులో పిటీషన్ ఏ తేదీన వేశారు? రెండవది, అదనంగా రాబడి ఎంత అంటే రూ. 5.04 కోట్లు అని చెప్పారు. అంటే ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి, డిమాండ్ మీద వేస్తున్నారా? లేకపోతే అన్ని ఫ్యాక్టరీలకు ఈ రుసుం సమానంగా వేస్తున్నారా? ఏ నిష్పత్తి ప్రకారంగా వేస్తే ఈ రూ. 5.04 కోట్ల ఆదాయం వస్తుందని వారు ఆశించారు?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:— ఈ ఫీజును పెంచడానికి కారణాలు వున్నాయి. ముఖ్యంగా డిపార్ట్మెంట్‌ను స్ట్రెంతెన్ చేయడానికి పెంచారు. అదే విధంగా గౌరవ సభ్యులు అడిగిన విషయం, ఈ రోజు రూ. 5.04 కోట్లు అదనంగా రాబడి వస్తుందనే విషయంలో

అక్కడున్న హార్స్ పవర్‌కానీ, మ్యాన్ పవర్ కానీ, ఎక్విప్‌మెంట్ విషయంలో కానీ ఆ ఫ్యాక్టరీ స్కేల్‌ను ఆధారంగా తీసుకొని పెంచడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

శ్రీ కె. చిట్టినాయుడు:– అధ్యక్షా, లైసెన్స్ రుసుం పెంపుదల విషయంలో యాజమాన్యం ఏ తేదీన హైకోర్టులో పిటీషన్ వేశారు? రూ. 5.04 కోట్ల ఆదాయం వచ్చిందని అన్నారు. అందుచేత వివరాలు చెప్పాలి. ఈ ఫ్యాక్టరీవరకు ప్రస్తుతం . రూ.2.70 కోట్ల వ్యయం అన్నారు. ఇది ఇంకా పెరుగుతుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, యాజమాన్యం కోర్టుకు ఎప్పుడు వెళ్లారు? ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? అదనంగా రూ. 5.04 కోట్ల రాబడి వస్తున్నది పెంచడం జరిగిందని చెప్పారు. ఇది సంవత్సరానికా లేకపోతే ఏమిటి అనేది మంత్రిగారు తెలియజేయాలి. ఆ విధంగా చూసినట్లయితే చాలా డబ్బు రావలసి వున్నది. కోర్టుకు వెడితే ఆదాయానికి గండిపడే అవకాశం వుంటుంది కాబట్టి ప్రభుత్వపరంగా వెంటనే కౌంటర్ ఫైల్ వేయవలసిన అవసరం, ఆవశ్యకత వున్నది. అందుచేత దానిపైన ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):– అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేయడంలో వున్న ఉద్దేశ్యం ఏమిటంటే ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని వేశాము. వాస్తవానికి 35 మంది మాత్రమే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆశ్రయించిన వారికి మాత్రమే 25 శాతం వసూలు చేయాలని అన్నారు. కానీ ఆ రకంగా గాకుండా 380 పరిశ్రమలకు వీళ్ళు రాయితీలు యిచ్చారు. అది ఏ రకంగా ఇచ్చారు? ఎందుకు ఇచ్చారు? సుప్రీంకోర్టును ఆశ్రయించిన వారికి అని ఇచ్చారా? 380 పరిశ్రమలకు ఇచ్చారా, లేదా?

మిస్టర్ స్పీకర్:– ఇది వేరే ప్రశ్న. లైసెన్స్ ఫీజు గురించి అడగండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– ముఖ్యంగా చిట్టినాయుడుగారు, ప్రతిభా భారతిగారు అడిగిన విషయంలో 26–7–94వ సంవత్సరంలో పెంచడం జరిగింది. ఇది ఆధారంగా చేసుకొని ఆ రోజు 129 యాజమాన్యాలు 80 పిటీషన్‌లు దాఖలు చేయడం జరిగితే అందులో 69 పిటీషన్లు డిస్‌మిస్ చేసిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దివాకర రెడ్డిగారు ఏవో రాయితీలు ఇచ్చామని మాట్లాడుతున్నారు. ఇది ప్రశ్నకు సంబంధంలేని విషయం. ఈ రోజు లైసెన్స్ ఫీజు పెంపు విషయంలో నేను మాట్లాడుతున్నాను. ఇక్కడ రాయితీలు యివ్వడానికిగల కారణాలు దానికి సంబంధించిన ప్రశ్న లేదు. వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇండస్ట్రీస్‌కు లైసెన్స్ ఫీజు పెంచడం జరిగింది. లైసెన్స్ ఫీజు పెంచిన తరువాత కొన్ని యాజమాన్యాలు కోర్టుకు పోవడం జరిగింది.

ఈ ఫీజు ఎక్కువగా వున్నదనే ఉద్దేశ్యంతో యాజమాన్యాలు కోర్టుకు వెళ్లడం జరిగింది· 69 ఇండస్ట్రీస్ పిటీషన్లు డిస్మిస్ చేయడం కూడా జరిగింది· కొన్నిటిని ఎలౌవ్ చేయడం జరిగింది· లైసెన్స్ ఫీజు పెంచిన దాని నుంచి 25 శాతం ఎక్కువ వసూలు చేయండి, 75 శాతం వదిలి వేయమని చెప్పారు· సుప్రీంకోర్టును ఆశ్రయించిన 35 ఇండస్ట్రీస్‌కు మాత్రమే 25 శాతం వసూలు చేయమని చెప్పడం జరిగింది· మిగతా ఇండస్ట్రీస్ వటికి ఎలాంటి ఇన్స్‌ట్రక్షన్స్ లేవు· కాబట్టి నేను మనవిచేసేది ఏమిటంటే మిగ ఇండస్ట్రీస్‌కు ఇన్స్‌ట్రక్షన్స్ లేనప్పుడు ఆ ఇండస్ట్రీస్‌కు కూడా పెంచిన రుసుం వసూలు చేసి వాటికన్నా 25 శాతం సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారంగా 35 ఇండస్ట్రీస్‌కే అయినా అన్ని ఇండస్ట్రీస్‌కు కలిసి ఆఫీసర్లు 25 శాతం వసూలు చేయడం జరిగింది 25 శాతం 35 ఇండస్ట్రీలకు అని చెప్పినప్పుడు 35 ఇండస్ట్రీలకు చేసి మిగతా వాటికి అన్నిటికి అదే విధంగా వసూలు చేస్తే బాగుండేది· దీనిలో 75 శాతం ఒక్కొక్క ఇండస్ట్రీకి వదిలి వేస్తే కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వచ్చే ఆదాయం దెబ్బతిన్నది· సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఒకటి ఫండ్ గవర్నమెంట్ డిసిషన్ 35 ఇండస్ట్రీలకే 25 శాతం చేశారు· వేరే ఇండస్ట్రీస్‌కు 25 శాతం వసూలు చేశారా, లేక 75 శాతం వసూలు చేశారా చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి:– ఈ ప్రశ్న మేము వేసిన ఉద్దేశ్యం వేరు· 25–7–94 నాడు జి·ఓ·ఎం·ఎస్·నెం· 154 ద్వారా పెంచారు· గత ప్రభుత్వంలో పెంచారు· మాకు వేరే ఉద్దేశ్యాలు వున్నాయి· మరి వాళ్లకు ఏ ఉద్దేశ్యాలు వున్నాయో మాకు తెలియదు· మేము ప్రశ్న వేసిన విషయం చాలా క్లియర్· పెంచిన దానిమీద ఫ్యాక్టరీ వాళ్లు ప్రభుత్వానికి పిటీషన్ పెట్టుకొన్నారు· ప్రభుత్వం కన్సిడర్ చేయకపోతే కోర్టుకు వెళ్లి కౌంటర్ వేసి ఎఫెక్టివ్‌గా డిస్పోజల్ కోసం ప్రయత్నం చేయాలి·

శ్రీ టి శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా, 35 ఇండస్ట్రీస్ యాజమాన్యాలు సుప్రీం కోర్టుకు స్పెషల్ లీవ్ పిటీషన్ మీద వెళ్లడం జరిగింది· అందులో 33 పిటీషన్లు దాఖలు చేసిన పరిస్థితులలో మూడు వారాల లోపు 25 శాతం కలెక్టు చేయాలని ఆదేశాలు సుప్రీం కోర్టు యివ్వడం జరిగింది· మిగిలిన ఇండస్ట్రీస్‌నుంచి ప్రభుత్వం పెంచిన ఫీజును యథాతథంగా కలెక్టు చేస్తున్నామని, ఇప్పుడు ప్రభుత్వ ఆదాయానికి ఎట్టి పరిస్థితులలోను గండిపడే ప్రశ్నే లేదని మనవిచేస్తున్నాను· అదే విధంగా జి·ఓ·ఎం·ఎస్· 154, జులై 1994వ సంవత్సరంలో యివ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

## ఇ·ఎస్·ఐ· పరిధినుండి పరిశ్రమలకు మినహాయింపు

144–––

*4222–సర్వశ్రీ పి· జనార్ధన్‌రెడ్డి, ఎం· కోదండరెడ్డి, గాదె వెంకటరెడ్డి, డి·నాగేందర్ (ఆసిఫ్‌నగర్), జె·సి· దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):– కార్మిక, ఉపాధికల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కార్మిక శాఖవారు 1995–96, 1996–97 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని కొన్ని పరిశ్రమలకు ఇ·ఎస్·ఐ· పరిధినుంచి ఏదైనా మినహాయింపు ఇచ్చారా?

(ఆ) అయినచో, ఆ పరిశ్రమలెవ్వి; మినహాయింపు నివ్వడానికిగల కారణములెవ్వి?

కార్మిక శాఖామంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– (అ) అవునండి.

(ఆ) ఇ.ఎస్.ఐ. చట్టం నిబంధనల క్రింద 1995–96లో ఇరవై పరిశ్రమలకు మినహాయింపును ఇవ్వడం జరిగింది. కాగా 1996–97 సంవత్సరంలో ఒక పరిశ్రమకు మినహాయింపు ఇవ్వడమైనది. మినహాయింపు పొందిన పరిశ్రమల వివరాలు, మినహాయింపును ఇవ్వడానికిగల కారణాలను తెలియజేసే వివరణను సభా సమక్షంలో వుంచడమయింది.

9.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇప్పుడు కొన్ని ఇండస్ట్రీస్‌కు ఇ.ఎస్.ఐ. ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగిందా అని అడగడం జరిగింది ఈ ప్రశ్నలో. ఇప్పుడేవయితే ఇండస్ట్రీస్‌కు 1995–96లో ఎక్జంప్షన్ ఇచ్చారో అవి ఇ.ఎస్.ఐ.లో కవర్ అయ్యాయా, లేదా? కవర్ అయి ఉన్నప్పుడు ఎక్జంప్షన్ ఎందుకు ఇవ్వవలసి వచ్చింది?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:– 20 పరిశ్రమలు 1995–96లో ఇవ్వడం జరిగింది. 1997లో ఒకటి ఇవ్వడం జరిగిందని చెప్పడం జరిగింది. ప్రత్యేకించి కొన్ని కొన్ని సెక్షన్స్, కొన్ని కొన్ని కారణాలను దృష్టిలో ఉంచుకుని కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడున్న వాటి పరిధిలో గతంలో ఉన్న ఇ.ఎస్.ఐ. ఎక్జంప్షన్ ఏవిధంగా ఇవ్వాలన్నది నిర్ణయించేదానికి ఒక కమిటీని కూడా కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకుని ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగింది. దీనిలో అంతకు ముందు ఉన్నవి కావచ్చు, ప్రెజెంట్ ఉన్నవి కావచ్చు, భవిష్యత్తులో ఉన్నవి కావచ్చు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇ.ఎస్.ఐ. బెనిఫిట్స్ కార్మికులకు దొరుకుతుంది. ఇందులో కొంత పర్సెంటేజ్ వర్కర్స్ దగ్గర వసూలు చేయడం జరుగుతుంది. మేనేజిమెంట్ దగ్గర 5, 8 శాతం వసూలు చేయడం జరుగుతుంది. ఇ.ఎస్.ఐ. హైదరాబాదు సిటీ కాని వేరే చోట్ల కవర్ అయ్యే జాగాలలో ఎక్జంప్షన్ చాలా మటుకు ఇవ్వరు. నేను మనవి చేసేది 1996 కన్నా ముందు ఈ 20 ఇండస్ట్రీస్ ఇ.ఎస్.ఐ.లో కవర్ అయి ఉండెనా, లేదా? కవర్ అయి ఉంటే, ఇంతకు ముందు ప్రాక్టీసు ఉన్నప్పుడు దీనికి ఎందుకు ఎక్జంప్షన్ ఇచ్చారు?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:– కొన్ని సెక్షన్స్ 87, 88, 90, 91 ఉన్నాయి. దీని ఆధారంగానే ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగింది. దీనికి ఒక కమిటీ కూడా కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. గతంలో ఉన్నాయా, లేవా అనే విషయాన్ని మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎక్జంప్షన్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మాకు సరయిన సమాధానం రావడంలేదు. నేను మీద్వారా మనవి చేసేది ఈ 20 ఇండస్ట్రీస్ ఏవయితే ఉన్నాయో ఇవి ఇ.ఎస్.ఐ. క్రింద కవర్ అయి

ఉండెనా, లేదా? కేంద్ర ప్రభుత్వం ఎవరైతే కార్మికులకు రూ· 5, 6 వేలు జీతం ఉన్నా కూడా వారిని ఇ·ఎస్·ఐ· క్రింద కవర్ చేస్తున్నారు· ఎందుకు చేస్తున్నారంటే ఇ·ఎస్·ఐ· బెనిఫిట్ ఉంటే ఓపెన్ హార్ట్ సర్జరీ మొదలైనవి ఉంటాయని· నిమ్స్, అపోలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ట్రీట్‌మెంట్‌కొరకు అవకాశం కల్పించడానికి జరిగింది· కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఈ బెనిఫిట్ ఇచ్చారు· ఇ·ఎస్·ఐ· బెనిఫిట్స్ లేకపోతే వర్కర్స్ సఫర్ అవుతారు· ఈ 20 ఇండస్ట్రీస్ 1996 కన్నా ముందు కవర్ అయ్యాయా, లేదా? అది చెప్పాలి· కవర్ అయితే ఎందుకు ఎక్జంప్షన్ ఇచ్చారు?

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:— ఈ 20 ఇండస్ట్రీస్ 1996 సంవత్సరం కన్నా ముందు ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగింది· ప్రత్యేకించి కార్మికులను దృష్టిలో ఉంచుకుని ఇ·ఎస్·ఐ· కార్పొరేషన్ రన్ అవుతోంది· అదేవిధంగా రూ· 6500లు జీతం వచ్చే వారిని కూడా ఈ మధ్య కాలంలో దీనిలో కలపడం జరిగింది· దానికి సంబంధించి సుమారు 40 వేల మంది ఇన్సూర్డ్ పర్సన్స్‌గా వారిని కూడా ఫిలప్ చేయడం జరిగింది· కొన్ని సెక్షన్స్ ఆధారంగా ఈరోజు ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగింది·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):— జనార్ధన్‌రెడ్డిగారు 1995—96 కన్నా ముందు కూడా ఈ లిస్ట్‌లో ఉన్న 20 ఇండస్ట్రీస్ ఇ·ఎస్·ఐ· క్రింద కవర్ అయ్యాయా, లేదా అని అడిగారు· ఇప్పుడు మినిస్టర్‌గారు మాట్లాడుతూ క్వశ్చన్‌లో ఇ·ఎస్·ఐ· 1995—96, 1996—97 ఇచ్చారా అంటే ఎస్ అన్నారు· షెడ్యూల్‌లో పెడుతూ 1996—97, 1995—96లో ఇచ్చిన ఎక్జంప్షన్ లిస్ట్ టేబిల్‌మీద ప్లేస్ చేశారు· మినిస్టర్‌గారు సమాధానం చెబుతూ ఏమి చెప్పారంటే 1996—96 కన్నా ముందు కూడా ఇచ్చినవే అన్నారు· జనార్ధన్ రెడ్డిగారు అడిగిన మొదటి ప్రశ్న వెదర్ ఇటీజ్ కవర్డ్ బీఫోర్ 1995—96 ఈ ఇండస్ట్రీస్ కవర్ అయ్యాయా? కవర్ అయి ఉంటే ఎగ్జంప్షన్ ఇచ్చారా? ఏ రీజన్స్‌మీద వీటికి ఎగ్జంప్షన్ ఇచ్చారు? ఈ లిస్ట్‌లో పెట్టిన ఇండస్ట్రీస్ కూడా చిన్న ఇండస్ట్రీస్, సిక్ ఇండస్ట్రీస్ కాని ఏమీ లేవు· అన్ని వెల్ ఎస్టాబ్లిష్డ్ ఇండస్ట్రీస్ లిస్ట్‌లో పెట్టినట్లు కనపడుతున్నది· దీనికి ఎగ్జంప్షన్ ఇచ్చి కార్మికులకు అన్యాయం చేయడంలో రీజన్స్ చెబుతారా? ఎందుకంటే చాలా ప్రొవిజన్స్ ఇ·ఎస్·ఐ· ద్వారా కల్పించే పరిస్థితిలో ఉన్నాయి· జనార్ధన్‌రెడ్డిగారు, మేము ఉన్నప్పుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ప్రొవిజన్స్ ఇచ్చాము లేబర్‌కి· కమిటీ ఫారమ్ చేశారు· ఆ కమిటీ రికమెండ్ చేశారు· ఈ 20 మంది అప్లికేషన్స్ పెట్టుకుంటే ఏ రీజన్స్‌తో కన్విన్స్ అయ్యి ఎగ్జంప్షన్ ఇచ్చారో చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి· నాగేందర్:— ఈ వెల్ ఎస్టాబ్లిష్డ్ ఇండస్ట్రీస్‌కి ఎగ్జంప్షన్ ఇచ్చినట్లు ఇప్పుడు కార్మికమంత్రిగారు చెప్పడం జరిగింది· ఈ రాష్ట్రంలో ఇ·ఎస్·ఐ· హాస్పిటల్స్ ఎన్ని ఉన్నాయి? కొత్తగా పెట్టిన ఇ·ఎస్·ఐ· హాస్పిటల్స్‌కి మీరేమయినా సారమ్స్ పెడుతున్నారా? దీనిని ఏరకంగా కార్మికులకు ఉపయోగపడే విధంగా కడుతున్నారు· ఎంతమంది కార్మికులకు మీరు ఇ·ఎస్·ఐ· హాస్పిటల్ పెట్టాలని నిర్ణయించారు? మంత్రిగారు చెప్పాలి·

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 10 హాస్పిటల్స్, అదేవిధంగా 133 డిస్పెన్సరీస్ నడుస్తున్నాయి. ప్రత్యేకించి లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ - ఆయన కూడా కార్మిక మంత్రిగా ఉన్నారు. వారికి తెలుసు. ప్రతి సంవత్సరం ఒక్కసారి మాత్రమే ఎగ్జంప్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడున్న నారమ్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఎగ్జంప్షన్ ఇవ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. 20 ఇండస్ట్రీస్ ఏవయితే ఉన్నాయో వాటిని గతంలో కూడా మినహాయింపు ఇవ్వడం జరిగింది. కార్మికుల బాగోగులను దృష్టిలో ఉంచుకుని మెడికల్ ఫెసిలిటీస్ ఆ యొక్క ఇండస్ట్రీస్‌లో ఇస్తే మాత్రమే మేము ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి నారమ్స్, సెక్షన్స్ కూడా ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బాగా ఎస్టాబ్లిష్ అయిన ఇండస్ట్రీస్‌కు ఎగ్జంప్షన్ ఇవ్వాలనే ఉద్దేశ్యం మాకు లేదు. దానికి కూడా కొన్ని డైరెక్షన్స్ ఉన్నాయి. దీనికి సంబంధించి కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ కమిటీలో జాయింట్ డైరెక్టర్, ఇ.ఎస్.ఐ., జాయింట్ కమీషనర్, లేబర్, డెప్యూటీ డైరెక్టర్, ఇ.ఎస్.ఐ., ఉంటారు. వారు ఏ ఏ ఇండస్ట్రీస్‌కు ఎక్జంప్షన్ ఇవ్వాలో, ఇవ్వకూడదో అన్న విషయాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదన చేసిన తరువాతే ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌తో మాట్లాడి మేము డైరెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియ జేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- కార్మిక సంఘాలను కార్మిక డిపార్టుమెంటు కాపాడాలి. కార్మికులకు ఇ.ఎస్.ఐ. వర్తించే విధానానికి స్వస్తి చెబితే కార్మికులకు అన్యాయం జరుగుతుంది. కొంతమంది యజమానులు ఇ.ఎస్.ఐ. క్రింద చెల్లించే డబ్బును చెల్లించకుండా మిగతా ప్రైవేటు హాస్పిటల్స్‌కు చెల్లించడం జరుగుతోంది. ఇ.ఎస్.ఐ.కే చెందేలా అవకాశం కల్పించాలి. కాని పూర్తిగా ఎక్జంప్షన్ ఇవ్వవద్దు. ప్రతి కార్మికుడు చిన్న వర్కరైనా, పెద్ద వర్కరయినా, ఆఫీసరైనా అందరూ కూడా ఇ.ఎస్.ఐ.కి వర్తింపచాలి. ఎక్కడైనా స్పెషల్ కేసు వస్తే సూపర్ స్పెషాలిటీలో వారికి ప్రత్యేకమైన అనుమతి క్రింద అవకాశం కల్పించవచ్చు. కాని ఈ రకంగా అన్ని ఫ్యాక్టరీలకు అవకాశం కల్పించే పద్ధతి మంచిది కాదు. ఇది కార్మిక వ్యతిరేక విధానం కాబట్టి మీరు దానిని దృష్టిలో పెట్టుకుని ఆ కమిటీ ద్వారా దీనిని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఇది ఎంప్లాయ్‌మెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్. దీనిని మంచి ఉద్దేశ్యంతో పెట్టారు. కీర్తిశేషులు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్మికులెవరికీ అన్యాయం జరగకుండా ఉండడానికి అనఫిషియల్ అడ్వయిజరీ కమిటీ ఉండేది. ఆ అడ్వయిజరీ కమిటీలు కార్మిక రంగానికి, కార్మిక నాయకులంతా రిప్రజెంటేషన్ చేసేవారు. ఇప్పుడు ఆ కమిటీ ఉన్నదా, లేదా? అలాంటి కమిటీ ఉండగా మీరు దురుద్దేశ్యంతో, ఆద్దేశ్య పూర్వకంగా ఆఫీసర్స్‌తో కమిటీ వేసి వారి రిపోర్టు తీసుకుని కొంతమందికి ఎక్జంప్షన్ ఇచ్చారు. దీనిలో హిందూస్థాన్ లీవర్ కూడా ఉంది.

10.00 ఉ. అధ్యక్షా, నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. వెల్ ఎస్టాబ్లిష్డ్ కార్మాగారాలు అయినటువంటి హిందూస్థాన్ లీవర్ వంటి కర్మాగారాలు, ప్రభుత్వం కార్మికులకు

న్యాయం చేకూర్చడంకోసం పెట్టిన స్కీమును తప్పుదోవ పట్టించే నిర్ణయాలు తీసుకున్నాయనేది స్పష్టం అవుతుంది. ఏయే యిండస్ట్రీస్‌కు ఈ విధంగా ఎగ్జమ్షన్ యిచ్చారు? అనఫిషియల్‌గా సలహాసంఘం వుందన్నారు కదా. ఆ సలహాసంఘం యొక్క సలహా తీసుకున్నారా?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- అధ్యక్షా, కోదండరెడ్డి, బాల్‌రెడ్డి ముఖ్యంగా మాట్లాడారు. కార్మికులకు మెడికల్ ఫెసిలిటీస్ యివ్వాలనే వుద్దేశంతో ఇ.ఎస్.ఐ. కార్పొరేషన్ పనిచేస్తోంది. భవిష్యత్తులో యింకా బాగా పనిచేయడంకోసం ఇ.ఎస్.ఐ. హాస్పిటల్స్‌ను మెరుగుపర్చడం జరిగింది. కోదండరెడ్డి, బాల్‌రెడ్డి కార్మికశాఖ మంత్రులుగా లేరు. నేను, అడిగిన ప్రశ్నలకు క్లియర్‌గా జవాబు చెప్పాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నేను ట్రేడ్ యూనియన్ లీడర్‌గా వున్నాను. నాకు కార్మికులను గురించి తెలియదని వారంటున్నారు.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- భవిష్యత్తును దృష్టిలో వుంచుకోవడమే కాకుండా అటు ప్రభుత్వం కానీయండి, ఇటు కోఆపరేటివ్ స్థానిక సంస్థలు కానీయండి, మెడికల్ ఫెసిలిటీస్ ఫ్యాక్టరీస్ యిచ్చిన సందర్భంలో ఎగ్జంప్షన్ యివ్వడం జరుగుతుంది. దానికి సంబంధించి సెక్షన్ 87 మొత్తం కర్మాగారానికి లేదా సంస్థకు, ఒక సంవత్సరానికి మినహాయింపు యిస్తూ, కార్మికులకు కల్పించవలసిన సదుపాయాలకు సంబంధించి అమలుజరపవలసిన చర్యలను వివరించడం జరిగింది', సెక్షన్ 88, సంస్థలో పనిచేస్తున్న ఒకరు లేక ఎక్కువ మంది ఉద్యోగులకు యిచ్చే మినహాయింపు గురించి తెలుపుతుంది. సెక్షన్ 90 ప్రభుత్వానికి లేక స్థానిక సంస్థలకు చెందిన కర్మాగారము లేక సంస్థలకు యిచ్చే మినహాయింపు గురించి తెలుపుతుంది. సెక్షన్ 88 ప్రకారం ఎవరయినా ఉద్యోగులు సంవత్సరంలో ఏడు నెలలు టూర్‌లో వుంటే వారికి ఆ చట్టం వర్తించదు. అప్పుడు ఆ ప్రాంతంలో వారికి మినహాయింపు యివ్వవచ్చు. సెక్షన్ 87, కార్మిక భీమా చట్టం ద్వారా కల్పించబడిన, చట్టంతో సంబంధంవున్న, లేక ఎక్కువ సదుపాయాలు ఏవయినా కర్మాగారంలో వుంటే ఎగ్జంప్షన్ యివ్వడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- సప్లిమెంటరీస్‌కు సమాధానం చెప్పండి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- గైడ్‌లైన్స్ కొన్ని ఫిక్స్ చేశారు. అక్కడ వున్న యిండస్ట్రీస్ గవర్నమెంట్‌వి కానీ, కోఆపరేటివ్‌వి కానీ, ప్రైవేటువి కానీ వుంటే అక్కడ మెడికల్ ఫెసిలిటీస్ యిస్తే మాత్రమే ఎగ్జంప్షన్ యివ్వడం జరుగుతుంది. ఈనాడు కార్మికులను దృష్టిలో వుంచుకొని 20 లక్షలమంది కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఇ.ఎస్.ఐ. హాస్పిటల్స్ ద్వారా మెడికల్ ఫెసిలిటీస్ యివ్వడం జరుగుతోంది. ఒకవేళ వారి దగ్గర ఎక్విప్‌మెంట్ లేకపోతే కోఆపరేటివ్ హాస్పిటల్స్‌కు పంపిస్తున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, చిన్న సబ్‌మిషన్.

మిస్టర్ స్పీకర్:– పది గంటలు దాటిపోయింది· నేను అందరికీ అవకాశం యిచ్చాను·

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, 20 ఇండస్ట్రీస్‌కు ఎగ్జంప్షన్ యివ్వడం జరిగింది టూర్‌లో వున్న వారికి ఎగ్జంప్షన్ వుంటుందని చెప్పారు· ఫ్యాక్టరీ వర్కర్స్ మొత్తం టూర్‌లో వుంటారా? ఏడు నెలల కాలం అని అన్నారు సేల్స్‌మెన్ అలా వెడితే వెళ్లవచ్చు· ఇండస్ట్రీలో పనిచేసే అందరు వర్కర్స్ టూర్‌కి వెడితే ఆ యిండస్ట్రీ ఎలా నడుస్తుంది? మంత్రిగారు చెప్పిన విషయం ఆశ్చర్యకరంగా వుంది· ఇ·ఎస్·ఐ· స్కీము క్రింద కార్మికులు కవర్ అయితే వారికి ఎక్కువ బెనిఫిట్ వుంటుంది· యాజమాన్యం కూడా పర్సెంటేజ్ ఆఫ్ షేర్, కార్మికులతోబాటు యివ్వవలసి వుంటుంది· యాజమాన్యం ఆ షేర్‌ను యివ్వకుండా వుండడంకోసం, లక్షలాది రూపాయలు ఇ ఎస్·ఐ· కార్పొరేషన్‌కు పే చేయవలసి వస్తుందనే వుద్దేశంతో, కార్మికులకు బెనిఫిట్ వుండకుండా వుండడంకోసం, ఇ·ఎస్·ఐ· నుండి ఎగ్జంప్షన్ తీసుకుంటారు· 20 యిండస్ట్రీస్‌కు ఎప్పుడెప్పుడు ఎగ్జమ్షన్ యిచ్చారు? లిస్టు పెట్టమనండి

శ్రీ టి· శ్రీనివాస యాదవ్:– లిస్టు పెట్టడం జరిగింది· ఫ్యాక్టరీలో పనిచేసే అందరూ టూర్‌కి వెళ్లారా అని వారు అన్నారు· టూర్‌లో వెళ్లిన వారికి మాత్రమే ఎగ్జమ్షన్ యిచ్చారు· ఎగ్జమ్షన్ ఇ ఎస్·ఐ నుండి వస్తుంది· కార్మికులను దృష్టిలో వుంచుకొని వారి బాగోగులను దృష్టిలో వుంచుకొని బెనిఫిట్స్ యిస్తున్నాము· మేనేజ్‌మెంట్‌ను స్పేర్ చేసే ప్రసక్తిలేదు· కార్మిక సంక్షేమమే మా ముఖ్యోద్దేశమని తెలియజేస్తున్నాను·

## హైదరాబాద్‌లోని మహమూద్‌బాగ్‌లోగల వక్ఫ్‌భూమి పట్టాలు

145——

*3600–(ఎఫ్)– సర్వశ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయన్‌గుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పూరా):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, నాంపల్లి, దారుస్–సలాం రోడ్డు, మహమూద్‌బాగ్‌లో సర్వే నెం· 73లోగల రిజిస్టర్ చేసిన వక్ఫ్ మండలి భూమిని హైదరాబాద్‌లోని ముషీరాబాద్ మండల రెవిన్యూ అధికారి 20–8–1996 తేదీన స్వామి దయానంద సంఘం పేరుమీద అనధికృత వ్యక్తులకు ఇచ్చిన విషయం వాస్తవమేనా,

(ఆ) ఈ కేసును వక్ఫ్ మండలి కిరాయిదార్లకు అనుకూలంగా నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించి హైదరాబాద్‌లోని ముషీరాబాద్ మండల రెవిన్యూ అధికారి అనధికృతంగా పట్టాలను జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్యఏమి;

(ఈ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):–(అ) అవునండీ. హైదరాబాదు, నాంపల్లిలోని మహమూద్‌బాగ్‌కు చెందిన సర్వే నెం. 84, 85, 86లలో వక్ఫ్ భూమిపై పట్టాలను జారీచేయడం జరిగింది.

(ఆ) ప్రస్తావనలోని ఆస్తివక్ఫ్ ఆస్తికి చెందినదని ఎస్.ఎ.455/88లో, 12–11–93 తేదీనాటి తమ తీర్పులో గౌరవనీయ హైకోర్టు అభిప్రాయపడింది. అయినప్పటికి, హైదరాబాదులోని రెవిన్యూ డివిజనల్ అధికారి గౌరవనీయ హైకోర్టు తీర్పు లక్ష్యాన్ని ఉల్లంఘిస్తూ 13–8–1996 తేదీన ఇంటిస్థలం, పట్టా ధృవపత్రాలను జారీచేశారు.

(ఇ) పట్టాలను రద్దుచేసి వక్ఫ్‌భూమి సరిహద్దులను నిర్ణయించవలసిందిగా ఈ విషయాన్ని కలెక్టరుకు తెలియజేయడం జరిగింది. ఈ విషయం ఇలా ఉండగా, ముతవల్లీ కౌలుదార్లనుండి అద్దెను, బకాయిలను తిరిగి రాబట్టేందుకు కౌలుదార్లపై 9 కేసులను, హైదరాబాదులోని సిటీసివిల్ కోర్టు అసిస్టెంటు జడ్జి ముందు దాఖలుచేశారు. ఒక కేసువిషయంలో ముతవల్లీకి అనుకూలంగా డిక్రీ ఇవ్వడమయింది.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించి గవర్నమెంట్ ఫస్ట్‌టైమ్ ప్రశ్న అడ్మిట్ చేసింది. జవాబులో పేర్కొన్న సర్వే నంబర్స్‌లోని భూమిని 'స్వామి దయానంద సొసైటీ' పేరిట 20.8.96న పట్టాలు జారీ చేయడం జరిగింది. ముషీరాబాద్ మండల రెవిన్యూ అధికారి పట్టాలు జారీ చేశారా అని అడిగితే 'అవునండీ' అని చెప్పారు. వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించి యం.ఆర్.వో., ముషీరాబాద్, జిల్లా కలెక్టరుకు తెలియకుండా, వారిని కన్సల్ట్ చేయకుండా పట్టాలు యివ్వగలరా? ఎంక్వయిరీ చేయించి ఆ యొక్క జిల్లా కలెక్టరు పైన ఎం.ఆర్.ఓ.పైన చర్యలు తీసుకుంటారా? 1993లో కోర్టు జడ్జిమెంట్ కూడా వచ్చింది. ఎస్.ఎ. నెం.455/88లో తేదీ 12.11.93 నాడు జడ్జిమెంట్ వచ్చింది.

10.10

ఉ.

شری محمد امان اللہ خان:- یہ جو وقف کی جائیداد ہے اس جائیداد کو حیدرآباد کلکٹر نے ۱۹۸۸ء میں پٹہ تقسیم کر دیا ہے۔ منسٹر صاحب آپ خود تسلیم کر رہے ہیں کہ وقف
کی جائیداد تھی پھر کلکٹر کس طریقہ سے پٹہ دے سکتا ہے جبکہ کلکٹر، ایم آر او کو معلوم ہے یہ جائیداد وقف کی ہے۔ آپ کو چاہیئے کہ فوری ان لوگوں کے خلاف قانونی کارروائی کریں۔
میں یہ سوال دیکر تقریباً ۹ مہینہ کا عرصہ ہوا۔ آپ آج جواب دے رہے ہیں کہ دیا کیشن کیلئے حکم دیئے ہیں۔ ۹ مہینہ تک آپ کیا کر رہے تھے۔ شہر حیدرآباد میں
جتنے بھی وقف کی جائیدادیں ہیں حیدرآباد کلکٹر پٹہ تقسیم کر دے رہا ہے کس طریقہ سے پٹے سوسائٹی کو دے سکتے ہیں۔ یہ بالکل غلط کام ہے۔ میں حکومت سے مطالبہ کرتا
ہوں کہ فوری کلکٹر، آر ڈی او اور ایم آر او کے خلاف کارروائی کریں۔

شری ٹی۔ دیویندر گوڑ :- حیدرآباد کلکٹر نے جو زمین پٹہ جو دیئے ہیں ریوینیو کے ریکارڈ میں گورنمنٹ لینڈ لکھا ہوا ہے۔ ٹاؤن سروے ٹی ایس-۲۲، ۲/۲۳ اور بلاک ایچ وارڈ نمبر ۶۲ کے اندر یہ زمین گورنمنٹ کی ہے کہہ کر لکھا ہوا ہے۔ اسلئے پٹے تقسیم کئے گئے۔ آج ہی آفیسروں کی ایک میٹنگ رکھا تھا معلوم کرکے ان آفیسروں کے خلاف کارروائی کرنے کیلئے میں کہہ دیا ہوں۔ یہ زمین وقف کی ہے۔ میں معلومات حاصل کرلیا ہوں۔

శ్రీ ఎం·ఎ· గఫూర్:- హౌజ్ కమిటీ రిపోర్టు కూడ ఉంది సార్·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఇదే బాధ వచ్చింది సార్· రెవెన్యూ డిపార్టుమెంట్ వాళ్ళు వక్ఫ్ ప్రాపర్టీస్ అన్నిటిని గవర్నమెంట్ ల్యాండ్స్‌గా చూపిస్తారు· కాబట్టి వక్ఫ్ ప్రాపర్టీ అనే మాటను ఫేంఢ్ వేయండి· ఇంకొకటి కలెక్టరుగారు ఈ భూమి గవర్నమెంట్ ల్యాండ్ అని ఎప్పుడు చెప్పారు· ఈ క్వశ్చన్ ఇచ్చి 9 నెలలు అయినా ఇంతవరకు డిమార్కేట్ చేసి, వక్ఫ్‌బోర్డుకు హ్యాండోవర్ చేయలేదు· పట్టా క్యాన్సిల్ చేశారా, లేదా?

**Sri Asaduddin Owaisi (Charminar)|:-** Sir, the judgement came in the year 1993 while the pattas are given in the year 1996. Why cann't the Minority Welfare Department initiate contempt proceedings against the concerned Mandal Revenue Officer and the District Collector? After a lapse of three years. these pattas are given, that too on the Wakf Board land. I don't quite understand that when there is High Court direction, how can these people resort to such actions?

శ్రీ ఎం·ఎ· గఫూర్:- సార్, ఈ పర్టిక్యులర్ భూమికి సంబంధించి హౌజ్ కమిటీని కూడ వేయడం జరిగింది· హౌజ్ కమిటీ ఇన్‌స్పెక్షన్ సందర్భంగా ఇటువంటి చాల మోసాలు హైదరాబాద్‌లో బయటపడ్డాయి· హైదరాబాద్ కలెక్టరును హౌజ్ కమిటీకి ఇన్‌వైట్ చేసినా రాలేదు· దాని విషయమై హౌజ్ కమిటీ అతని మీద చర్య తీసుకోమని రికమెండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్రాసినా ఇంతవరకు చర్య తీసుకోలేదు······

**Mr. Speaker:-** If any officer, called by any Committee, do not attend to the meeting, you please inform me, I will take action against him

శ్రీ ఎం·ఎ· గఫూర్:- రెండవది, ఇటువంటి భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులు, వక్ఫ్ రికార్డులు వేర్వేరుగా ఉంటాయి· వీటన్నింటిని రీ-కన్సైల్ చేయండి, రెవెన్యూ మరియు వక్ఫ్ ప్రాపర్టీస్‌ను వెరిఫై చేసి సరి చేయండి అని రిపోర్టులో చెప్పాం·. రెవెన్యూ డిపార్టుమెంట్ యొక్క నాన్-కోఆపరేషన్‌వల్ల వక్ఫ్ భూములన్నీ పరాధీనం అవుతున్నాయి· వక్ఫ్ సబ్జెక్టులపై రెవెన్యూ మినిస్టరే ఆన్సర్ చేస్తున్నారు· కాబట్టి

ఎప్పటిలోగా జిల్లాలోని విలువైన వక్ఫ్ ప్రాపర్టీస్ కాపాడటానికి రీ-కన్సెల్ చేస్తారు? అదే విధంగా హైదరాబాద్ జిల్లా కలెక్టరుమీద ఏమి చర్య తీసుకొంటారు?

**Mr. Speaker:-** Is there any violation of High Court's order.

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- ఎస్· సార్· ఇక్కడ ఒక కన్‌ఫ్యూజన్ ఉంది· ఇదొక్క ప్రాపర్టీ కాదు, చాల ప్రాపర్టీస్ గురించి రెవెన్యూ, వక్ఫ్‌బోర్డుమధ్య గఫూర్‌గారు చెప్పినట్లుగా కన్‌ఫ్యూజన్ ఉంది· కాబట్టి, ఈ రెండు డిపార్టుమెంట్ల అధికారులు ఒక దగ్గర కూర్చొని, వాటి మధ్య ఉన్న విభేదాల పరిష్కారంకోసం ఒక జాయింట్ సర్వే చేయమని మేము చెప్పాం· ఆ విధంగా సర్వే కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నదని అధికారులు చెప్పారు· ఈ పర్టిక్యులర్ ఇష్యూలో కూడ వాళ్ల మధ్య చిన్న ప్రాబ్లమ్ ఉంది· You must understand the problems of the department.

**Sri Mohd. Amanulla Khan:-** This is very important matter Sir. Let the Government take action.

یہ بہت ہی اہم مسئلہ ہے۔

شری ٹی۔ دیویندر گوڑ:۔ پہلے نظام کے زمانے میں کوئی وقف بورڈ نہیں تھا اور نہ ہی کوئی انڈومنٹ ڈپارٹمنٹ تھا ایک ڈپارٹمنٹ اسکو مینج کرتا تھا۔ اسکو ایک سکریٹری ہوتا تھا۔

**Mr. Speaker:-** Even after 10.00 a.m. I have extended time. This is not good.

(Interruptions)

Let the Minister reply.

شری محمد امان اللہ خان:۔ پہلے محکمہ امور مذہبی تھا وہ وقف کی جائیدادوں کی دیکھ بھال کرتا تھا۔

**Mr. Speaker:-** You are not following the agenda. You are all Senior Members. You have to co-operate with the Chair.

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇటువంటి ప్రాపర్టీస్ విషయంలో డిస్‌ప్యూట్స్, డిఫరెన్సెస్ ఉంటే, వాటన్నింటిని రీ-కన్సెల్ చేయమని చెపుతున్నాం· ఆ విధంగా చేయిస్తాం· ఈ పర్టిక్యులర్ ఇష్యూ లోపల ఏవయితే పట్టాలు ఇష్యూ చేశారో వాటిని క్యాన్సిల్ చేయాలని నేను అధికారులకు చెప్పడం జరిగింది· ఆ విధంగా చర్య తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ ఎం·ఎ· గఫూర్:- ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టండి·

J. 95.5

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- పట్టాలు ఎప్పుడు క్యాన్సిల్ చేస్తారో చెప్పమనండి సార్······

Mr. Speaker:- Please, we don't have time.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఈ క్వశ్చన్ వేసి 9 నెలలయింది· కాని ఇప్పటివరకు వక్ఫ్ బోర్డుకు ల్యాండ్‌ను హ్యాండోవర్ చేయలేదు· పట్టాలు ఎప్పుడు క్యాన్సిల్ చేస్తారు? వెంటనే ఇవ్వాలి· ఈవేళ ఇవ్వండి·

Mr. Speaker:- You want now only.

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- సార్, ఈ రోజే అంటున్నారు· నేను నిన్ననే క్యాన్సిల్ చేయమని చెప్పాను·

Sri Asaduddin Owaisi:- The Government is protecting the M.R.O. You are protecting your Department and your employees.

Sri T. Devender Goud:- No question of protecting anybody.

FUNDS FOR SCHOOL HEALTH PROJECT

146-

*6810-Q.- Smt. Yerneni Sita Devi (Mudinepalli), Sarvasri P. Srinivas Reddy (Banswada), Seethamsetti Venkateswara Rao (Yellavaram), Smt. K. Prathibha Bharathi (Etcherla), Sarvasri Chinthala Ramachandra Reddy (Vayalpadu), G. Veera Siva Reddy (Kamalapuram), K. Ramakrishna (Ananthapur), P. Nageshwara Rao (Khammam), K. Subba Raju (Vijayawada-West) and D. China Mallaiah (Indurthi):- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that Overseas Development Agency provided funds for the school health project only in Andhra Pradesh State, which is for the period of eight years from 1992;

(b) whether Overseas Development Agency agreed to finance the Project for the first five years while the State Government is to finance from 1997 to 2000;

(c) whether there is any proposal to train the teachers to prepare health card for each student; and

(d) whether the Government have taken a decision recently to windup the project for want of finances, to continue the scheme beyond 1997?

Minister for Medical, Health and Family Welfare (Dr. N. Janardhan Reddy):- (a) Yes Sir. The O.D.A. had funded A.P. School Health Project for five years from 1992-1997.

(b) The Project period is 8 years from 1992, but the funding by O.D.A. was for 5 years and further continuance was planned only after a review.

(c) Yes Sir. During the period when the project was funded by the O.D.A., 56,405 teachers were trained.

(d) Government are examining the issue of continuing the project by considering all possibilities.

శ్రీమతి వై· సీతాదేవి:- నిజానికి ఇది చాల ఇంపార్టెంట్ ప్రోగ్రామ్· ఈ పథకం క్రింద మొత్తం ఎంత మంది పిల్లల్ని ఎగ్జామిన్ చేశారు? What type of diseases they have come across? మూడవది, స్టేట్ గవర్నమెంట్ ఇంకా ఫర్దర్‌గా ఫండింగ్ చేస్తున్నదా? అట్లాగే, టి·బి·, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్న పిల్లల్లో ఎంత మందిని మీరు రిఫరల్ గాని స్పెషల్ హాస్పిటల్స్‌కు పంపించారు? ఆ విధంగా ఏమైన పంపించడం జరిగిందా?

Dr. N. Janardhan Reddy:- The main objective of this programme is health promotion and prevention of disease like malaria, T.B. etc. Nearly 9000 health workers have given treatment to the primary school children who are facing dental, eye and other problems, in the entire State. This Government will continue this programme and intends to cover another one crore children in the State in the coming year.

శ్రీ పి· పురుషోత్తమరావు:- ఇది చాల ఇంపార్టెంట్· సప్లిమెంటరీస్‌కు అవకాశం ఇవ్వడానికి పోస్ట్‌ఫోన్ చేయండి·

Mr. Speaker:- Yes, it is postponed.

నంద్యాల, మున్నగు గ్రామ పంచాయతీలలో జె·ఆర్·వై· నిధుల దుర్వినియోగం

147——

*6903– శ్రీ మసాల ఈరన్న (ఆలూరు):– పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కలెక్టర్ (పంచాయతీవింగ్) విచారణలో నంద్యాల, బండి ఆత్మకూరు, కృష్ణగిరి, గడివేమల, ఆలూరు, చిప్పగిరి గ్రామ పంచాయతీలలో 17 లక్షల రూపాయల మేరకు జె·ఆర్·వై· నిధులు దుర్వినియోగమైనట్లు వెల్లడైన విషయం వాస్తవమేనా;

(ఆ) కలెక్టర్ (పంచాయతీవింగ్) గారు రెవిన్యూ రికవరీ చట్టంక్రింద చిప్పగిరి, పాండవగళ్లు పంచాయతీలనుండి వరుసగా రూ· 1,36,941/– మరియు రూ·1,20,739/– లను తిరిగి వసూలు చేసి, ప్రభుత్వ పద్దులకు వాటిని జమచేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) 1994–95, 1995–96 సంవత్సరాలలో తిరిగి వసూలు చేసిన మొత్తాల వివరాలెవ్వి?

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) గడివేముల, చిప్పగిరి గ్రామపంచాయతీల సర్పంచులు వరుసగా రూ· 1,14,628/– రూ· 40,616/–లను దుర్వినియోగం చేశారు· రెవిన్యూ రికవరి చట్టం క్రింద, సదరు మొత్తాల వసూలు నిమిత్తం కర్నూలు జిల్లా కలెక్టరు ఆదేశాలను జారీ చేశారు·

(ఆ) లేదండీ·

శ్రీ మసాల ఈరన్న:– అధ్యక్షా, ఈ విషయమై వార్తా పత్రికలలో పెద్దగా వ్రాయబడింది – "సర్కారు దండగ, సర్పంచుల పండుగ" అని· జే·ఆర్·వై· నిధులు వీరందరూ స్వాహా చేస్తున్నారని దీని అర్థం· ప్రభుత్వం ఊరికే నిధులు మంజూరు చేస్తున్నది కానీ, వాళ్లు మొత్తం కాజేస్తున్నారు· ఈ విధంగా చేస్తే గ్రామాలు ఎప్పుడు బాగుపడతాయి? 1995–96, 1996–97 మరియు 1997–98 సంవత్సరాల్లో ఒక్కొక్క సంవత్సరానికి 60 లక్షల రూ·ల వంతున సహాయం ఇవ్వడం జరిగింది· దీని నుండి కలెక్టరు ఎంత వసూలు చేశాడు? ఎంత ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు? నంద్యాల, బండి ఆత్మకూరు, కృష్ణగిరి, గడివేముల, ఆలూరు, చిప్పగిరి గ్రామ పంచాయితీలే కాకుండా జూపాడు గ్రామ పంచాయితీలో కూడ దుర్వినియోగమైన సొమ్ము ఎంత? ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వచ్చింది? టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చిన సొమ్మును కూడ కాజేసినట్లు తెలిసింది· ఇందులో కూడ రికార్డులు లేకుండా బిల్లులు వ్రాసి తీసుకొన్న డబ్బు ఎంత? ఈ విధంగా కర్నూలు జిల్లాలో జరిగిన నిధుల దుర్వినియోగ విషయంలో జిల్లా కలెక్టరు ఎంతవరకు తిరిగి రాబట్టారు? వీటన్నింటి విషయాలపై మంత్రిగారు

ఎ.సి.బి. ఎంక్వయిరీకి ఆదేశిస్తే బాగుంటుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.
10.20 ఉ. జె.ఆర్.వై. నిధులకు రికార్డు ఉండాలి. రికార్డు లేకపోతే అర్థం పర్థం లేకుండా పోతుంది. ప్రతి ఒక్క దానికి రికార్డు ఉండాలి. నేను జడ్.పి. ఛైర్మన్‌గా సక్రమంగా చేసి కీర్తి పొందాను. అసెంబ్లీ అయినా రికార్డ్ ఉండాలి. బిల్స్ లేకుండా, మెంబర్స్ లేకుండా పాస్ చేసుకుని, జేబులో చెక్స్ పెట్టుకుని, డ్రా చేసుకునే విధానం ఉంటే గ్రామాలు ఎప్పుడు బాగు పడతాయి? మంత్రిగారు దయచేసి ఎ.సి.బి.కి ఈ వ్యవహారం మొత్తం ఇచ్చి, ఎంక్వయిరీ చేయించాలి.

డా. కోడెల శివప్రసాదరావు:– ఈరన్నగారు 5 సంవత్సరాలు జడ్.పి. ఛైర్మన్‌గా బాగానే చేశారు. వారిని అభినందిస్తున్నాను. కర్నూలు జిల్లాలో 6 గ్రామాలకు 3 గ్రామాలలో మాత్రమే జె.ఆర్.వై. కానీ, జనరల్ ఫండ్స్ విషయంలో కానీ మిస్‌ఎప్రోప్రియేషన్ గురించి వాస్తవాలు బయటకు వచ్చాయి. ఇదే కాకుండా కర్నూలు జిల్లాలో ఇంకొక 34 గ్రామాలు – మొత్తం 37 గ్రామాలలో రూ. 17,46,000 దుర్వినియోగం జరిగిందని మనవి చేస్తున్నాను. అందులో రూ.1,93,000 రికవరీ అయింది. మిగతా మొత్తం రికవరీకి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈరన్నగారి ఆలూరు గ్రామంలో మిస్‌ఎప్రోప్రియేషన్ ఆఫ్ ఫండ్స్ కాదు మిస్‌యూజ్ ఆఫ్ పవర్స్ జరగడం అయిందన్నారు. దానిమీద కూడా విచారణ చేసి తగు చర్య తీసుకుంటాము. 10వ ఫైనాన్స్ కమీషన్ గురించి అడిగారు. ఆ ఫండ్స్ గ్రామపంచాయతీలు ఇంకా ఖర్చు చెయ్యలేదు. ఇటీవలే నిధులు రిలీజ్ చెయ్యడం జరిగింది. దుర్వినియోగం జరిగిన విషయాలు రాలేదు.

శ్రీ మసాల ఈరన్న:– ఎ.సి.బి. ఎంక్వయిరీ చేయిస్తారా?

డా. కోడెల శివప్రసాదరావు:– పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో విచారణ చేయిస్తాము.

శ్రీ మసాల ఈరన్న:– సి.బి.సి.ఐ.డి.చే ఎంక్వయిరీ చేయించాలి. అప్పుడే గ్రామాలు బాగుపడతాయి.

మిస్టర్ స్పీకర్:– మీరు లెటర్ ఇవ్వండి.

(ఇంటరప్షన్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, ఒక దళిత శాసనసభ్యుడు అడిగిన దానికి కూడా చెప్పకపోతే ఎట్లా? వారికి తృప్తిలేదు.

మిస్టర్ స్పీకర్:– దళితుడయినా, వేరే వారయినా సమాధానం ఒకటే ఉంటుంది. ఈరన్నగారూ మీరు నాకు లెటర్ పంపండి. నేను చూస్తాను.

భూ, జల యాజమాన్యంలో ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానం

148—

*5028– సర్వశ్రీ ఎం· శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్), డి· నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భూ, జలయాజమాన్యంలో ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టుటకు ఏదైనా పథకాన్ని రూపొందించారా;

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టు వివరాలెవ్వి, దానిని ఎక్కడ అమలు చేస్తున్నారు?

డా· కోడెల శివప్రసాదరావు:– (అ) అవునండి·

(ఆ) సభా సమక్షంలో ఉంచడమైనది·

The Project is being implemented at Cheldiganipalli of Ramakuppam Mandal in Chittoor District. The main objective of the project is to adopt suitable technology for bringing in more area in assured source of irrigation in drought effected blocks and to promote agriculture under controlled conditions through monitoring of the crops at all stages i.e. soil, plant and water. Israelies are world leaders in this field and hence the Government decided to adopt and promote the Israel Technology with suitable modifications relevant to local conditions in the State. This Project is under implementation in Co-operation with B.H.C. Israel, one of the biggest cooperative bodies in Israel with more than 40 years of experience in the field.

The Project period is three years commencing from 1st May of 1997 to 30 April, 2000. It is proposed under Project to takeup Israel Technology in 200 acres on pilot basis and to have a demonstration effect and to motivate farmers a demo project has been takenup at Cheldiganipalli in about 200 acres. The cost of project is Rs. 9.63 crores spread over three years and proposed to be met as follows:--

| | | |
|---|---|---|
| Government of Andhra Pradesh | .. | Rs. 8.11 crores |
| From the Farmers | .. | Rs. 1.52 crores |

Training of Officials and farmers, export of agriculture produce and promotion of farm industries in storage, packaging and agricultural processing are also envisaged under the project.

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, ఈ ఇజ్రాయిల్ టెక్నాలజీ ఆఫ్ ల్యాండ్ అండ్ వాటర్ మేనేజిమెంట్ విషయంలో మొదటి ప్రశ్నకు అవునని చెప్పారు. చిత్తూరు జిల్లాలో సుమారు 2 వేల హెక్టార్లలో దీనిని ఇంప్లిమెంట్ చేస్తామన్నారు. దీనికి రూ. 8.11 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, రూ. 1.52 కోట్లు రైతులు పెట్టాలని టోటల్ కాస్ట్ రూ.9.63 కోట్లు అని అన్నారు. రాష్ట్రంలో ఈ ఇజ్రాయిల్ టెక్నాలజీ చూస్తే, 5 లక్షల హెక్టార్లు సాగులో ఉన్నాయి. దీనిలో ఇంప్లిమెంట్ చెయ్యడానికి రూ. 1000 కోట్లు సుమారుగా కావాలి. రాష్ట్ర ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే రూ. 238 కోట్లు డెఫిసిట్ ఉంది. ఈ పరిస్థితిలో ఏ రకంగా ఈ డబ్బు పెడుతుందని అడుగుతున్నాను. రైతులు కూడా దీనిని వ్యతిరేకించారు. ఏ రకంగా రైతులు రూ. 1.52 కోట్లు పెడతారో చెప్పాలి. ఈ ఏజెన్సీ ఆంధ్రప్రదేశ్‌లో ఎవరికి ఇచ్చారు? ఆ వివరాలు చెప్పాలి.

డా. కోడెల శివప్రసాదరావు:– ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా ఒక మంచి ఉద్దేశంతో వాటర్ అండ్ ల్యాండ్ మేనేజిమెంట్ ప్రజలకు అర్థం అయ్యేటట్లు చెయ్యడానికి తెచ్చిన ప్రాజెక్టు. ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని ఒక జాతీయ పార్టీ ఎంతోకాలం పరిపాలించినా, అప్పర్ కృష్ణ, అల్‌మెట్టి ప్రాజెక్టులు దాదాపు పూర్తి అవుతున్నాయంటే, 25 సంవత్సరాలుగా వారి నిర్లక్ష్యంవల్లనే జరిగింది. అదే కనుక శ్రద్ధ తీసుకుని ఉంటే, ఈ రాష్ట్రంలో ఎక్కడా కొరత ఉండేది కాదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

చెప్పేది వినండి.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– నో, నో.

మిస్టర్ స్పీకర్:– ఆన్సర్ టు ది పాయింట్.

డా. కోడెల శివప్రసాదరావు:– త్రాగడానికి నీటికి కటకటలాడే పరిస్థితి వచ్చింది. దానిని అధిగమించడానికి, రాష్ట్ర ప్రజలలో అవగాహన కలగడానికి ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. రామకుప్పం డి.పి.ఎ.పి. ఉన్న ప్రాంతం. వర్షపాతం తక్కువ కలిగి, పంటలు సరిగ్గా పండని ప్రాంతం. ఈ పైలెట్ ప్రాజెక్టును రూ.9.63 కోట్లతో రైతుల భాగస్వామ్యంతో, సహకారస్ఫూర్తితో చేశాము. రైతులు కలసి 200 ఎకరాలను పైలెట్ ప్రాజెక్టు క్రింద చేర్చడం జరిగింది. 1997 మే నుండి ప్రారంభమయి, 2000వ

సంవత్సరం ఏప్రిల్ నాటికి పూర్తి కావడానికి యాక్షన్ ప్లాన్ తయారుచేశాము. పి.హెచ్.సి. కంపెనీ ఆఫ్ ఇజ్రాయిల్‌తో ఒక అవగాహనకు వచ్చి చేపట్టడం జరిగింది. ఇది మొదలయింది. సంవత్సరానికి రూ. 1 లక్ష ఆదాయం ఎకరానికి వస్తుంది. సంవత్సరానికి మూడు పంటలు. చాలా రకాల పంటలు పండించేందుకు కృషి చేస్తున్నాము. నేను చూసి వచ్చాను. ఎక్కడ కరువు పీడిత ప్రాంతాలు ఉంటాయో, అక్కడ ప్రజల సహకార స్ఫూర్తితో పంట భూములను ఒక గొడుగు క్రిందకు తెచ్చి, ఈ టెక్నాలజీ ఉపయోగించి, అధిక దిగుబడి తేవడానికి, తక్కువ పెట్టుబడితో రైతులకు క్రిమిసంహారకాలు, ఎరువులు సక్రమంగా ఉపయోగించి, తద్వారా ఆదాయం పెంచుకోడానికి తోడ్పడే మంచి ప్రాజెక్టు ఇది. దీనిలో రైతులు కలసి పని చేస్తున్నారు. రైతులకు ఇష్టంలేదని అన్నారు. ఎవరయితే ఆ రకంగా అన్నారో, అక్కడ స్థానికంగా గల కాంగ్రెస్ పార్టీవారు ఈ ప్రాజెక్టులో చేరవద్దని వారు చెప్పడం జరిగిందని అన్నారు. అంతే తప్ప రైతులు వద్దని అనలేదు. వారి జీవనాన్ని మెరుగుపరుచుకోడానికి, ఆదాయం పెంచుకోడానికి కలసి పని చేస్తున్నారు. వారు మంచి స్ఫూర్తితో రాష్ట్రం బాగుపడడానికి అంతా కలసి పని చెయ్యాలని కోరుతున్నాను.

10.30 ఉ. | శ్రీ డి. నాగేందర్:- ఆల్‌మట్టి డ్యాం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేకనే కట్టడం జరిగింది. మంత్రిగారికి మరి అవగాహన వుందో లేదో, సి.ఎల్.పి. తరఫున డెలిగేషను వెళ్ళి, ఆల్‌మట్టి డ్యాం ఎత్తు గురించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చాకనే రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచింది. రూ. 9 కోట్లు 200 ఎకరాలకు పెడుతున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఈ ప్రశ్న విషయంలో ప్రభుత్వం సరయిన సమాధానం యివ్వడం లేదు. నేను మంత్రిగారిని, తమరిని కోరుతున్నాను - ఈ ప్రశ్నను వాయిదా వేయాలని. డిటెయిల్డ్ రిప్లయి మాకు కావాలి. We request you to kindly postpone this Question.

Mr. Speaker:- Question postponed. Q.No. 149 (6892) is postponed at the request of the Member.

## రాష్ట్రంలోని మార్కెటు యార్డుల ప్రయివేటీకరణ

150—

*7033- సర్వశ్రీ వి. నారాయణరావు (మునుగోడు), కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్), డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి), ఎం. అంజనేయులు (పెందుర్తి), వి. అబ్బయ్య (ఎల్లందు), పి. సారయ్య (పరకాల):- మార్కెటింగ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రమంతటాగల మార్కెటు యార్డులను ప్రయివేటీకరించాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో అందుకు అనుసరించబోవు పద్ధతులెవ్వి?

మార్కెటింగు శాఖ మంత్రి (శ్రీ వై· ఎల్లారెడ్డి):– (అ) లేదండి·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ మార్కెటింగు యార్డులను ప్రైవేటీకరించే ఆలోచనలేదని అన్నారు· మరి ప్రభుత్వాధికారులు ఈ యార్డులు ప్రైవేటీకరించే ఆలోచన ఉన్నదని అంటున్నారు· ఏది వాస్తవమో తెలియజేయాలి· ప్రైవేటీకరించే ఆలోచన వున్నదనే ఆందోళనతో ఈ ప్రశ్న వేశాము· ప్రైవేట్పైజు చేయకపోతే మోడర్నయిజు చేసే ఆలోచన వున్నదా? మార్కెటు యార్డుల పరిస్థితి అస్తవ్యస్తంగా వుంది· అక్కడ సెస్సు వసూలుపై చూపుతున్న శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో లేదు· ఇది వాస్తవమా? దీనికి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు? గతంలో మార్కెటింగు యార్డులకు లింకు రోడ్ల నిర్మాణం వుండేది· ఇప్పుడు లింకు రోడ్ల నిర్మాణం జరగడంలేదు· దానిపై తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ వై· ఎల్లారెడ్డి:– అధ్యక్షా, ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు· దానికి ఏ ఆధారమూ కూడా లేదు· మార్కెటు యార్డులను ఆధునికీకరించే విషయంలో అన్ని చర్యలూ తీసుకుంటున్నాము· గౌరవ సభ్యులు లింకు రోడ్ల గురించి అడిగేరు· గత 2 సంవత్సరాలలో కాలేదు గాని ఈ సంవత్సరం యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది·

Mr. Speaker:- Question Hour is over. Now Zero Hour.

(Interruptions)

I cannot allow. Only one supplementary. Already it is 10.30 a.m. Today we have to complete Revenue Demands, Discussion on the Water Supply problem in Twin Cities and one more issue raised under adjournment motion. So many things are there. If you co-operate, we can finish. Now Zero Hour. At 11.00 a.m. I will close Zero Hour. Petitions up to 11.15 a.m. Accordingly you have to adjust the time. Now Zero Hour please.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– స్పీకర్ సార్, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిన్న ఫస్ట్ యియర్ మొదలయ్యాయి· ఈ రోజు సెకండియర్ స్టార్ట్ అయ్యాయి· ఈ సమయంలో ప్రభుత్వం ఒక కొత్త సిస్టం తీసుకురావడం జరిగింది· అది జంబ్లింగ్ విధానమో గంబ్లింగో, బంబ్లింగో లేక గాంబ్లింగో మాకు తెలియదు కాని దానివల్ల, నేను మనవి చేసేది, రాష్ట్రంలో 7 లక్షల 40 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు· ఈసారి ఈ ఇంటర్మీడియెట్ పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు హాల్ టికెట్సు లేకుండా, సెంటర్సు దొరకకుండా నానా యిబ్బందులకు గురవుతున్నారు·····

సభాకార్యక్రమము

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్ కంటే ముందు ఒక సబ్మిషన్ సార్. ఈ హౌసులో గవర్నరు ప్రసంగం మీద ఆనాడు ప్రవర్తించిన అనుచిత వైఖరిమీద ఒక రిజల్యూషను పెట్టడం జరిగింది. నిన్న స్పీకరుగారిమీద, స్పీకర్ రూలింగు అనుచితమని హౌసులో వుండే శాసనసభ్యులు బయట క్వశ్చను వేసి, అమర్యాదగా ప్రవర్తించారు. స్పీకరుగారిని క్వశ్చను వేశారు. బయట క్వశ్చను వేశారు. ఆ విధంగా చేస్తే హౌసు యొక్క శాంక్టిటీ ఏముంటుంది? దానిని కాపాడవలసిన అవసరం వుంది. మీ మీదనే క్వశ్చను వేశారు. ఆనాడు గవర్నరుగారిపట్ల అమర్యాదగా ప్రవర్తించారు.

(చేతిలో ఉన్న దినపత్రికను చూపుతూ)

Mr. Speaker:- Pass it (newspaper) on to me. I will look into the matter.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- ఇది చాలా సీరియస్ యిష్యూ సార్. స్పీకరు గారిమీదనే ఆరోపణలు చేస్తే బయట ఏమనుకుంటారు?

Mr. Speaker:- Let me go through it. There are other methods to approach the Chair.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- స్పీకరుగారి రూలింగు అనుచితమని......

Mr. Speaker:- Please give it to me. I will go through it. Let us save the time. I have no time.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- టైము కాదు సార్. It involves the decency and decorum of the House. You are the custodian of the House, Sir. మీ పట్ల అమర్యాదగా ప్రవర్తించారు. ఇంతకు ముందు గవర్నరుగారిమీద చర్యకు ఒక రిజల్యూషన్ పెండింగు వుంది. అది టేకప్ చేయకుండానే, మరొకసారి వారి ప్రవర్తన బయటపెట్టుకున్నారు. స్పీకరుగారు మంత్రి అయితే బాగుంటుందని సర్కాస్టిక్‌గా రిమార్కు్స చేశారు.

Mr. Speaker: No, that is not correct. Please pass it on to me.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- ఇది మొదటిసారి కాదు సార్. చాలాసార్లు జరిగింది. శాసనసభ స్పీకరుమీద ఆరోపణలు చేశారు. ఇది వాస్తవం. మీపట్ల అమర్యాదగా ప్రవర్తించి నందుకు వారు బేషరతుగా క్షమాపణలు చెప్పాకనే వారిని ఎలవ్ చేయండి.

Mr. Speaker:- I will look into the matter. Please leave it to the Chair.

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:- స్పీకరు రూలింగు అనుచితమని, అధికార పార్టీకి అనుకూలంగా వుంటున్నాయని అన్నారు· ఇది చాలా దురదృష్టకరమైన విషయం· చాలా క్లియర్‌గా ప్రొసీజరులో వుంది· అందువల్ల మీరు తప్పకుండా వారిని మందలించాలి· అంతవరకూ వారిని అనుమతించకూడదు·

(అంతరాయం)

Mr. Speaker:- Janardhan Reddy Garu, please go to the topic ... (To Sri R. Chandrasekhar Reddy) Yes, I will go through it. I will look into the matter.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఏదో అయిపోయినట్లు చెబుతున్నారు· మంత్రి కాకపోతే ముఖ్యమంత్రిగా చేయమనండి· మేము వద్దన్నామా? మా ఉద్దేశం మంత్రిని చేయమని ముఖ్యమంత్రి చేయాలంటే చేయండి·

Mr. Speaker: That is not the matter concerned please.

Sri K. Vidyadhara Rao:- Sir, point of order...

Mr. Speaker:- What is your point of order during Zero Hour?

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మీకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను· ప్రతిరోజూ అడ్జర్నుమెంటు మోషన్ల పేరుతో ఏవో చిన్న చిన్న విషయాలు తెచ్చి సభా కార్యక్రమాలు జరగకుండా చేస్తున్నారు· They are raising matters which are not of State importance and trying to waste the time of the House. గవర్నరుగారిని అవమానపరచడమే కాకుండా స్పీకరుగారి రూలింగును కూడా ప్రశ్నించి, అవమానించారు· అందుకు వారిని మందలించాలి· వారికిది రోజువారీ కార్యక్రమం· దయచేసి మీరు ఈ విషయంలో రూలింగివ్వాలి·

(Interruptions)

Mr. Speaker:- Please take your seats I can answer him. It is left to the member to give a notice under any rule We cannot dispute it It is left to your people also to give notice under any rule.

10·40 ఉ· శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, శాసనసభ లాబీలలో సి·ఎల్·పి నాయకులు జనార్ధన్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కోదండరెడ్డి, డి·ఎల్· రవీంద్రారెడ్డి, వరదరాజులు రెడ్డి, ముద్దు కృష్ణమనాయుడు, నర్సింహులు ప్రెస్‌వారితో

మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రెండురోజులలో మాటమార్చి చర్చలేకుండా వుండేందుకు స్పీకర్‌పై వత్తిడి తెచ్చారు. రూలింగ్ పార్టీకి అనుకూలంగా చర్చ ఉంటుందని బయట చెబుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? శాసనసభాపతిపై ఇటువంటి ఆరోపణ చేసినందుకు వారు బేషరతుగా క్షమాపణ చెబితే తప్ప వారు మాట్లాడేందుకు అనుమతించవద్దని కోరుతున్నాను. దీనిని ఉపేక్షించితే రేపు మరొకరు ఇంకొక మాట మాట్లాడుతారు. ఇంకా శాసనసభ గౌరవం ఏముంటుంది సార్? ఇది శాసనసభ గౌరవానికి సంబంధించిన అంశం. ఇప్పుడు ఊరుకొంటే మరొక సభ్యుడు మరొకరకంగా మాట్లాడుతారు. కాబట్టి వారు బేషరతుగా క్షమాపణ చెబితే తప్ప ఈ సభలో మాట్లాడడానికి అనుమతించవద్దు. ఇది ఒక బ్యాడ్ ప్రిసిడెంట్ అవుతుంది. మీ గౌరవానికి, సభను అవమానించే విధంగా ఉంటుంది. ఇక డీసెన్సీ, డెకోరం ఉండదు సార్. మీపట్ల అనుచితమయిన వ్యాఖ్యలు చేసినప్పుడు బేషరతుగా క్షమాపణ చెప్పించే వరకు వారికి అనుమతి ఇవ్వవద్దు.

**Mr. Speaker:-** I have received the paper sent by you. After examining the same I will take a decision.

(Interruptions)

Let me cross check it. The Member is ready to react on it. (addressing Sri P. Janardhan Reddy) If you want to say any thing, I have no objection.

(Interruptions)

The Members are entitled to raise the issue which has appeared in the newspapers.

(Interruptions)

Yes you have raised the issue. I have received the paper sent by you. I will take a decision after examining it. Please take your seat.

(Interruptions)

I will give my ruling after examining the entire issue. Please take your seats.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న ఇంటర్‌మీడియట్ పరీక్షలు సార్····

(ఇంటరప్షన్)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):- సార్· వారు సభాసమయం దుర్వినియోగం చేస్తున్నారు· ఇది చాలా అన్యాయం సార్· వారు ఈ విధంగా అందరి సమయం తీసుకోవద్దు· ఇది ధర్మమా, మీరు చెప్పండి సార్·

Mr. Speaker: He has raised the issue. After going through the entire issue I will give my ruling.

(Interruptions from Sri R. Chandrasekhar Reddy)

What do you want to say? You have raised the issue I have reserved my ruling. You can wait till the ruling.

Sri K Vidyadhara Rao:- Let them apologise first Without apologising, there is no point in continuing the proceedings of the House. గవర్నరుగారి ప్రసంగం జరగకుండా గవర్నరుగారిమీద కాగితాలు విసరడం ఒకటి· రోజూ హౌస్ జరగకుండా అడ్డం పడడం, తమరి రూలింగ్‌ను క్వశ్చన్ చేసే విధంగా తమను అవమానపరుస్తూ, ప్రెస్ స్టేట్‌మెంట్ చేస్తే తమరు ప్రొసీజర్ ప్రకారంగా పోవాలంటే ఏమిటి సార్? దయచేసి తమరు నాకు అవకాశం ఇవ్వండి సార్·

Mr. Speaker:· I am sorry, I have reserved my ruling You wait and see my ruling. (addressing Sri P Janardhan Reddy) Do you want to react on the matter?

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్ష మహాశయా, తమరు ఇంకా పేపరు చూడలేదని భావిస్తున్నాను· రూలింగ్ ఇస్తున్నానని చెప్పారు· మంత్రివర్యులకు అన్ని విషయాలు తెలుసు, తమకు ఇన్ని విషయాలు తెలుసు· ప్రొసీడింగ్స్ తెలుసు·

Mr Speaker:- (adressing Sri P. Janardhan Reddy) Do you want to react on the issue which has been raised by Sri R.Chandrasekhar Reddy or do you want to go to the subject? I am not insisting any body. It is left to you.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- సార్, సబ్జక్టుకు వెళ్ళమంటే ఆ విషయం మాట్లాడుతాను· లేకపోతే ఈ విషయమే మాట్లాడమంటే మాట్లాడుతాను కానీ నాకు మ్కైక్ బంద్ చేయవద్దు· మాట్లాడమంటే వాళ్ళ విషయాలు అన్నీ చెబుతాను

Sri G. Venkat Reddy (Markapur):- He can react on it after ruling is given by you.

Mr. Speaker:- You speak on the subject.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ····

శ్రీ సి· కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):- సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్·

Mr. Speaker:- What is your Point of Order?

శ్రీ సి· కృష్ణయాదవ్:- సార్, వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత దీనిని రెయిజ్ చేయవచ్చా?

Mr. Speaker:- The notice for adjournment motion has been disallowed by me. It is not for discussion. The House has agreed that the matter should be raised during zero hour.

(Interruptions from Sri C. Krishna Yadav)

What is this? I have already mentioned that since it is very important issue I would allow once from each political party to raise the matter during zero hour on which the Government can clarify and the people will also get clarity.

## జీరో అవర్

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న 2వ తేదీ నుండి ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం పరీక లు ప్రారంభమయినాయి· రెండవ సంవత్సరం పరీక్షలు ఈ రోజు నుండి ప్రారంభం అయినాయి· 7 లక్షల 40 వేలమంది విద్యార్థులు 1139 కేంద్రాలలో పరీక్షలు రాస్తున్నారు· నిన్న కూడా మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము· కొద్దిమంది విద్యార్థులకు హాలుటిక్కట్లు అందలేదు· అందినవారు సెంటర్స్ గుర్తించలేక పోతున్నారు· విద్యార్థులు ఆ కేంద్రాలకు పరీక్ష వ్రాయడానికి వెళితే -వారికి కుర్చీలు లేవు· టేబుల్స్ లేవు· రాష్ట్రవ్యాప్తంగా ఈ 7 లక్షల 40 వేలమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వారి పిల్లలను చదివించుకొని తీరా పరీక్షకు పంపితే – ప్రస్తుతం ఒక కొత్త సిస్టం మీరు తెచ్చారు· ఈ సిస్టం ఎందుకు తెచ్చారో వారికే తెలుసు· హాలు టిక్కట్లు గురించి ఒక వారం క్రితం నుండి వెళ్ళి తెచ్చుకోడానికి ప్రయత్నించినా అవి దొరకడం కష్టం అయింది· ఆ తరువాత సెంటర్స్ దొరకడం కష్టం అయింది·

ఎగ్జామినేషన్ హాలుకు పోతే అక్కడ రోల్ నెం. లేక ఈ సెంటరుకాదు అది అని చెబితే కూడా విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారు. రాష్ట్ర చరిత్రలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాల మొత్తంమీద చరిత్ర సృష్టించింది ఏమిటి అంటే ఈ ఇంటర్‌మీడియట్ విద్యార్థులు నానా ఇబ్బందులకు గురికావడమే ఒక ఉదాహరణ చెబుతాను. ఒక విద్యార్థి ఎ.వి. కాలేజి సెంటర్ గగన్‌మహల్ రోడ్డులో వున్న సెంటర్‌కు వెళితే ఇక్కడ కాదు సెంట్ ఫిలోమినా హైస్కూలు, బోయిగూడకు వెళ్ళమని చెప్పారు. హాలు టికట్ తీసుకొని అక్కడకు వెళితే నెంబరు అక్కడ కూడా లేదు. ఆ హాల్ టికెట్ నెంబరు. 2844826. ఆ తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు పడి వుంటారో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. రాత్రి చదువుకుందామంటే కరంటులేక కిరోసిన్ దీపాల వెలుగులో చదువుకొని పరీక్షకు వెళితే, అక్కడ సెంటర్స్ సరిగా లేక విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా బాధలు పడుతున్నారు.

10.50 ఉ. నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే, మంత్రిగారు ఎటువంటి ఇబ్బందులు లేవు, అందరు విద్యార్థులు, పరీక్షలకు హాజరయ్యారని చెబుతున్నారు. కేవలం జంట నగరాలలోనే 250 మంది విద్యార్థులు హాల్ టిక్కట్స్ దొరకక, ఎట్టకేలకు హాల్ టికట్స్ దొరికి సెంటర్స్‌కు వెళితే అక్కడ వారిని ఎలా చేయకపోతే, విద్యార్థులు పరీక్ష వ్రాయలేని పరిస్థితి ఎదురైంది. రాష్ట్రం మొత్తంమీద వేలాది మంది విద్యార్థులున్నారు. నిన్నటి రోజున పరీక్ష వ్రాయలేకపోయిన 1000 మంది విద్యార్థుల గురించి ఏమి ఆలోచిస్తున్నారు? ఆ విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి? నిన్న పరీక్ష వ్రాయలేకపోయిన వారు ఫెయిల్ కావడమేనా? ఈ సమస్యను ఎట్లా పరిష్కరిస్తారో మంత్రిగారు చెప్పాలి.

నిన్న మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు "నేను అక్కడ వున్న ఇంటర్మీడియట్ బోర్డు ఎంప్లాయీస్‌ను పిలిపించి మాట్లాడతాను, ఇప్పుడు ఆ పని మీదనే వెళ్ళడం జరుగుతోంది" అని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అక్కడ చర్చలు జరిపిన తరువాత ఎంప్లాయీస్ నాయకుడు మదుసూదన్ ఇంటర్మీడియట్ బోర్డుకు వెళ్ళి, తాను అక్కడ జరిగిన సంగతులను ఎక్స్‌ప్లెయిన్ చేస్తుంటే నాంచారయ్య అనే జాయింట్ సెక్రటరీ అతనిపై చేయి చేసుకోవడం జరిగింది.

అక్కడ ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగస్థులు 18వ తారీఖునుంచి సమ్మె చేస్తుంటే, ఈ ప్రభుత్వం బొత్తిగా పట్టించుకోవడంలేదు, ఎవరి భవిష్యత్తు పాడవుతోందంటే ముఖ్యమంత్రి గారిది కాని, మంత్రులది కాని, లేకపోతే మాది కాని కాదు. పరీక్షలకు వెళ్ళే విద్యార్థులు నాశనం అవుతున్నారు, వారి భవిష్యత్తు పాడవుతోందని బాధ పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు అక్కడ వారిని పిలిపించి మాట్లాడిన తరువాత, ఉద్యోగుల నాయకుడిపై నాంచారయ్య అనే వ్యక్తి చేయి చేసుకోవడం జరిగింది. అక్కడ ఎంప్లాయీస్ సమ్మె చేస్తుంటే గవర్నమెంటు ఎందుకు పట్టించుకోలేదు? చేయి చేసుకున్న నాంచారయ్యను సస్పెండ్ చేయండి; ఎంప్లాయీస్ డ్యూటీకి వెళ్ళేటట్లుగా మంత్రిగారు అక్కడ అసెంబ్లీ ద్వారా అయినా వారికి అపీలు చేయమని కోరుతున్నాను.

ఈ హాల్ టిక్కట్లు ఇవ్వడం ఎందుకు డిలే అయింది, హాల్ టిక్కట్లు దొరకని వారు ఎవరు, పరీక్ష వ్రాయనివారు ఎవరు, పరీక్ష వ్రాయనివారు ఎవరు, పరీక్ష వ్రాయనివ్వని వారు ఎవరు, పరీక్ష వ్రాయలేకపోయిన వారిని ఏ విధంగా కన్సిడర్ చేయాలి అనే దానిమీద ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వైరీ వేయించి విద్యార్థులకు సరియైన న్యాయం జరిగేటట్లు చూడాలి. లేకపోతే ప్రభుత్వం అసమర్థతవల్ల ఇది జరిగిందని, ప్రభుత్వం ఒట్టి మాటలతో కాలం గడుపుతోందని విద్యార్థులు బాధగా వున్నారు, రైతులు బాధగా వున్నారు, కార్మికులు బాధగా వున్నారు. ఇది చాలా సిగ్గుచేటుగా వుంది.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):- అధ్యక్షా, నిన్న లక్షలాది మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్స్‌కు వెళ్లిన సందర్భంలో ముఖ్యమంత్రిగారు హౌస్‌లో సమాధానం ఇవ్వడం జరిగింది. గుంటూరులో ఒక చిన్న సెంటర్ తప్ప మిగిలిన అన్ని చోట్ల పరీక్ష సజావుగానే జరిగిందని చెప్పడం జరిగింది. ఈ నగరంలో సోమాజిగూడా, కాచిగూడా, వెస్ట్ మారేడుపల్లి, లిటిల్ ఫ్లవర్ కాలేజ్ సెంటర్లలో, సెంటర్లను మార్చడంవల్ల వేలాది మంది విద్యార్థులు సెంటర్లు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితులలో వుండడం జరిగింది. జంబ్లింగ్ విధానంవల్ల ఏ స్కూలు ఎక్కడ వుందో తెలియని పరిస్థితి వచ్చింది. గత 2 సంవత్సరాలనుండి ఇంటర్మీడియట్ పేపర్లు, 'ఎంసెట్' పేపర్లు 'లీక్' అవుతున్నాయి. ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేయడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. విఫలమవుతోంది. ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగులు, అధికారులు సక్రమంగా పని చేయకపోగా, లక్షలాదిమంది విద్యార్థులకు పరీక్షలకు హాజరయ్యేందుకు తగిన సౌకర్యాలు కల్పించకపోగా వారే ప్రభుత్వ కార్యాలయంలో కొట్టుకునే పరిస్థితి వచ్చింది.

ప్రభుత్వం దీనిపై స్పందించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది, విద్యార్థులు విద్యార్థులు నష్టపోతున్నారు. లక్షలాది మంది విద్యార్థులు చాలా నష్టపోయారు. వారు నష్టపోయినందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. బాధ్యతగా వ్యవహరించవలసిన ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగులు కొట్లాడుకున్నారు. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ మిస్-లీడింగ్‌గా వుంది. ప్రభుత్వం బాధ్యత వహించి సరియైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- మేడమ్ స్పీకర్, నిన్న ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. కాని వాస్తవం ఏమిటంటే, ఈవాళ జరిగింది రాజగోపాల్‌గారు చెప్పినట్లుగా ఏ స్టూడెంట్ ఎక్కడకు వెళ్లాలో తెలియని దుస్థితి ఏర్పడింది. సెంటర్లు మార్చేసారు. దానివల్ల కొంతమంది స్టూడెంట్స్ లేటుగా వెళ్లి అన్ని క్వశ్చన్స్ వ్రాయలేక పోయారు. ఆన్సర్ చేయడానికి సైకలాజికల్‌గా దెబ్బతిని చాలామంది ఫెయిల్ అయ్యే ప్రమాదం వచ్చింది. ఇటువంటి పరిస్థితిని ప్రభుత్వమే సృష్టించింది. కాబట్టి నిన్నటి పేపర్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ విషయంలో ఫెయిల్ అయినప్పటికీ ఎక్స్‌ట్రా మార్కులను

కలపండి. లేకపోతే నిన్నటి పేపర్‌ను రద్దు చేసి కొత్తగా ఎగ్జామినేషన్స్ పెట్టండి. లేకపోతే చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. భావిపౌరులు వీరు. వీరిని కన్‌ఫ్యూజ్ చేయడం భావ్యంగా వుందా? జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– మేడమ్ స్పీకర్, నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ఇంటర్మీడియట్ పరీక్షల గురించి చెప్పడం జరిగింది. అక్కడ వున్న అధికారులు, ఎంప్లాయీస్ ఒకరితో ఒకరికి సమన్వయం లేకుండా వ్యవహరించి, జాయింట్ సెక్రటరి, సిబ్బంది కొట్లాడుకోవడానికి కారకులు ఎవరు? వారిని కూర్చోబెట్టి, సమన్వయ పరచి, వారి డిమాండ్లను ఒప్పుకున్నట్లయితే ఇది ప్రశాంతంగా కొనసాగేది. పరీక్షలు ప్రశాంతంగా కొనసాగించడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఆ విధంగా ముందే ప్రభుత్వం వ్యవహరించినట్లయితే ఈవాళ అసెంబ్లీలో దాని గురించి పదే పదే చర్చించే అవకాశం లేకుండా వుండేది. 7.55 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. వారికి హాల్ టిక్కట్లు దొరకక, దొరికిన తరువాత హాటిప్పి సెంబర్లు తప్పుగా ముద్రించి నందువల్ల వారు పలు ఇబ్బందుల పాలయ్యారు. లేటుగా వెళ్ళి ఎగ్జామినేషన్ వ్రాదామంటే వసతులు లేవు. జంబ్లింగ్ విధానం ఏర్పాటు చేయడంవల్ల, వారి సెంటర్లు మారడంవల్ల, విద్యార్థులు హాల్ టిక్కట్లు తీసుకుని సెంటర్లను వెతుక్కోవడంలో ఇబ్బంది ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో విద్యార్థి ఏరకంగా పరీక్ష వ్రాయగలుగుతాడు? అందుచేత అటువంటి విద్యార్థులకు ఎక్స్‌ట్రా మార్కులను ఇవ్వవలసిన అవసరం వుంది.

మెదక్ జిల్లాలో 5 గురు విద్యార్థులకు హాల్ టిక్కట్లు ఇస్తే, హాటిప్పి నెంబర్లు లేవు. 60 మంది విద్యార్థులకు అధికారులు డూప్లికేటు హాల్ టిక్కట్లు ఇచ్చారు. అదేకాకుండా తాండూరులో పరీక్షా పత్రాలు లేవు. వాటికి జిరాక్స్ కాపీలు తీసారు. జిరాక్సు తీయవలసిన ఖర్మ ఏమిటి? మనకు ముందే లీకేజ్ సమస్య వుంది. ప్రశ్నా పత్రాన్ని జిరాక్సు కోసం బయటకు పంపితే అవి కాపీ చేయడానికి అవకాశం దొరుకుతుంది కదా? ఇన్ని రకాల అవకతవకలు జరగడానికి గల కారణం ఏమిటి? హాల్ టిక్కట్ నెంబర్లు లేకపోవడానికిగల కారణం ఏమిటి?

ఈ పరీక్షలలో విద్యార్థులు మానసికంగా దెబ్బ తింటున్నారు కాబట్టి విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చి పాస్ చేయాలి. ఉద్యోగులు, విద్యార్థుల మధ్య జరుగుతున్న కొట్లాటలు సమసిపోయేటట్లు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ఇవన్నీ ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

جناب محمد امان اللہ خان :۔ کل ہی اس ایوان میں ہائر ایجوکیشن انچارج منسٹر صاحب بیان دیئے تھے کہ ہم طلباء میں ایک ریفارم لانا چاہتے ہیں۔ یہاں پر ایک جمبلنگ سسٹم لانا چاہتے ہیں۔ ایک ایک اسکول اور کالجس کے طلباء کے سنٹرس مختلف کالجس اور اسکولوں بنائے گئے۔ طلباء اور اولیائے طلباء کافی پریشان ہو رہے ہیں۔ طلباء کو سنٹرس جانے کیلئے کافی مشکل ہو رہی ہے۔ سنٹرس اچانک تبدیل کر دینے کی وجہ سے طلباء کو کافی مشکلات کا سامنا کرنا پڑا۔ چنچل گوڑہ کے اندر ایک ماڈرن کالج اور کے بی آر کالج حیدرآباد

کیونکہ ہال ٹکٹ جاری کردیا گیا۔ طلباء کو یہ کالجس کے پتے نہیں معلوم ہونے کی وجہ سے کافی گھومنا پڑا۔ ان کالجس کے پتے معلوم کرنے کیلئے کافی وقت ضائع ہوا۔ آپ کی حکومت ہائی ٹیک حکومت ہے آپ کمپیوٹر کے ذریعہ کتنا گارنیج نکل رہا ہے معلوم کرلیتے ہیں۔ بورڈ کی جانب سے اتنی بڑی غلطیاں ہوئی ہیں۔ بڑے کس طریقہ سے امتحان دے سکتے ہونگے۔ انٹرمیڈیٹ کے پہلے سال کا جو پہلا امتحان انگلش کا تھا نمبر کم سے کم ۱۰ مارکس گریس دینا چاہئے۔ جو بھی آفیسر اس یہ غلطیاں کئے ہیں انکے خلاف کارروائی کرنا چاہئیے۔

11·00 ఉ· Sri Asaduddin Owaisi:- Madam, it is a fact that pandemonium has been created in the system of jumbling of Centres. These jumbling Centres have jumbled the whole examination. It is very pathetic that the students who have studied through-out the year and who have to face a competitive examination are made to run from pillar to post in search of Centres. I request the Government to cancel the exam and conduct it again afresh so that they will have the chance of taking the exam with peace of mind.

In this connection, I give an example of a candidate. His Hall ticket shows Government Junior College, Basheerbagh, Hyderabad. Which college is not mentioned. Perhaps it is Alia Junior College. Therefore, let the Government cancel the exam. Let the students be given an opportunity, because they are the future citizens.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, విద్యార్థుల పరిస్థితులు ఎలా తయారయి నాయంటే, 'ఆంబోతులు రెండు పోట్లాడుకుని లేగదూడలను నలిపినట్లు' ఈనాడు ఉద్యోగులు, ప్రభుత్వం పట్టుపట్టి అమాయకులయిన విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే పరిస్థితి వచ్చింది· ఏది ఏమయినా పూర్తి బాధ్యత ప్రభుత్వం· తీసుకోవలసిన అవసరం ఉంది· నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు, ఎంత వేగంగా స్పందించారో అంత వేగంగా వేయలేకపోయారు· మేము అంతా చర్యలు తీసుకున్నాము, ఎక్కడా ఎవరికి పూర్తిగా ఇబ్బంది లేకుండా చేశామని ఎడ్యుకేషన్ మినిస్టర్ చెప్పారు· ఈ రోజు చూసినట్లయితే, జంటనగరంలో 250 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు· అదే విధంగా, విజయవాడ సెంటర్‌లో కూడా ఇలాగే ఇబ్బందులుపడుతూ చాలా మంది విద్యార్థులు పరీక్ష సరిగ్గా రాయలేకపోయారు·

మొత్తం 7,50,000 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు 15,00,000 మంది అంతా మానసికంగా ఆవేదనకు గురయినారు· ఇంటర్మీడియట్ పరీక్ష అతి కీలకమయినది·

ఇంటర్మీడియట్ పరీక్ష సరిగ్గా రాయలేకపోతే రేపు కాంపిటేటివ్ పరీక్షలను వారు ఎలా వ్రాస్తారు అనేది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి· నిన్న నేను చెప్పాను· వెంటనే పరీక్షలకు హాజరుకానివారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తోందా అంటే, ప్రభుత్వం చర్యలు తీసుకొన్న దాఖలాలు ఏమీ కనిపించడం లేదు· దయచేసి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయకుండా ఉండాలని కోరుతున్నాము· మానసిక ఆవేదనతో నిన్నటిరోజున పరీక్ష హాలుకు హాజరుకాని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి వెంటనే పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని లేదా వారికి గ్రేస్ మార్క్స్ అయినా పెట్టాలని మా పార్టీ తరఫున కోరుతున్నాము·

శ్రీ ఎం· కాశిరెడ్డి:– అధ్యక్షా, ఈ జంబ్లింగ్ సిస్టం మంచి విధానం· అందులో లోపంలేదు· ఇనీషియల్‌గా ప్రాబ్లమ్ ఉండవచ్చు· ఏదయినా మంచి కార్యక్రమం ప్రారంభించినప్పుడు సమస్యలు ఉండవచ్చు· కాపీయింగ్ మొదలయినవన్నీ అవాయిడ్ చేయడానికి, మెరిట్ విద్యార్థులను వెలుగులోకి తీసుకురావడానికి ఇదొక చక్కటి అవకాశం· దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను· అయితే లోపాలు ఉంటే, సవరించి ఏ విధంగా అయినా దీనిని మెరుగుపరచవలసిన అవశ్యకత ఉంది·

(అంతరాయం)

మనము చూస్తున్నాము· చాలా చోట్ల తల్లిదండ్రులు వెళ్ళి కాపీలు అందిస్తున్నారు· ఈ జంబ్లింగ్ విధానంవల్ల విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి· కాబట్టి ఈ విధానం మంచిదే· పరీక్ష వ్రాయలేని వారికి ఏదో ఒక సెంటర్‌లో పరీక్ష వ్రాసే విధంగా చేయమనండి·

శ్రీ ఎం·వి· కృష్ణారావు (తణుకు):– అధ్యక్షా, కొవ్వూరులో విజ్జేశ్వరపురం, తాళ్ళపూడి మండలంలో 70 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షకు ఫీజు కట్టారు· కేవలం 40 మంది విద్యార్థులకు మాత్రమే హాల్‌టికెట్స్ లభించాయి· ఈ విషయంలో మంత్రిగారు వెంటనే తగు చర్యలు గైకొనాలని కోరుతున్నాను·

శ్రీ ఆర్· రవీంద్రనాథ్ (తెనాలి):– అధ్యక్షా, సమాజంలో ఇప్పుడు ఉన్న వ్యవస్థలో ఒక నూతన ప్రక్రియను ప్రారంభించినప్పుడు కొన్ని ఒడిదుడుకులు రావడం, ఊహించని రీతిలో ఇబ్బందులు రావడం సహజం· అంత మాత్రంచేత ఈ నూతన ప్రక్రియ మొత్తం చెడ్డది అనడం సమంజసంకాదు· పేపర్లలో చూడడం జరిగింది· గౌరవ ప్రతిపక్ష సభ్యులకు ఎంత ఆవేదన ఉందో, మాకు కూడా అంతే ఆవేదన ఉంది· కొంతమంది విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొన్నమాట వాస్తవము· అటువంటి వారికి ఆల్టర్‌నేటివ్ చూపించాలి· కాని మొత్తం ప్రక్రియనే మార్పు చేయాలని అనడం మంచి పద్ధతి కాదు· జంటనగరాల్లో ఎవరయినా ఇబ్బందులు పడిఉంటే అటువంటి వారికి మనం ప్రత్యేకంగా ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్ అంటే మళ్ళీ పరీక్ష పెట్టేవిధంగా చేసినట్లయితే బాగుంటుంది·

కాబట్టి మొత్తం నూతన ప్రక్రియ చెడ్డది అనడం, లేక ఎవరు బాధ్యులో వారిని సస్పెండ్ చేయాలని అనడం బాగాలేదు. బాధితులు ఎవరున్నారో వారికి న్యాయం చేకూర్చాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి (అమరచింత):- అధ్యక్షా, ఈనాడు పడిపోతున్న విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి సహాయపడే విధంగా, మెరిట్ విద్యార్థులను గుర్తించే విధంగా, వారికి సహాయపడే విధంగా పెట్టిన ఈ జంబ్లింగ్ విధానం సమర్థనీయమయినదే. ఏదయినా ఒక వ్యవస్థలో క్రొత్తగా ఇటువంటివి ప్రవేశపెడితే ఒడిదుడుకులు సహజమే. వాటిని గమనించి చర్యలు తీసుకోవాలి. అయితే సరయిన సమయంలో బ్లాక్‌మెయిలింగ్ చేసే విధంగా అధికారులు ప్రవర్తించడం మంచిదికాదు. వాస్తవంగా ఈ పరీక్షకు హాజరుకాని విద్యార్థులు ఉంటే వారిని గుర్తించి వారు తప్పక పరీక్ష వ్రాసే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. భారతి:- ప్రభుత్వం తీసుకొంటున్న ఇటువంటి నూతన ప్రక్రియలను మేము వ్యతిరేకించడంలేదు. కాని విద్యార్థుల భవిష్యత్తు కేవలం ఇంటర్మీడియట్ మీదనే ఆధారపడి ఉంటుంది. ఇది కీలకమయిన మూలమలుపు. ఈ సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే వారు జీవితంలో నష్టపోతారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అది ప్రభుత్వం గుర్తించాలి. ఈ పరీక్షా కేంద్రాలు మార్చినందున విద్యార్థులు అటూ, ఇటూ తిరిగిన సమయం వారికి కేటాయించాలి. అలా చేయకుండా వారు సమయం ప్రకారం హాజరు కానందుకు, పరీక్ష వ్రాయలేకపోయారు. సమయం వారికి పోతోంది. అటూ, ఇటూ తిరిగి వారంతా కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. అందువల్ల పరీక్ష పెడతారా అని అడిగితే దానికి తగిన జవాబు లేకుండా, ఎంతసేపూ ప్రభుత్వ చర్యలు అభినందించేవారివైపు మొగ్గు ఇస్తూ ఉంటే విద్యార్థుల భవిష్యత్తు గురించి ఒకసారి ఆలోచించండని మనవిచేస్తున్నాను.

11.10 ఉ. శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మేడం, ఎంతోమంది విద్యార్థులు, వేలాది, లక్షలాది విద్యార్థులు ఈ జంబ్లింగ్ విధానంవల్ల పరీక్షలను రాయడంలో ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా దీని మూలంగా ట్రాన్స్‌పోర్టు విషయంలో మంత్రిగారు చెప్పినట్లుగా హాల్ టికెట్‌ను బస్‌లో పాస్‌గా ట్రీట్‌చేయడం అన్నది ఆర్.టి.సి. వారు ఒప్పుకోలేదు. అలాగే నిన్న జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో చాలా మంది విద్యార్థులు తమ సెంటర్స్‌ను కనుగొనలేకపోయారు. సరైన టైములో చేరుకోలేక పోయారు. నా నియోజకవర్గానికి చెందిన నాంపల్లి జూనియర్ కాలేజీని రేపు తమరొకమారు సర్‌ప్రైజ్ విజిట్ చేయండి. అక్కడ విద్యార్థులు ఎక్కడ కూర్చుని పరీక్షలు రాస్తున్నారో తమకు తెలుస్తుంది. అసలు మీరు ఈ జంబ్లింగ్ విధానం అన్నది లెక్చరర్స్‌కు పెట్టండి. ఈ పద్ధతి పెట్టడంద్వారా అప్పుడు విద్యార్థులు సంతోషిస్తారు. కనుక ఈ విధానంలో వున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా నిన్న ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి పరీక్షకు సంబంధించి సభ్యులు అనేక ప్రశ్నలు లేవనెత్తారు· గత సంవత్సరాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో జరుగుతున్న అవకతవకలను అరికట్టడానికి, పరీక్షలను సక్రమంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు చేపట్టింది· దానిలోని భాగంగానే ఈ ఎకడమిక్ ఇయర్‌లో పరీక్షలలో జంబ్లింగ్ సిస్టంను ప్రవేశపెట్టాము· 7 లక్షల 46 వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలను రాస్తున్నారు· 1139 సెంటర్స్‌ను గుర్తించడం జరిగింది· 37 వేల మంది ఇన్‌విజిలేటర్స్‌ను ఈ పరీక్షల నిర్వహణకొరకు నియమించడం జరిగింది· ప్రధానంగా హైదరాబాదు పట్టణంలో ఈ జంబ్లింగ్ సిస్టం ద్వారా విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ, స్కూల్స్‌లో ఫర్నిచర్ అదీ లేకపోవడంద్వారా కూడా వారు యిబ్బందులను ఎదుర్కొనడం వాస్తవం· కొందరు స్కూల్స్‌ను లొకేట్ చేయలేకపోవడం జరిగింది అంటున్నారు· కొన్నిచోట్ల లొకేట్ చేయలేకపోడం వాస్తవం· 6 సెంటర్స్‌లో సరైన ఫర్నిచర్ లేక అకామిడేషన్ లేక విద్యార్థులు నేలపైన కూర్చుని పరీక్షలు రాశారు· ఈ 6 స్కూల్స్‌కు ఈ రోజు అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేస్తున్నాను· గౌరవ సభ్యులు మాట్లాడుతూ సెంటర్స్‌ను లొకేట్ చేయడంలో కొంత సమయాన్ని కోల్పోయారు అన్నారు· హాల్ టికెట్స్ గూర్చి కూడా చెప్పారు· హాల్‌టికెట్స్ సరైన సమయంలో దాదాపుగా అందరికీ అందించడం జరిగింది· అయితే కంప్యూటర్ షెడ్యూల్‌లో అక్కడక్కడ తప్పులు దొర్లాయి· వాటిని రెక్టిఫై చేశాము· సెల్ఫ్ డిక్లరేషన్‌తో కూడా నిన్న కొందరితో పరీక్షలు రాయించడం జరిగింది· మాకు ఉన్న సమాచారం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అందరు విద్యార్థులు పరీక్షలు రాశారు· ఎవరూ పరీక్ష మిస్ అయినట్లు సమాచారంలేదు· ఒకవేళ ఏ సెంటర్లో అయినా విద్యార్థులు ఇన్‌స్టిట్యూషన్‌ను లొకేట్ చేయలేక పరీక్ష మిస్ అయినట్లయితే ప్రభుత్వం తప్పనిసరిగా వారికి రీఎగ్జాం కండక్ట్ చేస్తుంది· ప్రభుత్వం తీసుకున్న ఈ సంస్కరణలు పరీక్షలను సక్రమంగా జరిపేందుకు, విద్యార్థులలోని విద్యాప్రమాణాలను పెంచేందుకు మాత్రమే· ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి వాటిని లేకుండా చేయాలన్న సదుద్దేశ్యంతో మాత్రమే ఈ సంస్కరణ చేశాము· అలాగే నిన్నటి పరీక్షలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా నిన్నరాత్రి రెవ్యూ చేశాము· అన్ని జిల్లాల కలెక్టర్స్ నుంచి సమాచారం సేకరించాము· విద్యార్థులకు ఏమైనా యిబ్బందులు కలిగాయాని, ఎవరైనా పరీక్షలు రాలేకపోయారని కూడా అడిగాము· మాకు దాదాపు అందరూ పరీక్షలు రాశారని సమాచారం వచ్చింది· ప్రశ్నా పత్రాలు ఒకటి, రెండు విద్యార్థుల సంఖ్యకన్నా తక్కువగా వచ్చాయనీ, అలాంటిచోట్ల పరీక్షా నిర్వాహకులు జిరాక్స్ కాపీలు ఆయా విద్యార్థులకు అందించినట్లు తెలిసింది· గతంలో ముద్దు కృష్ణంనాయుడుగారి పీరియడ్‌లో కూడా పేపర్స్ విద్యార్థుల సంఖ్యతో ట్యాలీగాక, తక్కువగా వచ్చిన సంఘటనలు అనేకం వున్నాయి, ఈ ఆనవాయితీ అప్పుడే వుంది· మన వద్ద ప్రశ్నా పత్రాలు తక్కువ పడిన చోట్ల జిరాక్స్ కాపీలు సరఫరా చేయడం జరిగింది· తాండూరులో మాత్రమే 100 క్వశ్చన్ పేపర్స్ తక్కువ పడ్డాయి· అక్కడ కూడా ప్రశ్నాపత్రాలను జిరాక్స్ తీసి యివ్వడం జరిగింది· ఎవరూ కూడా సెంటర్స్‌ను లొకేట్ చేయలేక పరీక్షలకు మిస్ అయిన సంఘటనలు మాకు సమాచారం లేదు· ఒకవేళ అలా వున్నారన్న సమాచారం వుంటే, స్పెసిఫిక్‌గా సమాచారం వుంటే దానిని మాకు తెలిపినట్లయితే అలాంటి వారికోసం ప్రభుత్వం రీఎగ్జాం కండక్ట్ చేస్తుందని తెలియజేస్తున్నాను·

ఇక నిన్న బోర్డులో జరిగిన సంఘటనను గూర్చి బేగంబజారు పోలీసు స్టేషన్‌లో కంప్లైంటు చేయడం, కేసు రిజిష్టరు చేయడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సుబ్బారావుగారిని ఆఫీసరుగాచేసి ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే తప్పనిసరిగా చర్యతీసుకుంటాము. ఉద్యోగస్తులు చేస్తున్న సమ్మెను విరమింప చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు నిన్న ఉదయం, మధ్యాహ్నం కూడా ఉద్యోగులతో సమ్మె విరమణ గురించి చర్చలు జరిపారు. విరమింప చేయడానికి ప్రయత్నాలు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా కొనసాగింపబడడానికి మేము తగు ప్రయత్నాలు చేస్తున్నాము. అందులో సఫలీకృతులము అవుతామని మనవి చేస్తున్నాను. ప్రజలందరూ ఆతృతపడేలా, ఆందోళన చెందే విధంగా గౌరవ సభ్యులు ప్రయత్నాలు చేయవద్దని తెలియజేస్తున్నాను. ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హాల్‌టికెట్స్ యిచ్చినా....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడంగారూ, తప్పులు జరిగినట్లుగా మంత్రిగారు ఒప్పుకున్నారు. ఒకటో రెండో సెంటర్స్‌లో పరీక్షల ప్రశ్నాపత్రాలు తక్కువ వున్నాయని కూడా వారన్నారు. తాండూరులో 100 తక్కువ వున్నాయని మంత్రిగారు స్వయనా ఒప్పుకున్నారు.

నిన్న బోర్డులో ఎంప్లాయీస్, జాయింట్ సెక్రటరీ ఒకరిపై ఒకరు పరస్పరం కొట్టుకున్నట్లుగా బేగంబజారు పోలీసు స్టేషన్‌లో కంప్లైంటు చేసుకున్నారు. ఇక్కడ ఈ పరీక్షల హాల్‌టికెట్స్ యివ్వడంలో కూడా కంప్యూటర్‌లో పేరు ఒకటి, ఫొటో ఒకటి లాంటి అవకతవకలు జరిగాయి. వాటిపైన సుబ్రహ్మణ్యం కమిటీ వేశారని వారు చెప్పారు. నేను అడిగేది రాష్ట్రంలోని సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేయండి. ఆయన ఎంక్వయిరీ చేసిన తరువాత వచ్చిన రిపోర్టును అసెంబ్లీలో టేబుల్‌మీద పెట్టండి. అసలు ఈ అవకతవకలు జరగడానికి టి.డి.పి. ముఖ్యమంత్రిగారిదే పూర్తి బాధ్యత. వారు

11.20 ఉ. తప్పనిసరిగా నైతిక బాధ్యత వహించాలి. మంత్రిగారూ, దీనికి మీరు నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఎంక్వయిరీ వేయించండి, తప్పో, ఒప్పో తేలిపోతుంది.

శ్రీ కడియం శ్రీహరి:- ప్రభుత్వానికి తన బాధ్యత బాగా తెలుసు. ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించడానికి అన్ని చర్యలూ తీసుకొంటుంది. ఏ ఒక్క విద్యార్థి కూడా నిన్న పరీక్ష వ్రాయకుండా తిరిగి వెళ్ళలేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మెదక్ జిల్లా జిన్నారంలో అయిదుగురికి హాల్‌టికెట్ ఇవ్వలేదు.

శ్రీ కడియం శ్రీహరి:- హాల్ టికెట్స్ ఇవ్వకపోవడం వేరు. అటెండెన్స్ తగ్గినా హాల్ టికెట్స్ ఇవ్వరు. హాల్‌టికెట్స్ ఇవ్వకపోవడం వెనుక చాలా కారణాలు ఉంటాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హాల్‌టికెట్స్ ఇచ్చినా అందులో నంబర్‌లేదు.

శ్రీ కడియం శ్రీహరి:- అటువంటి స్పెసిఫిక్ ఇన్సిడెంట్ ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి, రీఎగ్జామ్ కండక్ట్ చేస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది విద్యార్థులు ఇంటర్మీడియేట్ పరీక్షలు వ్రాశారు. ఏ ఒక్క విద్యార్థి కూడా జంబ్లింగ్ విధానం వలన పరీక్ష వ్రాయలేదనడం సరికాదు. తప్పులు జరిగాయి, అవకతవకలు జరిగాయి అనేదాంట్లో ఆధారం లేదు. మీవద్ద స్పెసిఫిక్ ఇన్సిడెంట్ ఉంటే ఇవ్వండి. జనార్ధన్‌రెడ్డిగారు అడిగినట్లు సుబ్బారావు ఎంక్వయిరీ రిపోర్ట్‌ను అసెంబ్లీ అయ్యేలోగా తెప్పించుకొని చర్య తీసుకుంటాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- మేడమ్ స్పీకర్, దయచేసి వినండి. ఇది అతి దారుణమైన సంఘటన. వరంగల్ జిల్లాలో గీసుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని వంచనగిరి గ్రామంలో జరిగిన సంఘటన. బత్తుల సుధాకర్ అనే కాంగ్రెస్ కార్యకర్తను తెలుగుదేశం కార్యకర్తలు కొల్లి ప్రతాపరెడ్డి, కొండ వెంకన్న, శాయంపేట నివాసి శారిరెడ్డి, కోటయ్యలు 29వ తేదీ రాత్రి దాదాపు 11.00 గంటల ప్రాంతంలో అతనిని బయటకు పిలిపించి అతనిని కొట్టుకుంటూ తీసుకుపోవటం జరిగింది. మరుసటి రోజు చూస్తే అతను గ్రామానికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చొప్ప వాములో చనిపోయి పడి ఉన్నాడు. అతనిని ఆ వాములో పడవేసి కాల్చివేయటం జరిగింది; సజీవ దహనం చేయడం జరిగింది. ఇది దారుణమైన సంఘటన. కొట్టుకుంటూ తీసుకుపోయి చంపిన సంఘటన వరంగల్ జిల్లాలో ఇంతకు ముందు జరగలేదు. మర్డర్‌చేసి దహనం చేసిన తరువాత ఈ సంఘటన విషయం అతనియొక్క అన్న లక్ష్మీనారాయణకు సాయంత్రం తెల్పటం జరిగింది. ఇతను ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. అతనికి తెలిసిన తరువాత పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇస్తే ఆ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ దరఖాస్తు తీసుకోవడానికి నిరాకరించాడు. ఆ తరువాత మా కార్యకర్తలు పోయి అక్కడ ధర్నా చేసి అలజడులు సృష్టించిన తరువాత సబ్‌ఇన్‌స్పెక్టర్ కేసు తీసుకోవడం జరిగింది. 30వ తేది సాయంత్రం వరకు ఎం.జి.ఎమ్. హాస్పటల్‌లో పోస్ట్‌మార్టం చేయడం జరిగింది. పోస్ట్‌మార్టం అయిన తరువాత శవాన్ని తిరిగి ఇవ్వమంటే ఇది సుధాకర్ శవం కాదు, ఇది ఐడెంటిఫై కాలేదని అన్నారు. ఐడెంటిఫికేషన్ లేకుండా చేసి కేసును తారుమారు చేయాలనే ఆలోచనతో, పోలీసువాళ్ల ప్రోద్బలంతో, తెలుగుదేశం నాయకుల ప్రోద్బలంతో శవాన్ని ఇవ్వడానికి నిరాకరించటం జరిగింది. మా స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు పోయి శవాన్ని అప్పగించకపోతే ధర్నా చేస్తామని గడబిడ చేసిన తరువాత, ధర్నాకు కూర్చున్న తరువాత శవాన్ని హెండోవర్ చేయటం జరిగింది. ఈ ఎక్యూజ్డ్ శారిరెడ్డి, మిగతా ఎక్యూజ్డ్ పర్సన్స్ స్థానిక శాసనసభ్యుడు దయాకరరావుగారి అనుచరులు, వారి వెంటే

తిరుగుతున్న కార్యకర్తలు. ఈ శారిరెడ్డి అనే వ్యక్తి నాలుగు నెలల క్రితం [illegible] మర్డర్ కేసులో ఎక్యూజ్డ్ స్థానిక శాసనసభ్యుల ఒత్తిడితో, ప్రోద్బలంతో [illegible] అతనిని అరెస్టు చేయడం జరగలేదు. శాసనసభ్యుడు దయాకరరావు జిల్లా తె[illegible]పార్టీ అధ్యక్షులు. ఈ కేసును తారుమారు చేయాలనే ఉద్దేశ్యంతో పోలీసులమీద ఒత్తి[illegible] పంపిస్తున్నాను, దయచేసి చూడండి ఇప్పటివరకు కాంగ్రెసు కార్యకర్తలు [illegible]టిని హత్య చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం హత్యలను ప్రోత్సహిస్తోంది ఈ కే[illegible] తారుమారు చేయాలనే ఉద్దేశ్యంతో ఒత్తిడి చేయడం జరుగుతోంది. పోలీసు[illegible] అరెస్టు చేయటంలేదు. అక్కడ పనిచేసిన ఆరుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లను [illegible]లు ట్రాన్స్‌ఫర్ చేయించారు ......

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:- అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. ఒక సభ్యుడి పేరు మెన్షన్ చేసేముందు నోటీసు ఇవ్వాలి. మీరు ఈ విధంగా చేయకూడదు

శ్రీ డి ఎస్. రెడ్యానాయక్:- అక్కడ ఉన్నవారిని భయభ్రాంతులను చేస్తున్నారు. హోంమంత్రిగారికి మనవిచేస్తున్నాను, పూర్తిగా పోలీసువారు వైఫల్యం చెందారు, అధికార పక్షంవైపు వారు వహిస్తున్నారు, వారి ఏజంట్స్‌గా పనిచేస్తున్నారు, ధర్మాన్ని మరచిపోయారు. నేరస్థులను అరెస్టు చేసి న్యాయం చేయాలి, అందుకు తగిన ఆదేశాలు ఇవ్వమని హోంమంత్రిగారిని కోరుతున్నాను. దయాకరరావు పోలీసులమీద ఒత్తిడి తీసుకువచ్చి చర్య తీసుకోకుండా చేస్తున్నారు. కనుక హోంమంత్రిగారు వెంటనే స్పందించి నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా,........

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:- హోంమినిష్టర్‌గారిని చెప్పమనండి మేడమ్.

ఛైర్‌పర్సన్:- నాగేందర్, మీరు కూర్చోండి. మీరు నోటీసు ఇవ్వకుండా సభ్యుల పేరు మెన్షన్ చేస్తే అంతే ఉంటుంది. నోటీసు ఇవ్వకుండా సభ్యులపేర్లు మెన్షన్ చేస్తే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు:- చనిపోయిన సుధాకర్ అనే వ్యక్తి నాకు 15 సంవత్సరాల నుండి అతి దగ్గర కార్యకర్త, ఆయన తెలుగుదేశం కార్యకర్త. ఇప్పటివరకు చనిపోయింది తెలుగుదేశం కార్యకర్తలే. ఇట్లాగే అలవాటు, ఈ మధ్య రెండు, మూడు రోజులు వీరే

అతనికి త్రాగించి గ్రామంలో బొల్లిపెట్టి ప్రయత్నం చేశారు. ఆయనగాని, ఆయన కుటుంబమునకు సంబంధించినంత వరకు గాని వారు మొదటనుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే. నాకు మొన్న పార్లమెంట్ ఎన్నికలప్పుడు కూడా... ...

(ఈ దశలో శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ నుండి అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు:- నువ్వు నాపేరు చెప్పావు కాబట్టి చెబుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- నేను వాస్తవం చెప్పాను.

శ్రీ ఇ. దయాకరరావు:- నేలాగా దందాలు చేసే అలవాటు నాకు లేదు. నేను దందాలు చేసేవాణ్ణికాదు, మర్డర్స్ చేసే మనిషిని కాదు, నీ బ్రతుకు నాకు తెలుసు. ఈ మర్డర్ కేసు మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేశారంటూ వారికి కావలసిన తగాదాలు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ వారు శవ రాజకీయాలు చేస్తున్నారు. ఆయన చనిపోయిన కుటుంబంవద్దకు పోయి కాంగ్రెస్‌పార్టీ అని చెప్పి వారే ఊరేగింపు చేస్తే గ్రామ ప్రజలు దగ్గరకే రానీయలేదు.......

(అంతరాయం)

11.30 ఉ. వాస్తవంగా అతను తెలుగుదేశం కార్యకర్తనే. కాంగ్రెస్‌వారు అతనిని కాంగ్రెస్ కార్యకర్తగా చెబుతున్నారు. బాగా తాగి కొట్టుకున్నారు. కొట్టుకున్న స్థితిలో చనిపోయాడు. కాంగ్రెస్ పార్టీ వారు అతనిని కాంగ్రెస్ కార్యకర్తగా సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- దీనిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయించమనండి.

శ్రీ ఇ. దయాకర్‌రావు:- దీనిమీద హోం మినిస్టర్‌గారిని కోరేది ఒకటే. ఎవరు చంపినా వారిమీద కఠిన చర్య తీసుకోండి.

(అంతరాయం)

వారే మర్డర్ చేశారు. గతంలో కూడా ఐదు మర్డర్లు చేశారు. నలుగురు సర్పంచులను చంపారు. దానిమీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. హోం మినిస్టర్‌గారు కూడా స్పందించలేదు.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– మీరే రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు.

శ్రీ ఇ. దాయకర్‌రావు:– రాజకీయాలు మీరే చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :– ఒకసారి మైక్‌కు ఇవ్వండి మేడమ్.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– మేడమ్, గౌరవసభ్యులు రెడ్యానాయక్‌గారు ఏ అంశాన్ని లేవనెత్తారో ఆ మర్డర్ కేసుల గురించి డైరెక్ట్ ఎవిడెన్స్ లేకపోయినప్పటికీ ఎవరైతే అనుమానితులున్నారో వారిని పికప్ చేయడం జరిగింది. నిందితులను ఐడెంటిఫై చేసి తప్పకుండా తగు చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మేడమ్, రెడ్యానాయక్ గారు చెప్పారు. దయాకర్‌రావుగారు చెప్పారు. డైరెక్ట్ ఎవిడెన్స్ లేకపోయినప్పటికీ అనుమానితులను పికప్ చేశాము. వారు ఎవరైనప్పటికీ చర్య తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేడమ్, ఒకసారి మైక్‌కు ఇవ్వండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మేడమ్, ప్లీజ్, దయచేసి వినండి.

ఛైర్‌పర్సన్:– కోదండరెడ్డిగారూ, దయచేసి వినండి. మీరు సజెస్ట్ చేద్దురుగాని.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మేడమ్, మమ్మల్ని మాట్లాడనివ్వండి. ఒకసారి అవకాశ మివ్వండి.

ఛైర్‌పర్సన్:– సభ్యులు ఏదో మాట్లాడుతున్నారు. నోటీసు ఇవ్వకుండా ఇతర సభ్యుల పేరు మెన్షన్ చేస్తే తప్పకుండా ఆ సభ్యులు కూడా మాట్లాడడం జరుగుతుంది. జీరో అవర్‌లో ఎంతవరకు పరిమితి ఉందో అంతవరకే మాట్లాడాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మేడమ్, మా పార్టీ పక్షాన శ్రీ రెడ్యానాయక్ గారు మాట్లాడుతున్నారు. దయాకర్‌రావుగారి పేరు ప్రస్తావించారు. కాని దాని మీద దయాకర్ రావుగారు స్పందించకుండా హోం మినిస్టర్‌గారు జవాబు చెప్పాలి. హోమ్ మినిస్టర్‌గారు వివరాలు చెప్పిన తరువాత దయాకర్‌రావుగారు తమ సంజాయిషీ చెప్పితే మాకు అభ్యంతరం లేదు. శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాలకు ప్రభుత్వం జవాబు చెప్పాలి కాని ఇక్కడ రాజకీయాలు చేయడం సమంజసంకాదు. అక్కడ జరిగింది ఒక హత్య. ఆ హత్య విషయంలో

ప్రభుత్వం ఏవిధమైన చర్య తీసుకోబోతోంది, ఆ హత్య ఎందుకు జరిగింది, ఎవరు చేశారు అనేసమాచారం ప్రభుత్వం వద్ద ఉంటుంది కాని గౌరవ శాసనసభ్యుని వద్ద సమాచారం ఉండదు· మీరు ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి· నిన్న కూడా మేము కర్నూలులో జరిగిన సంఘటన గురించి ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రిగారు హఠాత్తుగా మాట్లాడారు· ఇటువంటి ప్రొసీజర్ ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడయినా ఉందా?

(అంతరాయం)

చైర్‌పర్సన్:– కోదండరెడ్డిగారూ, ప్లీజ్· కూర్చోండి· దయచేసి వినండి మీరు చెప్పిందే వినాలని కోరడం మంచి పద్ధతికాదు· నేను ముందే స్పెసిఫిక్‌గా చెప్పాను· గౌరవ సభ్యులు జీరో అవర్‌లో సబ్జెక్టు గురించే మాట్లాడాలి తప్ప సభ్యుని పేరు మెన న్ చేయకూడదు అలా సభ్యుని పేరు మెన న్ చేయాలనుకుంటే తప్పకుండా నోటీసు ఇవ్వాలి· అలా నోటీసు ఇవ్వకుండా సభ్యుని పేరు మెన్ న్ చేస్తే ఆ సభ్యునికి ఆవేదన ఉంటుంది· అటువంటి సందర్భంలో ఆ సభ్యుడు కూడా మాట్లాడతారు· మీరు ఛైర్‌పైన అభియోగం చేయడం మంచిది కాదు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– మేడమ్, గౌరవ సభ్యులు శ్రీ రెడ్యానాయక్‌గారు తన పేరును ప్రస్తావించినందుకు మరో గౌరవ సభ్యులు శ్రీ దయాకర్‌రావు గారు స్పందించారు· ఇరువురు సభ్యులు కూడా చనిపోయిన వ్యక్తి మా కార్యకర్త అంటే మా కార్యకర్త అని ఆరోపించుకుంటున్నారు· దయాకర్‌రావుగారు ఆ వ్యక్తి 15 సంవత్సరాల నుండి తమ పార్టీ కార్యకర్తగా ఉన్నాడని చెప్పారు· అతను ఏ పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ చనిపోయింది మాత్రం వాస్తవం· ఈ విషయంలో అనుమానితులైన వారినందరినీ పికప్ చేస్తున్నాము· నిందితులు ఎవరైనప్పటికీ వారిని క మించే ప్రసక్తిలేదు· దానిపైన తప్పకుండా చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను·

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:– నేను ఎవరినీ ఎలౌ చేయడంలేదు· సుబ్బరాజుగారూ మీరు మాట్లాడండి·

శ్రీ కె· సుబ్బరాజు:– మేడమ్, ఇది సహకార శాఖకు సంబంధించిన అంశం·····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మేడమ్, సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీ చేయించమనండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– మేడమ్, నేను ఇంతకుముందే చెప్పాను· డైరెక్టు ఎవిడెన్స్ లేకపోయినా అనుమానితులందరినీ పికప్ చేశాము· వారు ఏ పార్టీ వారైనప్పటికీ ఊరుకోము వారిమీద కఠిన చర్య తీసుకుంటాము· ఇంతకంటే కాన్ఫిడెన్స్ ఏమి ఇవ్వాలి? అతను మా కార్యకర్త, మా కార్యకర్త అని పరస్పరం చెబుతున్నారు· వారు ఎవరైనప్పటికీ క్షమించేదిలేదు·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేడమ్, లోకల్ పోలీసులు కేసు విషయంలో సహకరించడం లేదు.

(అంతరాయం)

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు నుండి నిరవధిక నిరాహార దీక్షకు దిగినటువంటి వేతన కార్యదర్శులకు సంబంధించిన అంశం. రాష్ట్ర వ్యాప్తంగా 1973లో హాఫ్-ఎ-మిలియన్ ప్రోగ్రాం క్రింద ఆరు వేల మంది వేతన కార్యదర్శులు నియమించబడ్డారు. వీరిలో ఇప్పటికి 3500 మంది పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3500 మందికి.....

(అంతరాయం)

శ్రీ వంకా సత్యనారాయణ:– మేడమ్, పోనీ సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయించమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేడమ్, సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ జరిపించాలి.

ఛైర్‌పర్సన్:– నేను సుబ్బరాజుగారిని మాట్లాడమన్నాను. దీనిపై మీరు ఇంకా డిటెయిల్డ్ ఇన్‌ఫర్మేషన్ కావాలనుకుంటే You come in another form.

శ్రీ కె. సుబ్బరాజు:– మేడమ్, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ 3500 మంది వేతన కార్యదర్శులు ఈ రోజు నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. వారు తమ న్యాయమైన.........

(అంతరాయం)

సమస్యల పరిష్కారం కోసం 1981 నుండి 1991 వరకు దాదాపు 400 రోజులపాటు....

(అంతరాయం)

11.40 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేయమని చెప్పండి మేడమ్.

ఛైర్‌పర్సన్:– హోం మినిష్టర్‌గారూ, సి బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మేడమ్, అనుమానితులనందరినీ పికప్ చేయడం జరిగింది. లోకల్ పోలీసులు కూడా ఈ విషయంపై పని చేస్తున్నారు. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- హౌస్ ఆర్డర్‌లో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- మీరు యింత రిజిడ్‌గా వుంటే ఎలా మేడమ్ ఇది మంచి పద్ధతి కాదమ్మా.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాతరఫున ఒక మాట అడుగాలనుకుంటున్నాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- లోకల్ పోలీసులు చర్యలు తీసుకోవడంలేదు మేడమ్.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- మీరు కేవలం తెలుగుదేశం వాళ్ళకు, కాంగ్రెస్ పార్టీ వాళ్ళకు మాత్రమే అవకాశం యిస్తున్నారు. మాకు యివ్వనవసరం లేదా? ఇది చాలా అన్యాయం, మాట్లాడడానికి మాకు హక్కు లేదా? వారికి ఏవిధంగా పర్మిషన్ యిస్తున్నారు? సమావేశాలు మొదలైనప్పటి నుంచీ చూస్తున్నాం, గంట, గంటన్నరవరకు వారికి మాట్లాడడానికి అవకాశం యిస్తున్నారు. మా నియోజకవర్గంలోని సమస్యలను చెప్పుకోనవసరం లేదా? తెలుగుదేశం వాళ్ళకోసం, లేకపోతే కాంగ్రెస్ వాళ్ళకోసం మేము యిక్కడ కూర్చున్నామనుకుంటున్నారా? మేము ప్రజాప్రతినిధులం కామా మేడమ్? మాకు కూడా మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సుధాకర్ అనే ఒక కాంగ్రెస్ కార్యకర్తను యింట్లో నుంచి బయటకు తీసుకెళ్ళి దారుణంగా కాల్చి చంపారు. ఆ విషయంపై దయాకర్‌రావుగారు కూడా చెప్పడం జరిగింది. మా యిద్దరి విషయాలు కాంట్రోవర్షియల్‌గా వున్నాయి కాబట్టి కొంచెం వినండి మేడం. ఈ కేసును సి.బి.సి.ఐ.డి. కి అప్పజెప్పండి.

ఛైర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు బాధ్యతగల ఒక పార్టీకి ఫ్లోర్ లీడర్‌గా వుండి ఈ విధంగా మాట్లాడడం మంచిదికాదు, మీరు ఫ్లోర్ లీడర్, రూల్సును పాటించకపోతే ఎలా? నోటీసు యివ్వకుండా సభ్యుల పేర్లను ఏవిధంగా మెన్షన్ చేస్తారండీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-హోం మినిష్టర్‌గారు కొంతమందిని పికప్ చేశామని చెబుతున్నారు, ఈ విషయంలో న్యాయం జరగాలి, లోకల్ పోలీసులమీద నమ్మకంలేదు. జుడీషియల్ ఎంక్వైరీ వేయండి, ఎందుకు వెనక్కు పోతున్నారు, ధైర్యం లేదా?

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్‌రావు:– వంచనగిరి, శాయంపేట గ్రామాల్లో రెండు సంవత్సరాల నుంచి ఆరు హత్యలు జరిగాయి కొమరయ్య (సర్పంచు) చంపబడ్డారు. గతంలో వెంకటయ్య (సర్పంచు) ఈయన కూడా చంపబడ్డాడు ఆయన తమ్ముడు కూడా చంపబడ్డారు, అదేవిదంగా మాగ్రామ బి.సి.సెల్ అధ్యక్షుడు చంపబడ్డాడు అయిదు మర్డర్లు అయ్యాయి. కొండ మురళి చేయించినట్లు పోలీసు స్టేషన్‌లో రికార్డు అయింది. కోర్టులో కేసులు నడుస్తున్నాయి. వాళ్ళ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అయిదుగురిని చంపాడు. ఈరోజు ఆయనకు ప్రమోషన్ యిచ్చారు. సుధాకర్ అనే కాంగ్రెస్ కార్యకర్త మా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని చంపాడు. మేము ఒక్కటే కోరుతున్నాము. ఈ కేసులన్నింటి మీద జుడీషియల్ ఎంక్వైరీగారి లేకపోతే సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేయండి. ఏదయినా ఫరవాలేదు. అన్ని మర్డర్లమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేయాలని హోంమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అన్ని కేసులమీద జుడీషియల్ ఎంక్వైరీ వేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– జనార్ధన్‌రెడ్డిగారు ప్రతిసారీ దమ్ము, ధైర్యం అని అంటున్నారు. వీధుల్లో, బజారుల్లో రౌడీలు ఈ విధంగానే కొట్లాడుకొంటారు. బాధ్యతగల ఫ్లోర్ లీడర్ ఈ విధంగా మాట్లాడితే గౌరవం వుండదని మనవి చేస్తున్నాను. సభ్యులు చెప్పినటువంటి గ్రామంలో గత సంవత్సరం నుంచి మూడు, నాలుగు మర్డర్లు అయ్యాయని చెబుతున్నారు. యిద్దరు సభ్యులు కూడా సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేయమని కోరుతున్నారు కాబట్టి, సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఉదయం నుంచే దాదాపు 3500 మంది సహకార సంఘాలలో పనిచేసే వేతనకార్యదర్శులు గత్యంతరంలేని పరిస్థితుల్లో, నిరవధిక నిరాహారదీక్షకు పూనుకున్నారు. 1973లో 'హాఫ్ ఎ మిలియన్ జాబ్స్' ప్రోగ్రాము క్రింద ఆరువేల మందిని నియమించారు. రాష్ట్రంలో వున్నటువంటి అనేక డిపార్టుమెంట్లలో పని చేస్తున్న వారిని సర్వీసుల్లోకి ఎబ్జార్బ్ చేస్తున్నారు. కాని సహకార శాఖలో పనిచేస్తున్నవారికి సరైన పే స్కేల్స్‌గాని, యితర సర్వీసు రూల్స్‌గాని లేక ఆందోళన చెందుతున్న పరిస్థితి వుంది. 1981 నుంచి యిప్పటివరకు అనేక సందర్భాలలో దాదాపు నాలుగువందల రోజులపాటు నిరవధిక నిరాహారదీక్షలు, సమ్మెలు చేసినటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కొన్ని హామీలు యిచ్చింది. అయితే యిచ్చిన హామీలు అమలు కాలేదు. హైకోర్టు యిచ్చినటువంటి డైరెక్షన్స్ కూడా అమలు కాలేదు. ఇంటర్మీడియేట్ పాసైవుండి, అలాగే కోఆపరేటివ్ ట్రెయినింగ్ పాసైన వేతన కార్యదర్శులనందరినీ డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ సంస్థలో ఫిఫ్త్ కేడర్‌గా నియమించాలని కోరుతున్నారు. అది చాలా న్యాయసమ్మతమయినది. వారి కోర్కెను తీర్చవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ శాఖలో పనిచేసే కొంతమంది ఉద్యోగులకు కనీస వేతనాలు కూడా లేని పరిస్థితి వుంది. ఈ సమస్యకు సంబంధించి వేతన కార్యదర్శులు 16.3.98 నుంచి ఆందోళనకు పూనుకున్నారు.

గౌరవ మంత్రివర్యులు సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పారు. దానితో వారు సమ్మెను విరమించారు. ప్రభుత్వం వారితో చర్చలు జరపాలి. గత్యంతరంలేని పరిస్థితుల్లో, దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా వున్నటువంటి వారి సమస్యలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారు. ఆరవ తారీఖున సమావేశం వుందని చెప్పారు. ఏది ఏమయినప్పటికీ, గౌరవ మంత్రివర్యులు జోక్యం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నటువంటి వేలన కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి, వారికి తగిన న్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

డా. మెట్ల సత్యనారాయణరావు:- గౌరవసభ్యులు సుబ్బరాజుగారు వేతన కార్యదర్శుల విషయం గురించి చెప్పారు. ఈ విషయంలో ఆఫ్‌కాబ్ కమిటీని వేయడం, వారు ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించడం జరిగింది, దానిమీద గవర్నమెంట్ ఒక కేబినెట్ సబ్ కమిటీని వేసి వాళ్ళ సమస్యలను పరిష్కరించడంకోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిన్నటి రోజున పెయిడ్ సెక్రటరీస్‌ను పిలిచి మీటింగ్ ఏర్పాటు చేయడానికి అన్ని కార్యకలాపాలను పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. రేపు ఆరవ తారీఖున మీటింగ్ పెట్టి, మరికొన్ని విషయాలను తెలుసుకొని సాధ్యమయినంతవరకు వారి సమస్యను పరిష్కరించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు):- అధ్యక్షా, మీద్వారా సోషల్ వెల్ఫేర్ మినిష్టర్‌గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకరాదలిచాను. 1985వ సంవత్సరంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఒక యింజినీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 900 మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఎస్.సి. కార్పొరేషన్ యింజినీరింగ్ విభాగాన్ని తీసేసి దాన్ని సంబంధిత డిపార్టుమెంట్‌లో కలపాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న సందర్భంలో జిల్లాలనుంచి చాలామంది యింజినీర్లు కలవడం జరిగింది. ఆ విభాగాన్ని తీసేస్తే, ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్నటువంటి సేద్యపు బావులుగాని, లిఫ్ట్ యిరిగేషన్‌గాని, ఎస్.సి. హాస్టళ్ళ నిర్వహణగాని కుంటుపడే అవకాశం వుంది. 1985లో, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశ్యంతో జి.ఓ. నెం. 200 ద్వారా, ఎస్.సి. కార్పొరేషన్‌లో ఈ యింజినీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 12 సంవత్సరాల కాలంలో ఈ కార్పొరేషన్ యింజినీర్లు అయిదు వందల కోట్లకు పైగా విలువైన యింజినీరింగ్ పనులను చేశారు. ఈ విభాగం ఏర్పాటు అయిన తర్వాత సేద్యపు బావులుగాని, లిఫ్ట్ యిరిగేషన్‌గాని త్వరితగతిన పూర్తి అవడానికి అవకాశం ఏర్పడింది. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు కూడా ఈ ఎస్.సి. కార్పొరేషన్ విభాగం ద్వారా అమలు అవుతున్నాయి. దీన్ని తీసేస్తే, ఎస్.సి. కార్పొరేషన్‌కు చెందిన అభివృద్ధి
11.50 ఉ. కార్యక్రమాలు కుంటుపడే అవకాశం వుంది. గతంలో మాకు ఇతర డిపార్టు మెంటుల్లో ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని సక్రమంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగడంలేదనే ఉద్దేశ్యంతో కావాలని ఇంజనీరింగు విభాగాన్ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వం ఈ ఇంజనీరింగు వింగ్‌ను ఎత్తివేయాలనే ఆలోచన చేస్తున్నది. దీనిలో ఉద్యోగస్తులే కాక, చాలామంది దళితులు కూడా పనిచేసుకుంటూ బ్రతుకుతున్నారు.

అందుకని ప్రభుత్వం ఆలోచించి ఇంజనీరింగు వింగును యథాతథంగా ఉంచి, ఈ కార్పొరేషన్‌ద్వారా గ్రామీణ ప్రాంతాలలో దళితులకు పని కల్పించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యే విధంగా స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను. చాలామంది ఇంజనీర్లు హైదరాబాదులో ఉంటున్నారు. అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. ఇంజనీరింగు విభాగాన్ని యథాతథంగా ఉంచాలని సోషల్‌వెల్ఫేర్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాన్ని ప్రస్తుతం ఉన్న ఇంజనీరింగు వింగును రద్దు చేసే ప్రతిపాదన ఏమీ లేదు. దానిని రీఆర్గనైజ్ చేయాలనే ఆలోచన ఉంది. దాని గురించి కూడా ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ఈ విషయం మన హోమ్ శాఖామాత్యులకు సంబంధించినది. పేపర్‌లో "కీచకీయం అరాచకీయరాజ్యం" అనే శీర్షిక వచ్చింది. పాత పట్టణంలో జహనుమ, శాస్త్రిపురం, వట్టేపల్లి, అన్సారీరోడ్, ముస్తఫానగర్, నవాబ్ సాహెబ్‌కుంట అనే ప్రాంతాలలో ఒక కుటుంబానికి చెందిన తండ్రి, ఆయనకు కలిగిన 6 కొడుకులు ఒక ముఠాగా తయారై రౌడీయిజమ్ చేస్తూ, ఈ ప్రభుత్వ యంత్రాంగం లేదనే రీతిలో పారలల్‌గా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. వారు చేసే అరాచకాలను ప్రజానీకం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకూడదు. వారు చేసే అరాచకాలను చదవి వినిపించమంటారా? ఎవరైనా ఇళ్లు కట్టుకున్నా, అమ్ముకున్నా కాని, ఈ అరాచకశక్తులకు డబ్బులు ఇవ్వాలి. వారు డబ్బులు ఇవ్వకపోతే వారిని కొట్టడం, హింసించడం చేస్తున్నారు. భార్యాభర్తలు,అన్నాచెల్లెళ్లు అటువైపుగా వెళుతుంటే వారిమీద దౌర్జన్యంచేసి, అమ్మాయిలను తీసుకువెళ్లి ప్రయివేటు బిల్డింగులో నానా హింసలుపెట్టి అనుభవిస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రౌడీషీటర్ల గ్యాంగుకు ఒక ఎమ్.ఎల్.ఎ. సహకారం కూడా ఉందని పేపర్లో వచ్చింది. ఈ రౌడీషీటర్ల వెనుక ఉన్న ఎమ్.ఎల్.ఏ., వారికి సానుభూతి పరుడుగా ఉన్నట్లు మీకు తెలుసా? ఒకవేళ తెలిసినా తెలవనట్లు ఉన్నారా? లేక తెలిసి కూడా ఏమి చేయలేని స్థితిలో ఉన్నారా? పోని ఈ రోజు చెప్పిన తరువాత ఆ రౌడీ ముఠాను అరెస్టుచేసి అక్కడ ఉన్న ప్రజానీకానికి మేలు చేసే పరిస్థితి ప్రభుత్వానికి ఉన్నదా అని హోమ్‌మంత్రిగారిని అడుగుతున్నాను. మధ్యవయస్కులైన స్త్రీలను కూడా తీసుకువెళ్లి అనుభవించిన సంఘటనలున్నాయి. అటువంటి అనాచారమైన అన్యాయం జరుగుతుంటే మన ప్రభుత్వం ఏమీ తెలవనట్లు, పోలీసులు ఏమీ పట్టనట్లు ఉంటే ప్రజలు ఎలా జీవించాలి? ఎలా బ్రతకగలరు? కేవలం ఒకే ఇంటికి చెందిన తండ్రి, కొడుకులు కలిసి ఇలా చేస్తూ ఉంటే ప్రభుత్వం తెలవనట్లుగా ఉంది. దయచేసి ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి 24 గంటలలోపల ఆ గ్యాంగును, ఆ ముఠా వెనుక ఉన్న ఎమ్.ఎల్.ఎ.ను బహిరగతం చేసి వారిమీద సరైన యాక్షన్ తీసుకుని, ప్రజలకు మేలు జరిగేటట్లు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు రామస్వామిగారు అక్కడ కొంతమంది గొడవలు చేస్తున్నారని, ఆ ముఠాను ప్రభుత్వం, పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని చెప్పారు. ఆ విషయంలో అన్ని చర్యలు తీసుకుంటాము. మద్దతు ఉన్న ఎమ్.ఎల్.ఎ.మీద చర్య తీసుకోకుండా ఊరుకోము. గతంలో ఓల్డు సిటీలో ఉన్న ఎమ్.ఎల్.ఎ.లు, ఇటువంటి సందర్భాలలో సహకరించినపుడు వారిమీద చర్య తీసుకున్నాము. వారిని జైలులో పెట్టాము. శాంతిభద్రతలను కాపాడటంకోసం అటువంటి ముఠాకు మద్దతు ఇచ్చిన ఎమ్.ఎల్.ఎ.ని వదిలి పెట్టము. వారిమీద చర్య తీసుకుంటాము.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:— మేడమ్ స్పీకర్, ఈ విషయం ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు మినిస్టరుగారికి సంబంధించినది. మన రాష్ట్రంలో 8 జిల్లాలలో ఉర్దూను సెకండ్ లాంగ్వేజీగా ఎంకరేజ్ చేస్తున్నారని చెబుతున్నారు. ఉర్దూ స్మాల్ అండ్ మీడియమ్ న్యూస్‌పేపర్సుకు అడ్వర్‌టైజ్‌మెంట్సు సరిగా ఇవ్వడంలేదు. తెలుగు, హిందీ, మరాఠీ, ఇంగ్లీషు పేపర్సుకు కూడా ఇస్తున్నారు కాని ఉర్దూపేపర్సుకు ఎందుకు ఇవ్వడంలేదు? ఉర్దూను అందరూ చదవాలంటే వాటిని ఎంకరేజ్ చేయాలి. ఉర్దూ పేపర్సను బాగా డెవలప్ చేయాలి. మన రాష్ట్రంలో ఉర్దూ డెయిలీ పేపర్లు ఎన్నో సంవత్సరాల నుంచి సాలీదక్కన్ లాంటివి ఉన్నాయి. దానికి అడ్వర్టయిజ్‌మెంట్ ఇస్తున్నారు. ఆంధ్రజ్యోతి, ఈనాడు, వార్త మొదలైన పేపర్లకు ఎంత రేటుకు అడ్వర్టయిజ్‌మెంట్సు ఇస్తున్నారో, మున్సిఫ్‌కు, సియాసత్‌కు, సాలీదక్కన్‌కు, మీడియమ్ అండ్ స్మాల్ పేపర్సుకు అదే రేటు చొప్పున అడ్వర్టయిజ్‌మెంట్లు ఇవ్వాలి. ఉర్దూ పేపర్లమీద స్టెప్‌మదర్ ట్రీట్‌మెంట్ ఎందుకు చూపిస్తున్నారు? దాని గురించి పర్సనల్ ఇంటరెస్టు తీసుకుని, మీడియమ్ అండ్ స్మాల్ ఉర్దూ పేపర్లకు అడ్వర్టయిజ్‌మెంటు ఇవ్వటానికి, ఈ హౌస్‌లో వాగ్దానం ఇస్తే బాగుంటుంది.

శ్రీ టి. సీతారామ్:— మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు అమానుల్లాఖాన్ గారు చెప్పిన ప్రకారం, వారు నాకు ఒక లెటర్ కూడా ఇచ్చారు. దాని గురించి మా కమీషనర్‌తో డిస్కస్ చేశాము. దానికి మీడియా లిస్టు ఉంటుంది. ఆ లిస్టులో స్క్రూటినీ చేయడానికి ఒక కమిటీ ఉంది. దాని ప్రకారం ఏమి చేయాలో, సర్క్యులేషన్ ఎంత ఉందో, ఒరిజినల్ ప్రెస్ ఉందా లేదా? అని ఎగ్జామిన్‌చేసి మీడియా లిస్టులో ఇంక్లూడ్ చేస్తారు.. మీడియా లిస్టులో ఉన్న ప్రకారం అన్ని పేపర్లకు ఒక పాలసీ ప్రకారం అడ్వర్టయిజ్‌మెంట్సు ఇస్తున్నాము. చిన్న పేపర్లకు కూడ స్పేస్ 30 శాతం ఇవ్వాలని, గవర్నమెంటు పాలసీ డెసిషన్ తీసుకున్నది. ఇంతకు ముందు ఏ ప్రభుత్వం చేయని విధంగా, 70—30 బ్రేక్ అప్ కూడా ఇచ్చాము. అందులో ఇటువంటివి ఇంక్లూడ్ కాకుండా ఉంటే వాటిని నా దగ్గరకు తెమ్మని చెప్పాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:— సాలీదక్కనే అనే ఉర్దూ పత్రిక పది సంవత్సరాలనుంచి వస్తుంది. ఈ కమిటీ వారు అన్యాయం చేశారు. దాని గురించి విచారించి తప్పనిసరిగా చర్య తీసుకోవాలి.

శ్రీ టి. సీతారామ్:— తప్పనిసరిగా చర్య తీసుకుంటాను. ఐ విల్ డు జస్టిస్.

Sri Asaduddin Owaisi:- Madam, there is a G.O.No. 480, dated 7.9.93 which deals with review of suspension cases in respect of Gazetted and Non-Gazetted Officers indicating that the authorities should undertake review on the orders of suspension beyond a period of six months. But, I have in front of me two cases wherein two S.I.s are under suspension for more than six months and there is no review on the suspension. One S.I. Mr. Sayyed Yousuf was suspended in 1993. after the issuance of G.O.No. 480 no such review has been done or the orders amended.

12·00 మ· The third point is it says that outer limit be provided as two years from the date of suspension failing which the public servant may have to be reinstated without prejudice to the proceedings being pursued.

I am sure, there are, if not thousands, hundreds of cases pending in various departments. Despite a clear G.O., no action is being taken. If within two years no action is initiated, they would be reinstated. I want to know from the Government, when a G.O. is there, what steps are they taking to reinstate these two officers. There are hundres of officers who may have been wrongly proceeded with and suspended. In these two cases, four years have already elapsed. What action the Government has taken to reinstate them? What action the Government has taken according to G.O.? I request the Home Minister to answer.

Just now another Hon'ble Member had raised an issue. I request the Home Minister to enquire and take stringent action against the culprits and also against the M.L.A. who is said to have been involved, under I.P.C. Let the enquiry be ordered. Let the truth come out. Nobody is afraid of anybody. We are not land-grabbers. We don't construct temples on such grabbed lands or parks.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- టెంపుల్, పార్క్ ఏమిటో నాకు అర్థం కాలేదు··· టెంపుల్ కడితే వారికి అభ్యంతరం ఎందుకు?····

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, రామస్వామిగారు ఏదైతే చెప్పారో దానిగురించి ఓవైసీగారు కూడా చెప్పారు. అలాంటి కార్యకలాపాలలో ఏ పార్టీకి చెందిన శాసనసభ్యుడు వున్నా ఊరుకోము చట్టపరంగా చర్య తీసుకొంటాం. మీకు తెలుసు, గతంలో ఓల్డ్ సిటీలో శాంతిభద్రతలకు భంగం కలిగించిన వారిని పట్టుకొని జైలుకు పంపించాం. మేము ఈ విషయంలో ఊరుకోము. అదేవిధంగా ఓవైసీగారు సర్వీస్ మేటర్స్ గురించి చెప్పారు, తప్పకుండా ఆ పర్టిక్యులర్స్ తీసుకొని ఐ విల్ ఎగ్జామిన్ ఆల్ దీజ్ మేటర్స్.....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ఇది కూడా హోం మినిస్టరు గారికి సంబంధించిన సమస్యే. హౌజ్‌లో దాదాపు అన్ని ప్రశ్నలూ హోం మినిస్టరుగారికి సంబంధించనవే వస్తున్నాయి అంటే రాష్ట్రంలో క్రైమ్ రేటు ఎంత పెరిగిపోయిందనేది అందరూ ఆలోచించవలసిన విషయం. ఈ సమాజంలో ఆడపిల్లలను కనడమే ఒక నేరంగా, కష్టపడి సంపాదించిన డబ్బును కట్నంగా ఇచ్చి పెళ్లిచేసి పంపించడమే ఒక శాపంగా పరిణమించింది. కట్నం చాలడంలేదని ఆడపిల్లల్ని హత్య చేస్తుంటే, అది ఒక శాపంగా, పాపంగా వేలాది మంది తల్లిదండ్రులు కుమిలి కుమిలిపోతుంటే దీనిమీద ప్రభుత్వం ఏరకంగా స్పందిస్తోంది? ఈరోజు రోజురోజుకూ వరకట్న బాధితుల సమస్య పెరిగిపోతుంటే ప్రభుత్వం చాలా చిన్న చూపు చూడడం చాలా దురదృష్టకరమైన విషయం. సమాజంలో ఎన్నో వేలమంది బలైపోతున్న ఈ విషయంమీద గత ప్రభుత్వం ఆలోచించి ఎన్.టి.ఆర్. హయాములో మహిళా కోర్టుల్ని ఏర్పాటుచేసి దోషులపై వెంటనే కేసువేసి తొందరగా శిక్షించే వీలుంటుందని పూర్తి పవర్స్ ఇవ్వడం జరిగింది. కాని ఈ రోజున మహిళా కోర్టులు నామమాత్రంగానే పనిచేస్తున్నాయి తప్ప వాటికి కావలసిన సదుపాయాలు ప్రభుత్వం కల్పించనప్పుడు మహిళలకు ఏవిధంగా న్యాయం జరుగుతుందో ఆలోచించాలి. ఎన్నో వేల సంఘటనలు మరుగున పడిపోతున్నాయి, ఏవో కొన్ని కేసులు వెలుగులోకి వచ్చినా - అందులో బాధ్యత కలిగిన ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులే, సమాజాన్ని రక్షించే పోలీసు శాఖలో వుండే వరకట్న హత్యలకు పాల్పడితే ప్రభుత్వం ఏరకంగా స్పందిస్తోందన్న విషయం మీద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. ఆదిలాబాదు జిల్లాలో జరిగిన సంఘటన ఇది. లక్సెట్టిపేట మండలంలోని ఊత్కూరు గ్రామ పంచాయతీలోని గంపెలపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల భాగ్యలక్ష్మి అనే అమ్మాయి హత్యకుగురైతే ఒక సంవత్సరమైనా ఇంకా కేసు నడుస్తూనే ఉంది. అసలు దోషులు మాత్రం ఇంకా శిక్షింపబడలేదు. ఈ అమ్మాయి కరీంనగర్ జిల్లాలోని నాగిరెడ్డిపురం గ్రామంలోని రాజమల్లు, భూమమ్మ అనేవారి బిడ్డ. ఆమెను లక్సెట్టిపేట పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న పోచమల్లు అనే వ్యక్తికి 13 సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేశారు. ఆరోజున 16 వేల రూపాయలు కట్నం క్రింద ఇచ్చారు, ఆ తరువాత ఇల్లు కట్టుకొంటానని అల్లుడు అడిగితే వారు వున్న ఆస్తుల్ని అమ్ముకొని 30 వేల రూపాయలు పంపించడం జరిగింది. అతను ఇల్లు కట్టుకోవడం జరిగింది. అయితే అప్పటినుంచి ఆ అమ్మాయిని బెదిరించడం, నాకు కట్నం చాలలేదు కాబట్టి వేరే పెళ్లి చేసుకొంటానని ఆ అమ్మాయిని మీ ఇంటికి పంపిస్తాననే వారిని వేధించడం జరిగింది. అన్నింటికంటే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే హోంగార్డుతో ఎస్.ఐ. సత్యనారాయణ అనే వ్యక్తి కుమ్మక్కయి ఏరోజైతే భాగ్యలక్ష్మి హత్య చేయబడిందో

ఆ రోజు సాయంత్రం వారి ఇంటికి వెళ్ళి ఆ అమ్మాయిని రేప్ చేసి ఉరితీయడం జరిగింది. ఆమె హత్యను ఆత్మహత్యగా చిత్రీకరిస్తే పత్రికలవారు ఘోష పెట్టారు. ఎందుకంటే ఏడు అడుగుల ఎత్తు వున్న ఆ రూములో ఆ అమ్మాయి ఉరివేసుకోవడం ఎట్లా సాధ్యం? పైగా ఒక కాలు మంచంమీద వుండి, మరొక కాలు నేలమీద వుంటే ఏరకంగా ఉరివేసుకోవడం సాధ్యపడుతుందనేది కూడా గమనించకుండా ఆత్మహత్యగా చిత్రీకరిస్తే పోస్ట్‌మార్టం నిర్వహించడం జరిగింది. అయితే పోస్ట్‌మార్టమ్ నిర్వహించిన డాక్టర్ నిర్మల స్త్రీ అయి వుండి ఇంకో స్త్రీకి ద్రోహం చేసి తప్పుడు పోస్ట్‌మార్టం రిపోర్టు ఇవ్వడం జరిగింది. ముగ్గురు పిల్లల తల్లి ఈ విధంగా రేప్ చేయబడి హత్య చేయబడింది. అయినా దోషిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు. లక్సెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 39/97, సెక్షన్ 498 (ఎ), ఐ.పి.సి. 306 క్రింద ఈ కేసును నమోదు చేయడం జరిగింది. కాని ఇంతవరకూ దోషులు మాత్రం హాయిగా తిరుగుతున్నారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఆమె పిల్లలలో 3 సంవత్సరాల వయసున్న మూడవ పిల్లవాడు వచ్చి నాకు విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ముగ్గురు పిల్లలు వాళ్ళ అమ్మమ్మ ఇంట్లో వుంటున్నారు. ఆ హోంగార్డ్ ఇంటిని కూడా అమ్మివేశాడు. పిల్లలు దిక్కులేని వాళ్ళయ్యారు....

ఛైర్‌పర్సన్:- జీరో అవర్‌లో మెన్షన్ చేయమంటే స్పీచ్ ఇస్తే ఎట్లా? లేకుంటే వేరే ఫామ్‌లో రావాలి.....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- పూర్తి చేయనివ్వండి. ఈ విధంగా మహిళలకు అన్యాయం జరుగుతుంటే, ఈ సంఘటనకు హోం డిపార్ట్‌మెంట్‌లోని వ్యక్తి కారకుడైతే, ఒక ఎస్.ఐ. రేప్‌కు పాల్పడితే ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సిన్సియర్‌గా, స్ట్రిక్ట్‌గా వుండే ఒక పోలీసు ఆఫీసరుచే ఎంక్వయిరీ కమిటీని వేసి ఎంక్వయిరీ చేయించి వారికి న్యాయం చేయమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, లక్సెట్టిపేట సంఘటనను నా దృష్టికి తెచ్చారు. ఆ సమాచారం ఇప్పుడు నా దగ్గర లేదు. ఏది ఏమైనా మహిళలకు అన్యాయం జరిగినప్పుడు ప్రభుత్వం పట్టించుకోవడంలేదనేది అవాస్తం. ఎందుకంటే గతంలో మన నాయకుడు ఎన్.టి. రామారావుగారి నాయకత్వాన ఆనాడు వుమెన్ ప్రొటెక్షన్ సెల్‌ను ఏర్పాటుచేయడమే కాకుండా విజయవాడలోనైతేనేమి, హైదరాబాదులోనైతేనేమి ప్రత్యేకంగా కోర్టులను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. ఈ రోజున ఇంకా కొంత ముందుకు వెళ్ళాం, వుమెన్ కమీషన్ బిల్లుకూడా తేవడం జరిగింది. కౌన్సిలింగ్ సెంటర్స్‌ను కూడా ఏర్పాటుచేసి భార్యాభర్తల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడం జరుగుతోంది. మహిళలపై అత్యాచారాలు జరిగితే వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని కూడా గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను. ఇక వారు హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించే ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయంటే హోం డిపార్ట్‌మెంట్ సరిగా పనిచేయడంలేదని అంటున్నారు. వారు మొదటిసారిగా శాసనసభ్యురాలు అయ్యారు. గత కొన్ని సంవత్సరాల చరిత్ర చూస్తే హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్నలు వస్తూనే వున్నాయి, మేం సమాధానాలు చెప్తున్నాం. అయితే గతంలో వున్న ప్రభుత్వాలు సమాధానం చెప్పే పరిస్థితి లేకుండింది.

మేము వెంటనే స్పందించి సమాధానం ఇవ్వడమేకాక తగిన చర్యలు తీసుకొంటున్నామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని గురించి పరిశీలిస్తాము. డిపార్ట్మెంట్‌లో పని చేసేవారైనా, ఎవరైనా సరే నేరంచేసేవారు చట్టానికి అతీతులు కారు. తప్పకుండా వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

12.10 ప. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, దయచేసి ఒక్క నిమిషం ఇవ్వండి? ... అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానంలో తెలుసుకుంటామన్నారు. ఇది సంవత్సరం క్రితం జరిగింది. పేపర్లో వచ్చింది. ప్రజలు అంతాకూడా పెద్ద ఎత్తున గొడవలు చేస్తే ఈనాటివరకు వారి దృష్టికి రాలేదు అంటే, ఆ కేసును ఏ విధంగా మాఫీ చేయడానికి ప్రయత్నం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. దీనికి బాధ్యులైనవారిపై వారం రోజుల్లో ఏక్షన్ తీసుకుంటారా లేదాయని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యురాలుకు చెప్పాను. గత సంవత్సరం జరిగింది. నా దృష్టికి రాలేదు ఇప్పుడు చర్య తీసుకుంటానని చెప్పాను. గౌరవ సభ్యురాలు వారం రోజుల క్రితం ఏ కూరలతో డిన్నర్ చేశారంటే చెప్పగలుగుతారా? వారం రోజులక్రితం చేసిందే చెప్పలేరు; యిది సంవత్సరం క్రితం జరిగిన సంఘటన. నా దృష్టికి వచ్చినా, అసలు సంవత్సరానికి లక్షకేసులు రిజిస్ట్రేషన్ అవుతాయి; వివిధ రకాలుగావుంటాయి. నా దృష్టికి రాలేదు అంటె, చెప్పాలంటె, ఎక్కడ నుంచి చెప్పగలను. వారంరోజుల్లో చర్య తీసుకుంటాను, ఏమి చర్య తీసుకుంటానో మీకు తెలియచేస్తాను.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్):- పోయినసారి బడ్జెట్‌లో యీ విషయం సభ దృష్టికి తెచ్చాను. తాళ్లపాక అన్నమాచార్యుల వారి 395వ వర్ధంతి మా జిల్లాలో జరుగుతోంది. ఈ రోజు వెంకటేశ్వరస్వామివారు కోటీశ్వరులు కావడానికి అన్నమాచార్యులే కారణం. 400-500 సంవత్సరాల క్రితం కడప జిల్లాలో రాజంపేట మండలంలోని తాళ్లపాక గ్రామానికి చెందిన అన్నమయ్య ప్రతి రోజూ శ్రీ వెంకటేశ్వరస్వామిని ప్రార్థించి, ఆర్థిక పరిస్థితి బాగాలేనందున - దీపం పెట్టాలనే ఉద్దేశ్యంతో 1421లో ఒక హుండిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మహానుభావుడు 32 వేల పాటలు వ్రాసి, సంగీతాన్ని సమకూర్చిన తరువాత వ్యాపారంగా ప్రపంచ వ్యాప్తంగా పాడుతున్నారు; శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తిని దేశదేశాలకు చాటడం జరిగింది. కోట్ల రూపాయలు హుండిలో వస్తున్నాయి. 1991లో ఆ గ్రామాన్ని, ఆయన సేవలను కొనియాడారు. ఆ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, దత్తత తీసుకుంటామని అన్నారు. నాలుగు సంవత్సరాలు అయినా, రాజంపేట డివిజన్‌లోగాని, తాళ్లపాక గ్రామంలోగాని కళ్యాణమండపాన్ని నిర్మించలేదు. నిర్మిస్తామని ప్రకటించి నాలుగు సంవత్సరాలుఅయింది. తరువాత ఆ గ్రామంలో శిథిలావస్థలోవున్న అన్నమయ్యగారి ఇంటిని స్వాధీనపరచుకుంటామని, రిపేరు చేస్తామని, ప్రతి యేటా జయంతి, వర్ధంతిని ప్రభుత్వం తరఫున జరిపిస్తామని ప్రకటించారు; ఇలాంటి పనులకు ప్రభుత్వం ఏమీ చేయలేదు.

అల్లదివో శ్రీహరి వాసము" అని ఆ పాటలను పాడుకుంటున్నాము. కాని డబ్బులు ఒక 10 శాతం అయినా ఆ గ్రామానికి ఇవ్వడంలేదు, ఖర్చు చేయడంలేదు. దాదాపు 20 వేల మంది విశ్వ బ్రాహ్మణులు వున్నారు. వారి సేవలో బ్రతుకున్నారు. సంగీత కళాశాల కట్టాలని కోరుకుంటే, యీ సంవత్సరం కాదు రేపు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో కడతామంటున్నారు. ఇటువంటి వెంకటేశ్వరుని ప్రభుత్వంలో వున్న మా దేవాదాయ మంత్రిగారు, మీరు గాని, అన్నమయ్యకు న్యాయం చేయాలని కోరుతున్నాను. మేము డబ్బులు అడుగుతున్నాము. అన్నమయ్య కాలేజి కట్టడానికి, కళ్యాణ మండపం కట్టడానికి 20 వేల డాలర్లు ఇతర దేశాలనుంచి ఇచ్చారు. దానికి సహాయంగా టి.టి డి. దేవస్థానాన్ని అడుగుతున్నాము. అన్నమయ్య విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఆయన పాడిన పాటలతో బ్రతుకుతున్నారు. సంగీత కళాశాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. దేవుణ్ని మర్చిపోయారు. మీరు కూడా స్కీమ్ ఇవ్వడంలేదు. ఈ ప్రభుత్వంలో న్యాయం చేయండి? ఆయనను గుర్తు పెట్టుకోండి? అన్నమయ్య వర్థంతి అంటారు. దేవస్థానంవారు అన్నమయ్య గౌరవ ప్రతిష్టలను కాపాడాలి. ఆయన పాడిన పాటలతో వ్యాపారం చేసి కోట్లు సంపాదించినా వారి ఆదాయం పెరగడంలేదు. విశ్వబ్రాహ్మణులు చాలా బాధపడుతున్నారు. ఒక సంగీత కళాశాల ఏర్పాటు చేస్తే బాగుంటుంది. బి.సి. వెల్‌ఫేర్ చూసె మంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు ఇప్పుడు అయినా అన్నమయ్యకు న్యాయం చేయాలని సభ వారిని కోరుతున్నాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:– గౌరవనీయులైన శాసనసభ్యులు బ్రహ్మయ్యగారు అన్నమయ్యగారి గురించి రెక్వెస్టు చేశారు. వారు చెప్పినవి కన్‌సిడర్ చేయాలని, పాజిటివ్‌గా చర్యలు తీసుకోవాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య (బందరు):– నేను మాట్లాడుతున్న విషయం బందరు ఓడరేవు గురించి. ఇది ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఓడరేవు. ఇరాక్, ఇరాన్, చైనా దేశాల నుంచి దిగుమతులు, ఎగుమతులు జరుగుతాయి. కొంతకాలంగా యీ పోర్టును అభివృద్ధి చేయకపోవడంవల్ల అక్కడ వున్న వేలాది మంది ఉపాధి కోల్పోవడం జరిగింది. ఈ పోర్టు అభివృద్ధి బందరు పట్టణ అభివృద్ధికి ముడిపడి వున్నది. ముఖ్యంగా యీ పోర్టు రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యం కలిగినది. ప్రాచీనమైనది; సెంట్రల్లీ లొకెటెడ్ పోర్టు. కాని పోర్టు అభివృద్ధి ఏమీ జరగలేదు. మూడు సంవత్సరాల నుంచి ఏమాత్రం కూడా ఎలాట్‌మెంట్ బడ్జెట్‌లో జరగలేదు ఇక్కడ నుంచి పొగాకు, సిమెంటు, రొయ్యలు ఎగుమతి అవుతుంది. రొయ్యల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. ఆ ప్రాంతంలో రొయ్యలు ఎగుమతి చేయడానికి ఎన్నో అవకాశాలున్నాయి. అందువల్ల మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. యీ పోర్టు డెవలప్‌మెంటుకు, ఎంతో ప్రాధాన్యత కలిగినదానికి నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను నోటు చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారి దృష్టికి తెస్తాను.

12.20 మ. శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు):- అధ్యక్షా, కులాలపేరుమీద ముఖ్యంగా హరిజనులను, గిరిజనులను తిడితే, వారికి సరైన శిక్ష వేయాలని భారత దేశంలోనే కొన్ని చట్టాలు ఈనాడు అమలులోకి వచ్చాయి. ముఖ్యంగా యీ రాష్ట్రప్రభుత్వంలో, హరిజనులకు, గిరిజనులకు, దళితులకు రక్షణలేదనే పరిస్థితి చెప్పడానికి ముందుగా పోలీసు డిపార్టుమెంటులోనే, ఎక్కడో కాదు ఛీకనగర్ పోలీసు స్టేషన్‌లో, హోం మినిష్టరు, మాధవరెడ్డి నియోజకవర్గంలో వున్న పోలీసు స్టేషన్‌లో ఒక కానిస్టేబుల్‌ను అక్కడ వున్న ఎస్.ఐ. వెంకటరెడ్డిగారు కులంపేరులో తిడితే నోరు లేక, ఆ కానిస్టేబుల్ ఎన్నడు కూడా బయటకు చెప్పుకోలేదు. వీరారెడ్డి, శివారెడ్డి అనే ఇద్దరు కానిస్టేబుళ్ళు ముందుకు వచ్చి ఎందుకు తిడుతున్నారని ఎస్.ఐ.గారిని అడుగుతూ ఇలా తిట్టడం న్యాయం కాదన్నారు. తరువాత, చివరిక్షణంలో - పోలీసు స్టేషన్‌లో ఎవరికి చెప్పినా న్యాయం జరగలేదని - శివరాజ్, కానిస్టేబుల్, అట్రాసిటీస్ ఏక్టు క్రింద ఒక అప్లికేషన్ పెట్టుకుంటె, జడ్జిగారు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరికి వ్రాశారు. సి.బి.సి.ఐ.డి. - డి.ఎస్.పి. విచారణ జరిగింది. సాక్ష్యులు చెప్పారు. ఇంత జరిగినా కూడా, మూడు నెలలుగా పత్రికల్లో, అనేక రకాలుగా హోం మినిష్టరుగారి దృష్టికి తెచ్చారు. శ్రీ వెంకటరెడ్డిగారు చాలా కావలసిన వారన్నారు. పేపర్లో వచ్చింది. మీ నియోజకవర్గంలో జరిగినదానికి న్యాయం జరగకపోతే యీ రాష్ట్రంలో దళిత వర్గానికి ఏమి న్యాయం జరుగుతుంది. వెంటనే, ఇప్పటికి అయినా సరే వెంకటరెడ్డిగారిని సస్పెండుచేసి దళిత కానిస్టేబుల్‌కు, పేదవారికి, హరిజనులకు, రక్షణ వుందని చెప్పుకునే మీరు యీ కానిస్టేబుల్‌కు న్యాయం చేయాలి. తరువాత ఇద్దరు కానిస్టేబుళ్ళను సస్పెండు చేశారు. అయ్యా, మీ రక్షణ ఎలా వున్నా, సాక్ష్యానికి వస్తే వారిని కూడా సస్పెండు చేస్తే న్యాయం ఎక్కడ జరుగుతుంది? ఎస్.ఐ.ని సస్పెండు చేసి, కానిస్టేబుల్‌ను డ్యూటీలో తీసుకుని దళిత వర్గానికి న్యాయం చేయవలసిందిగా మీద్వారా హోం మినిష్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరి వేశారు అంటున్నారు. రిపోర్టు ఏమి వచ్చిందో తెలియదు. చూసి గౌరవసభ్యులకు తెలియచేస్తాను. ఆ రిపోర్టు ప్రకారం ఏమి చర్య ఎవరిమీద తీసుకుంటామో ఆ విషయం తప్పకుండా తెలియచేస్తాను. తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ ఎం. నర్సింహులు:- అక్కడ సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరి జరిగింది. ఎంక్వయిరి జరిగి కూడా రెండు నెలలు అయింది. ఆ ఎస్.ఐ. వెంకటరెడ్డి మీద చర్య తీసుకోవాలి. వెంకటరెడ్డిగారు (ఎస్.ఐ.) వీరిని అనేకరకాలుగా చిత్రహింసలు పెడుతున్నారు. ఇద్దరు కానిస్టేబుళ్ళను సస్పెండు చేశారు. సాక్ష్యం చెప్పిన వీరారెడ్డి, శివారెడ్డిలకు - వెంకట రెడ్డిగారు అక్కడే వుంటే, వారికి ఏరకంగా న్యాయం జరుగుతుంది? దయచేసి, వెంకట రెడ్డిగారిని అన్‌టచెబిలిటి ఏక్టు క్రింద వెంటనే సస్పెండు చేసి, కానిస్టేబుల్స్‌ను రియిన్ స్టేట్ చేస్తారా లేదా? మంత్రిగారు చాలా విషయాలు చెపుతున్నారు. న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ మాధవరెడ్డి:- సి.బి.సి.ఐ.డి రిపోర్టు వుంది. ఇప్పుడు నా దగ్గర రిపోర్టులేదు. రిపోర్టుప్రకారం ఏమి చర్య తీసుకోమంటే ఆ చర్య తీసుకుంటాను. తీసుకుని వారికి తెలియచేస్తాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఇది రెవిన్యూశాఖమంత్రికి సంబంధించింది. 1997 సెప్టెంబరు మాసంలో నా కాన్‌స్టిట్యూయెన్సిలో 10 మంది పిడుగు పడడంతో మరణించారు. ఆ సందర్భంగా 11వ మాసంలో అసెంబ్లీ జరిగినపుడు మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము. ముఖ్యమంత్రిగారు తండర్ బోల్టు పడడంవల్ల చనిపోతే సి.ఎం. రిలీఫ్ ఫండు నుంచి, పి.ఎం. రిలీఫ్ ఫండు నుంచి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. హామీ యిచ్చి కూడా ఆరు మాసాలు అయింది. అక్కడ కలక్టరుగాని, రిలీఫ్ కమీషనరుగాని ఎలాంటి చర్య తీసుకోలేదు ఇప్పటివరకు. ఇంతవరకు ఇంప్లిమెంటు చేయలేదు. ఆ కుటుంబాలవారు పేపర్లో చూసి ఆనందించారు. ఇప్పటికి కూడా సారు మా దగ్గరికి, అధికారుల దగ్గరికి, కలక్టరుగారి దగ్గరికి, సబ్‌కలక్టరుగారు, ఎం.ఆర్.వో. దగ్గరికి చెప్పులు అరిగేటట్లు తిరిగి తిరిగి పోతున్నారు. వెంటనే 10 రోజుల్లో వారికి నష్టపరిహారం ఏర్పాటు చేయాలని మీద్వారా, యీ హౌసు ద్వారా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఇప్పుడే గౌరవసభ్యులు ఎండార్సుమెంటు తీసుకున్నారు, ఇమ్మిడియేటీగా ఏర్పాటు చేస్తాను. కలక్టరుగారి రిపోర్టు వచ్చినట్లుగా లేదు. వస్తే మాత్రం ఏక్షన్ తీసుకుని, ఫండ్సు రిలీజ్ చేసేటట్లు చర్య తీసుకుంటాను.

శ్రీ వై. కిష్టారెడ్డి:- స్టేటు మొత్తానికి చేయండి?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్):- కరీంనగర్ జిల్లాలో కరువుతో, మంచినీటి ఎద్దడితో రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడుతున్నది. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నడూ లేనివిధంగా, మన రాష్ట్రంలో కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ కరీంనగర్ జిల్లాలో 31 మండలాలను మాత్రమే ప్రకటించారు. ఇంకా 25 మండలాలను ప్రకటించవలసి వుంది. జిల్లాకలక్టరు రిపోర్టులో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు వుందని, ఆ మండలాలు ఆయకట్టు ప్రాంతమని మినహాయించడం మీకు తెలుసు. ఖరీఫ్ సీజన్‌కు నీరు లేని పరిస్థితిలో, రబీ సీజన్‌లో కూడా నీరు ఇవ్వలేదు; త్రాగడానికి కూడా నీరు లేని పరిస్థితి వున్నది. వెంటనే దయచేసి కరువు మండలాలుగా ప్రకటించాలి. కరీంనగర్ జిల్లాలో ఇది పెద్ద సమస్యగా వుంది. రుణాలు బలవంతంగా వసూలు చేస్తున్నారు. వాటిని రీషెడ్యూలు చేయాల్సిన అవసరం వుంది. అంతేకాకుండా, జిల్లాకు కేవలం 50 లక్షలు మాత్రమే ఇచ్చారు. అవి ఏమూలకు సరిపోవడంలేదు. ఈ కరువు మండలాలలో, గ్రామానికి ఒకటి, రెండు బోర్లు ఇవ్వాలి. ప్రజలు మూడు, నాలుగు కిలోమీటర్లవరకు నీటికొరకు వెళ్తున్నారు. జిల్లా కలక్టరుకు ప్రజలు కోపరేట్ చేసే పరిస్థితి వుంది. వెంటనే తగు విధంగా నిధులు మంజూరు చేసి, మంచినీటిని సరఫరా చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. వరదకాలువ విషయంలో ప్రభుత్వం 209 జీవోను ది.10.11.97న

ఇచ్చింది· 280 కోట్లు ఇచ్చారు· 75వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఈ కరువు మండలాలను ఆదుకునేవిధంగా, కూలీలకు పని కల్పించే విధంగా పనులు మొదలు పెట్టాలని, నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– గౌరవ సభ్యులు కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు జిల్లా కలక్టరుగారు చాలా స్పష్టంగా రెకమండ్ చేశారు· వాటిని ఆల్‌రెడి డిక్లేర్ చేశాము· ప్రత్యేకంగా సభ్యులు అడిగినట్లు ఆ మండలాల రిపోర్టును తెప్పించుకుంటాము·

శ్రీ డి· చినమల్లయ్య:– కలక్టరు రిపోర్టు పంపించారు·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– కలక్టరుగారి రిపోర్టు వచ్చింది అంటున్నారు· రిపోర్టు తెప్పించుకుని ఎలిజిబిలిటి వుంటే తప్పకుండా డిక్లేర్ చేస్తారు·

## అర్జీల సమర్పణ

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– కడపజిల్లా సుండుపల్లి పోలీసు స్టేషన్, ఎస్·ఐ· బాలస్వామిగారు, పెద్ద పిడుగు, చిన్న పిడుగు తండాలమీదపడి యిష్టం వచ్చినట్లు కొట్టడం జరిగింది· దానికి సంబంధించిన పిటిషన్ ఇది·

(గౌరవ స్పీకర్‌గారికి పిటిషన్ పంపించారు)

శ్రీ కె· సుబ్బరాజు:– రాష్ట్రంలో వున్న ఉర్దూ అకాడమీలో పనిచేసే సిబ్బంది గత 19 సంవత్సరాలనుంచి పనిచేస్తున్నారు· వారికి కనీస వేతనాలు ఇవ్వని పరిస్థితి ఏర్పడింది· కేవలం 1000 రూపాలతో బ్రతకాల్సిన పరిస్థితి వున్నది·

(పిటిషన్ గౌరవ స్పీకరుగారికి పంపించారు)

శ్రీ డి· చినమల్లయ్య:– వైద్య ఆరోగ్యశాఖలో మల్టీపర్పస్ హెల్తు అసిస్టెంట్సు ఖాళీలు 2000 వున్నాయి· వాటికొరకు అనేక మంది ఎస్·సి·, ఎస్·టి·, విద్యాధికులు అప్లయి చేశారు· ఉద్యోగాలు లేక బాధపడుతున్నారు· 2000 సంవత్సరానికి అందరికి ఆరోగ్యం కలిగించాల్సిన అవసరం వుంటుంది అన్నారు· ఈ ఖాళీలను పూర్తి చేయాలని వారు పిటిషన్ ఇస్తున్నారు· న్యాయం చేయాలని కోరుతున్నాను·

(పిటిషన్ గౌరవ స్పీకరుగారికి పంపించారు)

శ్రీ కె· రామకృష్ణ:– గ్రంథాలయం ఎంప్లాయీస్ ఎసోసియేషన్ వారి పిటిషన్ ఇది· 1831 జీ·వో· ప్రకారం గ్రంథాలయాలను స్వచ్ఛంద సంస్థలకు ఇస్తామంటున్నారు దీనివల్ల 579 మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం వున్నది·

(పిటిషన్ గౌరవ స్పీకరుగారికి పంపించారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :– టీచర్సును రెగ్యులరైజ్ చేయాలి. 40 వేల మంది టీచర్సును తీసుకుంటామంటున్నారు. వీరిని రెగ్యులైజ్ చేయాలి. వృత్తి విద్యా టీచర్లను తీసుకోవాలి.

(పిటిషన్ గౌరవ స్పీకర్‌గారికి పంపించారు)

12-30 మ. శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయిల్‌పాడు) :– మీరు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. యిది రైతులకు సంబంధించిన విషయం. చిత్తూరు జిల్లా వాయల్పాడు – ప్రాంతంలో చెరువు నీరు రావడంలేదు. కాలువ రిపేరులోవుంది. మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ) :– ఇది ఎస్.సి. కార్పొరేషన్‌కు సంబంధించిన విషయం ఇది పిటిషన్ కమిటీకి పంపిస్తున్నాను.

శ్రీ జులకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) :– నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ ఏరియాకింద టేల్ ఎండ్ భూముల రైతులు కరెంటు మోటర్లతో వ్యవసాయం చేసుకోవడం జరుగుతోంది. కరెంటు బిల్లులు రెగ్యులర్‌గా కడుతున్నారు. కాని రైతుల దగ్గర మళ్లీ వసూలు చేస్తున్నారు. రైతులు బాధపడుతున్నారు. అనేకసార్లు రైతులు నష్టపోతున్నారు.

(పిటిషన్ గౌరవ స్పీకరుగారికి పంపించారు)

శ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం) :– ఇది ఆర్.టి.సి.కి సంబంధించిన అంశం. ఇబ్రహీంపట్నం తాలూకాలో, కందుకూరు మండలంలో జబ్బర్‌గూడ గ్రామానికి బస్సులు రావడంలేదు. దాని గురించి రవాణా శాఖమంత్రిగారికి రిప్రజెంటేషన్ చేయడం జరిగింది. వారికి న్యాయం జరగాలి. ఇబ్రహీంపట్నం మండలంలో బస్సు డిపోను ఏర్పాటు చేశారు. కానీ బస్సుల కొరత వుంది.

(పిటిషన్ గౌరవ స్పీకరుగారికి పంపించారు)

## సంతాప తీర్మానము.

ఛైర్‌పర్సన్ :– "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ పోతిన చిన్నగారి మృతిపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు".

సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్రీ పోతిన చిన్న పాఠశాల విద్యార్థిగా ఉండగానే సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. స్వాతంత్ర్యానంతరం విజయవాడ పట్టణంలో పలు కార్మిక సంఘాలకు నాయకత్వం వహించారు. విజయవాడ పురపాలక సంఘ సభ్యులుగా 1962 నుండి 1971 వరకు పని చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి 1978 నుండి

1983 వరకు ప్రాతినిధ్యం వహించారు. కష్టజీవుల ప్రతినిధిగా విజయవాడ ప్రజలకు విశేష సేవలందించిన శ్రీ పోతిన చిన్న 1998 మార్చి 28వ తేదీన గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 76 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

Chair Person:- All the papers are deemed to have been laid on the table of the House.

A copy of the 16th Annual Report of the A P. Dairy Development Corporation Limited together with Auditor s Report and the Report of the Comptroller and Auditor General of India for the year 1990 91, in pursuance of Section 19 (4) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 1998 రిజిష్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

Sri T. Devender Goud (Minister for Revenue):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 1998."

Chair Person:- Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 1998."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

### 2. 1998 భారతీయ స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

Sri T. Devender Goud (Minister for Revenue):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill 1998."

Chair Person: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill 1998."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

1998-99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

Dr. N. Janardhan Reddy (Minister for Medical and Health):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.971,13,22,000/- under Demand No. XX - Medical and Health Services."

Chair-Person:- Demand moved. Cut motions are deemed to have been moved.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs. 100/-.

ప్రభుత్వ వైద్యశాలలో కనీస సిబ్బంది, డాక్టర్లు, మందులు లేక రోగులు ఇబ్బంది పడుచున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

గ్రామీణ ప్రాంతాలలో ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

గిరిజన ప్రాంతాలలో కనీస వైద్య సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాదరావు తేది 6.1.98న శ్రీమతి పెంటకోట చిట్టెమ్మడును మరియు శేషరత్నంను అసభ్య పదజాలంతో దూషించిన దానిపై మరియు అతని అవినీతి చర్యలపై ప్రభుత్వమునకు ఫిర్యాదు చేసినప్పటికిని ఈనాటికీ అతనిపై ఎలాంటి చర్య తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రయివేటీకరణ చేస్తూ జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్.నెం. 283, జూలై, 1997ను రద్దు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో సి.టి. స్కాన్ మరియు ఎం.ఆర్.ఐ.లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం వల్లూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి ప్రారంభించమని వివిధ పర్యాయములు కోరిననూ యింతవరకూ ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట వేమవరంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఫెన్సింగ్ వేయమని వివిధ పర్యాయములు కోరిననూ యింతవరకూ ఎటువంటి గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం మేడపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మెడికల్ ఆఫీసరు చాలా అవినీతి కార్యకలాపాలు చేయుచున్నాడని ఫిర్యాదు చేసియున్నను యింతవరకు ఎటువంటి చర్య తీసుకొననందునకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

As a protest against the failure of N.T.R. University of Health Sciences to finalise legally sustainable admissions procedures for under P.G. Courses though the University was formed about 10 years back.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో గల గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులలో తీవ్రమైన అపరిశుభ్రతవలన నిరుపేదలైన రోగులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు· ఆస్పత్రి సిబ్బందిని అప్రమత్తంచేసి ఆస్పత్రులు పరిశుభ్రంగా చేయనందుకు నిరసనగా·

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

As a protest against the failure of N.T.R. University of Health Sciences to finalise P.G. Students during 1997-98 though entrance results were declared in September, 1997.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రాష్ట్రంలో పి·హెచ్·సి·లకు మందులకోసం కేటాయించు నిధులు సరిపోక పేదరోగులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అదనపు నిధులు కేటాయించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యపరికరాలు చెడిపోయినవి. వాటిని రిపేరు చేయుటకు సుమారు 80.00 లక్షలు అవసరమున్నది. బడ్జెటులో వాటిని కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఉస్మానియా హాస్పిటల్ జపాన్ ప్రభుత్వంవారు వైద్య పరికరములు సుమారు ముప్పైకోట్ల విలువైనవి సరఫరా చేశారు. వాటిలో కొన్ని వాడుకలో లేకపోవడంవలన పరికరాలు నిరుపయోగమవుతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఉస్మానియా హాస్పిటల్ సి.టి. స్కాన్ మిషన్ ఎం.ఆర్.ఐ. మిషన్ లేకపోవడంవలన పేద రోగులు వాటిని ప్రయివేటులో చేయించుకోలేక పేదరోగులు ఇబ్బందులు పడుతున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ జిల్లా అక్కనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు శాశ్వత భవనం నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ మండలంలో పి.హెచ్.సి. లేనందున నేటికీ మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ జిల్లాలో హెల్త్ సబ్ సెంటర్స్ నిర్మించి 4 సంవత్సరాలు అవుతున్నా నేటికీ వాటిని వాడుకలోనికి తీసుకొని రాకపోవడంవలన ప్రజాధనం నష్టపోయి భవనములు నిరుప యోగం అవుతున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ జిల్లాలో 18 పి.హెచ్.సి.లలో డాక్టరు పోస్టులు ఖాళీగావుండి రోగులకు యిబ్బంది జరుగుతున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ జిల్లా కనగల్లు పి.హెచ్.సి.లో సిబ్బంది క్వార్టర్లు మరియు ఆపరేషన్ థియేటర్ బిల్డింగ్ నిర్మించి చాలా కాలమైనా నేటికీ వాటిని వుపయోగంలోనికి తీసుకొనిరాక ప్రజా ధనంను నిరుపయోగం చేస్తున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ జిల్లా ఖాళీగా వున్న ఎ.ఎన్.యం. పోస్టులు నింపక ప్రజలకు అసౌకర్యం కల్గుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ జిల్లా నకిరేకల్లు మండల కేంద్రంలో 30 పడకల హాస్పిటల్ మంజూరి అయినా నేటికీ పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ జిల్లా శాలిగౌరారం, పాలెం పి.హెచ్.సి.లకు శాశ్వత భవనములు నిర్మించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ సివిల్ హాస్పిటల్‌లో ఖాళీగాయున్న డాక్టరు పోస్టులను నియమించక రోగులకు ఇబ్బందికల్గుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్గొండ జిల్లా సివిల్ హాస్పటల్‌కు ప్రపంచ బ్యాంకు నిధుల నుండి అదనపు పడకల మంజూరి అయి నిర్మాణము త్వరగా జరగక పోవడంవలన ప్రజలకు అసౌకర్యము కల్గుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ జిల్లా సివిల్ హాస్పటల్‌లో కుక్కకాటు మందు (యాంటిరాబిస్ వ్యాక్సిన్) లేక కుక్కకాటు రోగులు ఇబ్బందులు పడుచున్నదానికి నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ జిల్లా సివిల్ హాస్పటల్‌లో డాక్టర్స్ క్వార్టర్స్ ఖాళీగా వుంచడంవలన ప్రజాధనం దుర్వినియోగం అవుచున్నదానికి నిరసనగా·

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ జిల్లా నేములపల్లి గ్రామములో పి·హెచ్·సి· హాస్పిటల్ అదె భవనములో అసౌకర్యముగా నడుస్తుంది· అక్కడ స్వంత భవనము నిర్మాణము చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రభుత్వ సివిల్ హాస్పిటల్‌లో లేడీ డాక్టర్ కావాలని ప్రజలు కోరుచున్నప్పటికి ఇంతవరకు లేడీ డాక్టర్‌ను నియమించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోగల పోనుగోడు, మరియు బెతవోలు గ్రామాలలో పి·హెచ్·సి· (ప్రైమరీ హెల్త్ సెంటర్స్) ఏర్పాటు చేయాలని అనేకసార్లు కోరినప్పటికి ఏర్పాటు చేయనందుకు నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం నియోజకవర్గములో ఉన్న ఆసుపత్రులన్నిందిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోస్టుమార్టం చేయవలెనని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా డాక్టర్లు పాటించి ఆచరణలో అమలు చేయనందుకు ప్రజలను ఇక్కట్లపాలు చేస్తున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండల ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ చేసుకున్న మహిళలు రాత్రిపూట లైట్లు లేక బాధ పడుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరము మండలం కేంద్రంలోని ఆసుపత్రి భవన కాపలదారుడు లేక అవస్థలుపడుచున్న రోగుల ఇబ్బందిని తొలగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో ప్రాథమిక, ఆరోగ్య, వైద్య భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో వున్న ఆసుపత్రులకు మందుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజక వర్గములోని సివిల్ ఆసుపత్రులలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా వున్న ఎ.ఎన్.ఎమ్. పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో వున్న ఆసుపత్రులలో ఖాళీగా వున్న డాక్టరు పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

అన్ని పి·హెచ్·సి· సబ్-సెంటర్లలో డాక్టరు పోస్టులు భర్తీ చేయనందుకు అన్ని ఆసుపత్రులలో ప్రజలకు మందులు అందించబడుట లేనందుకు ప్రధానంగా బొమ్మలపల్లిలో పి·హెచ్·సి· సబ్ – సెంటర్ మంజూరి చేయబడుట లేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

చిగురు మామిడి మండలం, బొమ్మనపల్లిలో పి·హెచ్·సి· సబ్ – సెంటర్ లేదా డిస్పెన్సరీ అయిన షిఫ్టింగ్ యిస్తాననినా మంజూరి చేయబడనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

హుస్నాబాద్‌లో 30 పడకల హాస్పటల్ వుండగా కూడ, శవాల పోస్టుమార్టం చేయు అధికారం, కల్పించగల జీ·వో·ను యివ్వనందుకు నిరసనగా·

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్‌నందు వివిధ డిపార్టుమెంటులో ఖాళీగా వున్న డాక్టర్లను నియమించవలసి వున్నను నియమించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ నందు వున్న శవాలగదిని మార్చి మరోచోట నిర్మించాలన్న ప్రతిపాదన వున్ననూ నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్‌నందు ఆర్థోపెడిక్స్ డాక్టరును నియమించవలసి వున్ననూ నియమించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఖమ్మంజిల్లా, నేలకొండపల్లి పి·హెచ్·సి·లో నిర్మాణంలో వున్న అదనపు పడకల గదులు ఎప్పుడో నిర్మించవలసి వున్ననూ, నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ నందు కుక్క కాటుకు మందులు నిల్వ వుంచవలసి వున్ననూ, ఉంచనందుకు ప్రజలు యిబ్బందులు పడుతున్నందుకు నిరసనగా·

Smt. P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

గుంటూరు జిల్లా, నత్తెనపల్లి పట్టణంలోని స్లమ్ ఏరియాలోవున్న ప్రసూతి వైద్యశాలలో అనేకమార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పెషలిస్టును నియమించ నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

కృష్ణా జిల్లా, ఘంటసాల మండలం, శ్రీకాకుళం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజల కంట్రిబ్యూషన్‌లో లక్షల రూపాయల ఖర్చుతో బిల్డింగ్ నిర్మించారు· గత నాలుగు సంవత్సరాల నుండి డాక్టరును నియామకము చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

గుంటూరు జిల్లా, ముప్పాళ్ళ మండల కేంద్రములో ప్రైమరి హెల్త్ సెంటర్ ఒక చిన్న ఇరుకుగదిలో నడుస్తున్నది· దానికి దాతలు ఒక ఎకరం స్థలం యిచ్చారు· అయినప్పటికీ, భవన నిర్మాణానికి ఎలాంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా·

Sri N. Ramamohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

మంగళగిరి పట్టణంలో వున్న యూనివర్శిటీ జనరల్ ఆసుపత్రి ప్రస్తుతం నిర్వీర్యంగా వున్నది· దానిని బాగు చేయనందుకు నిరసనగా·

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

విజయవాడ యు.జి. హాస్పటల్ అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించనందులకు, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణ చర్యలను చేపట్టనందులకు నిరసనగా.

Sri Ch. Raji Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.971,13,22,000/- for Medical and Health Services by Rs.100/-.

జనగామ నియోజకవర్గములో వడ్లకొండ గ్రామములో పి.హెచ్.సి. శాంక్షన్ ఇస్తామని చెప్పి యివ్వనందుకు నిరసనగా.

Chair-person:- Cut motions moved.

## అనధికార తీర్మానము

## నూతన చెరకు రైతులను సహకార చక్కెర కర్మాగారాలలో సభ్యులుగా చేర్చుకొనుట గురించి

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- ఈ అనధికార తీర్మానాన్ని దీ. 27.3.98న ప్రతిపాదించడం జరిగింది. రాష్ట్రంలోని చక్కెర కర్మాగారాలను ప్రైవేటు పార్టీలకు అప్పగించడానికి బదులుగా అవి లాభాలలో నడిపించేందుకుగాను, వాటిని పటిష్టంగా నిర్వహించేటట్లు చూమటకు సహకార చక్కర ఫ్యాక్టరీలను లాభాలతో నడిచేట్లు, వాటిలో నూతన సభ్యులను చేర్చుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవడానికి యీ సభద్వారా సిఫార్సు చేస్తున్నాము. ఇది ప్రధానంగా, పబ్లిక్ సెక్టారునుంచి తొలగించి ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన సర్కైంది కాదు. ఇది ప్రధానంగా గుంటూరు జిల్లా, గురజాల చక్కర ఫ్యాక్టరి మూతపడింది; నంద్యాలలో మూతపడింది. పబ్లిక్ సెక్టారులో వున్న నూలు మిల్లులుతోబాటు, చక్కెర ఫ్యాక్టరీలు కూడా మూతపడడం జరుగుతున్నది. ఇలా ఒకటి, ఒకటి మూతపడడం కొనసాగుతున్నది. దీటికి ప్రధానంగా నూతన ఆర్థిక విధానాలు ఒక కారణం అయితే, మరొకటి, ప్రభుత్వం కావాలని ఉద్దేశ్యపూర్వకంగా మూతవేయడం జరుగుతోంది. ఈ సుబ్రహ్మణ్యం కమిటీని వేయడం జరిగింది. సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టులో పూర్తిగా పబ్లిక్ సెక్టారును విడగొట్టి ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేయాలని రెకమండ్ చేసింది. చాలా దురదృష్టకరం. దీనికారణంగా, వేలాది మంది కార్మికులు పొట్టలు కొట్టడం జరుగుతోంది. దీని ప్రభావం రైతులమీద పడుతుంది. అందుకని, ఉత్పత్తిదారులైన రైతులను యీ మిల్లులకు భాగస్వాములుగా చేస్తే అధికారులయొక్క అవినీతి, అదేవిధంగా, దీంట్లో కొంతమంది స్వార్థపరులు యంత్రాలను, యంత్ర పరికరాలనకు సంబంధించి కొనుగోలు చేసేటప్పుడు చాలా ఎక్కువ రేట్లతో కొంటున్నారు. కాని ఆ యంత్రాలను ఉపయోగించే సందర్భంలో స్పేరు పార్ట్సు ఇంకొకదానికి మార్చడంవల్ల ఉత్పత్తికి

అంతరాయం జరుగుతున్నది అందుకని యీరకమైన చర్యలను ప్రభుత్వమే అరికట్టాలి. అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకునేబదులు వీటిని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది
12.40 పబ్లిక్ సెక్టార్‌ను ప్రైవేటుపరం చేయకుండా దాని ఉత్పత్తిదారులు,
మ. ముడిసరుకులను ఉత్పత్తి చేసే రైతాంగానికి అందులో భాగస్వామ్యం కల్పించాలి. రాష్ట్ర వ్యవసాయ రంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్నటువంటి సంక్షోభాల ప్రభావమే ఈ పబ్లిక్ సెక్టార్‌మీద పడుతున్నది. దీనికి ప్రధాన కారణం 1991లో ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాలని చెప్పక తప్పదు ప్రైవేటీకరణ పేరుతో, నూతన పారిశ్రామిక ఆర్థిక విధానాల పేరుతో పబ్లిక్ సెక్టారులో వున్నటువంటి పరిశ్రమలను దెబ్బతీయాలనే ఆలోచన దురదృష్టకరమయినది. ప్రపంచబ్యాంకు విషయాలకు సంబంధించిగాని, లేదా వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌గురించి గాని పార్లమెంట్ ఆమోదం పొందకుండా, ప్రపంచ వాణిజ్య సంస్థలో....

(అంతరాయం)

సభను కంట్రోలు చేయండి మేడమ్, ఇది అందరికి సంబంధించిన విషయం, అందరూ వినాలి. ఎవరూ దీనిమీద దృష్టి పెట్టకుండా, ఎవరి ఆలోచనల్లో వారుంటే, మేము ఎవరికి చెప్పుకోవాలి.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

అందుచేత ఈ సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన తర్వాత దాని ప్రభావం రైతుల మీదేకాదు, పరిశ్రమల్లో పని చేస్తున్నటువంటి కార్మికుల మీద కూడా పడింది. రైతులు పండించినటువంటి వ్యవసాయ ఉత్పత్తులకు (చెరకు) సరైన ధర వుండదు అదేవిధంగా పంచదార మార్కెట్‌లోకి వచ్చి నప్పటికి ప్రైవేటు రేట్లు విపరీతంగా ఆకాశాన్ని తాకుతున్నాయి. ముడిసరుకులను ఉత్పత్తి చేసిన రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదు. చెరకును పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. రైతులు అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవలసి వస్తోంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని, సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టును ఏమాత్రం ఆమోదించకుండా దాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దాన్ని అమలు చేస్తే, కార్మికులేగాకుండా రైతులు కూడా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ చక్కెర ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో సంబంధిత మినిష్టర్‌గారు చెప్పాలని కోరుతున్నాను. పాలకొల్లు, గురజాల, కడప తదితర ప్రాంతాలలో యిప్పటికే కొన్ని ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. ఈ ఫ్యాక్టరీలను తెరిపిస్తారా లేక ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం జరుగుతుందా అనే విషయాన్ని సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, ఆంధ్రదేశంలోని ఈ చక్కెర పరిశ్రమను గురించి చాలా లోతుగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. మన ఆంధ్ర రాష్ట్ర రైతుల

భవిష్యత్తుగానీ, వారి సంపాదన పెంచుకోవడానికిగానీ, అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఆదాయం పెరగడానికి సంబంధించిన విషయాలన్నీ కూడా ఈ చక్కెర పరిశ్రమయొక్క భవిష్యత్తుమీద ఆధారపడి వున్నాయనే విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాలని మనవి చేసుకుంటున్నాను.

మాజీ ఎం.పి. బాగారెడ్డిగారు అధ్యక్షులుగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రదేశంలో, చక్కెర పరిశ్రమ అభివృద్ధికి చాలా సూచనలు చేసింది. ఆ సూచనలను మన రాష్ట్ర ప్రభుత్వం యిప్పటివరకు అమలుజరుపలేదు. అమలు జరుపని కారణంగా ఈరోజు చక్కెర పరిశ్రమ ఆంధ్రదేశంలో సంక్షోభంలో కూరుకపోయిందనే విషయాన్ని యిక్కడ మనవి చేస్తున్నాను. బాగారెడ్డి కమిటీ చేసిన సూచన ప్రకారం నేను ఒక విషయాన్ని మీదృష్టికి తీసుకవస్తున్నాను. ఒక టన్ను మొలాసిస్ నుంచి 240 లీటర్ల ఆల్కాహాలు వస్తుంది. ఈ 240 లీటర్లను జనానికి త్రాగించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 2.16 లక్షల ఆదాయం వస్తుంది. 1990లో ఆవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.632 కోట్ల ఆదాయం వచ్చిందని ఆరోజు బాగారెడ్డి తన రిపోర్టులో పేర్కొన్నారు. మద్యనిషేధాన్ని సడలించడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 17 వందల కోట్లు వస్తాయని చెప్పారు. ఈ 17 వందలకోట్ల రూపాయలు ఈ మొలాసిస్ నుంచే వస్తుందనే విషయాన్ని మన వ్యవసాయా శాఖామాత్యులు గుర్తించవలసిన అవసరం వుందని నేను విన్నవిస్తున్నాను. ఈరోజు ఆంధ్రదేశంలో వుండే 34 చక్కెర కర్మాగారాలలో 11 ప్రైవేటు రంగంలో వున్నాయి. ఈ 11 ఫ్యాక్టరీలు దాదాపు సగం చెరకును క్రష్ చేయగలుగుతున్నాయి. అయితే కోఆపరేటివ్ సంస్థల క్రింద వుండే 14 ఫ్యాక్టరీలుగానీ, ప్రభుత్వం రంగంలో వుండే 7 ఫ్యాక్టరీలుగాని కలిసి కేవలం సగం చెరకును క్రషింగ్ చేస్తున్నాయి. బాగారెడ్డి కమిటీ సూచనప్రకారం ఏదయినా ఒక యూనిట్‌గా 2500 టి.సి.డి. (క్రషింగ్ కెపాసిటీ పర్ డే) వుంటే, దాన్ని ఎకానామిక్ యూనిట్‌గా చెప్పడం జరుగుతుంది. ఒక ఫ్యాక్టరీ కెపాసిటీని 2500 టన్నులకు పెంచారు, మరొక ఫ్యాక్టరీ కెపాసిటీను 16 వందలకు పెంచారు, మిగతా ఫ్యాక్టరీల కెపాసిటీ వెయ్యి నుంచి పన్నెండు వందల దాకానే వుంది. వాటినుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ, మన రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంవల్ల టి.సి.డి. సామర్థ పెరగని పరిస్థితి వుంది. చక్కెర ఫ్యాక్టరీల సామర్థతను పెంచాలని మేము చెబుతున్నాము. ప్రైవేటు రంగంలో చక్కెర ఫ్యాక్టరీలకు అనుమతినిచ్చి, వాటి సామర్థతను పెంచుతున్నారే తప్ప పబ్లిక్ సెక్టారులోని వాటిని పట్టించుకోవడంలేదు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతుల పట్ల ప్రభుత్వం అనాథ బిడ్డల వైఖరి వహిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఏమంటే సుబ్రమణ్యం కమిటీ చేసినటువంటి సూచనలు. సుబ్రమణ్యంగారు అభివృద్ధి నిరోధక భావాలుగల మనిషి, ప్రైవేటు పెట్టుబడిదారులకు ఆయన అనుకూలుడు. ఆయన భావాలన్నీ కూడా ప్రైవేటు రంగానికి ఉపయోగపడేవే. ఆయన ఫ్యాక్టరీలను మూడు కేటగిరీలు చేశారు. లాభాల్లో నడుస్తున్నవి, బాకీలు వాయిదాలలో చెల్లించి అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం వున్నవి, ఎందుకు పనికి రానివన్నీ మూడు రకాలుగా చేశారు. ఈ విభజనలో, మొదటి తరహావి తమ కాళ్లమీద తాము నిలబడగలవు, అయితే రెండు, మూడు

తరహాలవాటికి ప్రభుత్వం మద్దతును యివ్వవలసిన అవసరం వుంది. మద్దతును యివ్వడానికి బదులు, అవి మూతపడడానికి అవకాశం కల్పించి నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం వుందని చెప్పక తప్పదు. ప్రతిఏటా గవర్నమెంట్‌కు చక్కెర ఫ్యాక్టరీలవల్ల వచ్చే మొలాసిస్ ద్వారా కొన్ని కోట్ల రూపాయలు వస్తున్నాయి. అటువంటపుడు, రెండు మూడు ఫ్యాక్టరీలు కొన్ని కారణాలవల్ల పనిచేయకపోతే వాటిని మూసివేయడం సరైన పద్ధతికాదు. వాటికి నోమత, మద్దతు కల్పించి, అవసరం అయితే షార్ట్‌టెర్మ్ లోన్లు, సాఫ్ట్‌లోన్లు, మొదలైనవి యిచ్చి, అవి నడవడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా క్రషింగ్ కెపాసిటీని 2500 టన్నులకు పెంచుకున్నట్లయితే యింకా ఎక్కువ మంది రైతులను షేర్‌హోల్డర్స్‌గా చేర్చుకోవడానికి, చెరకు సాగుబడి విస్తీర్ణం ఎక్కువై, తద్వారా రైతుల ఆదాయం, వారి ఆర్థిక జీవన పరిస్థితులు మెరుగుపడడానికి

12:50 మ: అవకాశం వుంటుంది. ఈ పాయింట్స్‌ను రాష్ట్రప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఇన్నాళ్లూ నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందని చెప్పకతప్పదు. పరోక్షంగా వచ్చే ఆదాయం వందల కోట్ల రూపాయలు వున్నప్పటికీ, చక్కెర పరిశ్రమను, ముఖ్యంగా కోఆపరేటివ్ రంగంలో వున్న చక్కెర పరిశ్రమను నిలబెట్టడంలో రాష్ట్రప్రభుత్వం ఒక రకంగా చిన్నచూపు చూస్తున్నది. నిలబెట్టడానికి అవసరమైన ఏర్పాట్లు ఏవీ చేయలేదనేది నేను స్పష్టంగా చెప్పవలసి వుంటుంది. అదే విధంగా ఎడ్వయిజ్ కేన్ ప్రైస్‌ను సెంట్రల్ గవర్నమెంట్ గత మూడు సంవత్సరాలుగా పెంచకుండా అదేమాదిరిగా వుంచింది. ఎడ్వయిజ్ కేన్ ప్రైస్‌ను సెంట్రల్ గవర్నమెంట్ గత మూడు సంవత్సరాలుగా పెంచకుండా అదేమాదిరిగా ఉంచింది ఎడ్వయిజ్ కేన్ ప్రైస్‌ను రూ.42.80గానే కేంద్రం నిర్ణయించింది. ఈ సంవత్సరం జనవరిలో దిగిపోయిన యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం కూడా గత రెండేళ్ల మాదిరిగానే రూ.42.80 గానే ఆమోదించింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. వ్యవసాయపు ఖర్చులు పెరుగుతున్నాయి. పెట్టుబడి పెరుగుతున్నది. ఆ విధంగా పెరుగుతున్న సందర్భంలో కూడా కేంద్రప్రభుత్వం ఎడ్వయిజ్ కేన్ ప్రైస్‌ను, స్టేట్యుటరీ మినిమం ప్రైస్ రూ. 42.80గా వుంచడం దురదృష్టకరం. ఈ విషయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి గతంలోనే తీసుకువచ్చినా యింతవరకు స్టేట్యుటరీ మినిమం ప్రైస్‌ను పెంచడానికి చర్యలు చేపట్టినట్లుగా మా దృష్టికి రాలేదు. ఇది చాలా దారుణమైన విషయం. రాష్ట్రంలో కేన్ ఎడ్వయిజ్ ప్రైస్ సిస్టం వుంది. గత మూడేళ్ళుగా ఏమాత్రం పెంపుదల లేకుండా, గతంలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తున్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి రైతులకొరకు ఎడ్వయిజ్ ప్రైస్ పెంపుదల చేయడానికి వీలుగా ఏమి చర్యలు తీసుకున్నదీ మంత్రిగారు చెప్పవలసిన అవసరం వున్నది. ఎందుకంటే ఈనాడు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ పరిస్థితి బాగాలేదు. వాటి మేనేజ్‌మెంట్ బాగాలేదు. అవి సరిగా లేని కారణంగా చెరుకు వేసిన రైతులు అనేక యిబ్బందులపాలవుతున్నారు. సరియగు గిట్టుబాటు ధర వారికి లభించడం లేదు. ఆ రకంగా రైతులు చెరుకు పంట నుండి వేరే పంటకు మారే ప్రమాదం వుంది. ఆ పరిస్థితి వచ్చినట్లయితే మొత్తం మన రాష్ట్రంలో వుండే ఒకటి రెండు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ తప్ప మిగతావి మూతపడే అవకాశం వుంటుంది. వాటి స్థానాన్ని ప్రైవేట్ షుగర్ ఫ్యాక్టరీస్ యజమానులు

ఆక్రమించుకొని, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ను సర్వనాశనం చేసి రూపుమాపడానికి వీలుగా పరిస్థితులు వున్నాయి. వచ్చే నాలుగేళ్లలో ఈ పరిణామాలు రాకపోతే ఒకరకంగా బాధ్యత వహిస్తాను. నేను ఎంతో బాధ్యతతో చెబుతున్నాను. ఆ రకంగా ప్రైవేటుపరం కాకుండా, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ సర్వనాశనమై, రూపుమాసిపోకుండా నిలబడడానికి రాష్ట్రప్రభుత్వం కొన్ని తక్షణ చర్యలు చేపట్టాలని నేను తమద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మొదటి చర్య ఏమంటే మొత్తం షుగర్ ఫ్యాక్టరీస్ మేనేజ్‌మెంట్, వాటి నిర్వహణను స్ట్రీమ్‌లైన్ చేయాలి. ఈనాడు షుగర్ ఫ్యాక్టరీస్ మేనేజ్‌మెంట్ అస్తవ్యస్తంగా వుంది. కావాలంటే వివరాలు చెప్పగలను. షుగర్ ఫ్యాక్టరీస్ ప్రతినిధులతో మంత్రిగారి ఛాంబర్‌లో మీటింగ్ ఏర్పాటు చేస్తే వివరాలు చెబుతాను. షుగర్ ఫ్యాక్టరీల నిర్వహణ అస్తవ్యస్తంగా వుండడంవల్ల నష్టాలు ఏర్పడే అవకాశం వుంది. విపరీతమైన కరప్షన్, అవినీతితో ఒక పద్ధతి లేకుండా వాటి నిర్వహణ వుంది. ఆ విధంగా షుగర్ ఫ్యాక్టరీల నిర్వహణ అస్తవ్యస్తంగా, అవినీతితో కూడి వుంది. ఫ్యాక్టరీస్ దురవస్థకు గురియగుచున్నాయి. దీన్ని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకించి చక్కెర శాఖామాత్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుందని మీకు మనవి చేస్తున్నాను. ఇంకా చాలా విషయాలు వున్నాయి.

ఛైర్మన్:- డిమాండ్ సందర్భంగా చెప్పవచ్చు. ఇప్పుడు త్వరగా ముగించండి.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, చాలా కీలక విషయాలు వున్నాయి. చక్కెర పరిశ్రమ అభివృద్ధికి, రైతాంగం బాగుపడడానికి, ఆంధ్ర రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నేను చేసే సూచనలు ఉపయోగపడతాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఒకటి – చక్కెర ఫ్యాక్టరీల నిర్వహణ సరిగా లేదు. రెండు – చక్కెర ఫ్యాక్టరీలను అజమాయిషీ చేసే డైరెక్టరేట్‌లో కూడా సమూలమైన మార్పులు రావాలి. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో జరిగే అవినీతిలో వారికి కూడా భాగం వుంది. నేను రుజువు చేస్తాను. అవినీతిలో పాలుపంచుకొని, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ యొక్క ఆర్థిక పరిస్థితిని దెబ్బతీయడానికి డైరెక్టరేట్ దోహదం చేస్తోంది. డైరెక్టరేట్ కూడా అవినీతిలో కూరుకుపోయింది. దాన్ని ప్రక్షాళన చేయాలని మనవి చేస్తున్నాను. షుగర్ ఫ్యాక్టరీస్ యొక్క క్రషింగ్ కెపాసిటీ పర్ డే 2500 టన్నులకు పెంచాలని బాగారెడ్డి కమిటీ చెప్పింది. ఆ ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుండగా ఆమోదించింది. ఇప్పటికి ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు దాటిపోయినా అమలుజరపడంలో విపరీతమైన జాప్యం చేస్తోంది. ఈ జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రత్యేకించి మంత్రివర్యులు దీని విషయంలో శ్రద్ధ చూపాలని నేను కోరుతున్నాను. శ్రద్ధ చూపి వుంటే క్రషింగ్ కెపాసిటీ 2500 టన్నులకు పెరిగి వాటి ఆర్థిక పరిస్థితి మెరుగుపడి వుండేది. తద్వారా చెరకు పండించే భూముల విస్తీర్ణం పెరిగి వుండేది. చెరకు ఉత్పత్తి కూడా పెరిగి వుండేది. రైతుల ఆర్థిక పరిస్థితి,

కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ ఆర్థికపరిస్థితి, తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడేది. ఈ చర్యలు చేపట్టడంలో జరిగిన జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకించి మంత్రిగారు బాధ్యత వహించవలసి వుంటుందని నేను చెబుతున్నాను. అంతేకాదు, ప్రైవేట్ షుగర్ ఫ్యాక్టరీస్‌కు సంబంధించి 'భార్గవ' ఫార్ములా ప్రకారం రైతులకు ధర చెల్లిస్తున్నారా? చెల్లించడంలేదు. నెల్లూరు జిల్లాలో యం.పి. షుగర్స్ వుంది. అక్కడి రైతులు ఎంతో యిబ్బందిపడుతున్నారు. ఆ ఫ్యాక్టరీకి రైతులు చెరుకును తోలితే టన్నుకు రూ. 200 కంటే ఎక్కువ యివ్వము అని నోటీసుపెట్టడం జరిగింది. రైతులు 'అలో లక్ష్మణా' అని ఏడుస్తున్నారు. ఇంతవరకు ప్రభుత్వం కానీ, అధికారులు కానీ జోక్యం చేసుకొని రైతులకు సక్రమమైన ధర చెల్లించే ఏర్పాటు చేయలేకపోయారు. దీని విషయం ప్రత్యేకించి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 'భార్గవ' ఫార్ములా ప్రకారం వచ్చిన దిగుబడిని బట్టి రైతులకు 8.5 శాతంమీద, ప్రభుత్వం నిర్ణయించిన రేటు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎడ్వయిజ్డ్ ప్రైస్, వీటిని కలుపుకొని ప్రైవేటు పెట్టుబడిదారులు, షుగర్ ఫ్యాక్టరీల యాజమాన్యం రైతులకు చెల్లించేట్లు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసి వుంటుందనేది తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

1.00 మ.

అధ్యక్షా, ఈ సంవత్సరం షుగర్ ఫ్యాక్టరీలో క్రష్ చేసే షుగర్‌కేన్ యొక్క ఏవరేజ్ రికవరీ పడిపోయింది. ఇప్పుడు 8.8 శాతం సగటున ఉంది. క్రషింగ్ సీజన్ అయిపోయేసరికి అది ఏ 7, 7 5 శాతం కాడికి ఆగిపోతుందోమో తెలియని పరిస్థితి ఉంది. దీనికి కారణం ప్రభుత్వం ముందుగానే ఊహించకపోయి ఉండవచ్చు. రికవరీ పడిపోయిదంటే, మొత్తం ఆసియా ఖండమే పడిపోతుందేమోనని సమాధానం చెపుతున్నారు. ఒప్పుకొందాం – ఆసియా ఖండంలో వచ్చిన వాతావరణ మార్పులవల్ల మన రాష్ట్రంలో రికవరీ యావరేజ్ పడిపోయిందని కాసేపు వాస్తవం అని అనుకొన్నప్పటికీ ఈ రికవరీ పడిపోయిన స్థితిలో 7.5 శాతం రికవరీ వచ్చిన తరువాత, వచ్చే సంవత్సరం ఏ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ అయినా ఆర్థికస్తోమతు కలిగి, అసలు నడవడానికి అవకాశం ఉంటుందా? అవన్నీ మంత్రిగారు ఆలోచించి, వాటిని నిలబెట్టేందుకు ప్రతిపాదనలు చేశారా అని ప్రశ్నిస్తున్నాను...... అధ్యక్షా, ఇంకా రెండు, మూడు పాయింట్లున్నాయి. ఒకటి, పర్చేజ్ ట్యాక్స్. అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే ఎక్కువ చేశారు. 16 రూ.ల నుండి 30 రూ.లకు పెంచమని బాగారెడ్డి కమిటీ రికమెండ్ చేసింది. అయితే 30 రూ.ల నుండి ఒకటే తూరి 90 రూ.లకు పెంచారు. తరువాత దానిని 60 రూ.లకు తగ్గించారు. ఈ 60 రూ.లు అన్నది దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే విపరీతంగా పర్చేజ్ ట్యాక్స్ మన రాష్ట్రంలోనే వసూలు చేస్తున్నారు. నేను ఒక విషయం చెపుతున్నాను. అధ్యక్షా, ఈ సంవత్సరం రికవరీ పడిపోయిన సందర్భంలో అయినా ఈ పర్చేజ్ ట్యాక్స్‌ను ముదరా ఇచ్చి, రైతుల యొక్క ఆర్థిక స్తోమతు కాపాడటానికి ప్రభుత్వం ఏమైన ఆలోచన చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో కొంత కేటాయించడం బాగుంటుంది. ఈ చక్కెర పరిశ్రమద్వారా దాదాపు 1700 కోట్ల రూ.లు మన ఎక్స్‌చెకర్‌కు ఆదాయం

వస్తున్నది. ఇందులో కనీసం 15 కోట్ల రూ. లు అయినా ఈ రికవరీ పడిపోయిన సందర్భంలో కేటాయించి, సబ్సిడీలు ఇచ్చి కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నడిచే దానికి అవసరమైన ఏర్పాటు చేయాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధమైన ఆలోచన ఏమైన ఉందా అని అడుగుతున్నాను అదే విధంగా పర్చేజ్ ట్యాక్స్‌ను 15 రూ. లు చొప్పున తోకకీగా వసూలుచేసి, మిగతా అంతా రద్దు చేయాలని నేను సూచిస్తున్నాను అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ క్రిందగాని, షుగర్ మీద వేసే సెస్ గానీ, దాదాపు ప్రతి ఏటా 300 కోట్ల రూ. లు వసూలు చేస్తున్నది దేశం మొత్తంమీద. దీంట్లో నుండి సబ్సిడీ ఇచ్చి రికవరీ తగ్గిపోయిన సందర్భాల్లో మినమమ్ ప్రైజ్‌ను, స్టాట్యుటరి ప్రైజ్‌ను పెంచె దానికి మంత్రిగారు కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి, ఆ విధంగా పెంపుదలకై కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆఖరుగా నేను చెప్పేది – ఈ షుగర్ ఫ్యాక్టరీలలో ఆర్థిక స్థోమతు లేని చోట కార్మికులకు సకాలంలో జీతాలివ్వడంలేదు. కాబట్టి వారికి రాష్ట్ర ప్రభుత్వం, ఇతర బ్యాంకుల ద్వారాగాని లేక సబ్సిడీలు ఇచ్చిగాని వాటికి ఆర్థిక స్థోమతు కల్పించి, ఆ రకంగా కార్మికులకు జీతాలు ఇప్పించాలని కోరుతున్నాను. ఈ చెక్కర పరిశ్రమ అనేది బంగారు గుడ్లు పెట్టే బాతుల సముదాయం. దానిని చెడగొట్టేస్తే, షుగర్ ఇండస్ట్రీ మన రాష్ట్రంలో ఉండదు. మంత్రిగారు చక్కెరలో మునిగిపోయి చాల నిర్లిప్తంగా అయిపోయారని నా అభిప్రాయం. ఆ విధంగా కాకుండా దీనిని సీరియస్‌గా తీసుకొని చేయగలరన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ, నేను చెప్పినటువంటి సూచనల్ని దృష్టిలో ఉంచుకొని మన ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేకించి కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల యొక్క పరిస్థితిని మెరుగుచేసే దానికి ఒక నిర్ణయం తీసుకొని, దానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– అధ్యక్షా, మీకు తెలియంది కాదు – ఈనాడు రాష్ట్రంలో రైతాంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని పోవాలనే భావంతో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీలను నెలకొల్పిన విషయం మీకు తెలిసిందే. దురదృష్టం ఏమిటంటే అన్నదాతలుగా పేరుగాంచిన ఆంధ్ర రైతాంగం ఈనాడు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణివల్ల షుగర్ ఫ్యాక్టరీలను అమ్మకాలకు పెట్టడంవల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అదే విధంగా ఫ్యాక్టరీల యాజమాన్యాలు రైతులకు చెల్లించవలసిన బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంవల్ల, రైతులు సరిగా పంటలు పండించకపోవడం వల్ల, సరైన విధంగా ఉత్పత్తి రాకపోవడంవల్ల కూడ ఈనాడు రైతాంగం ఇబ్బంది పడుతున్న విషయం మీకు తెలుసు. వెనుకబడిన తెలంగాణలో రైతులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో కరీంనగర్ జిల్లాలో మెట్‌పల్లివద్ద ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ నెలకొల్పడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో నడిచేటటువంటి అన్ని చక్కెర మిల్లుల కంటే ఈ ముత్యంపేట షుగర్

ఫ్యాక్టరీ ప్రాఫిట్‌లో ఉన్న మాట వాస్తవం. దాని యొక్క క్రషింగ్ కెపాసిటీని పెంచి, రైతాంగాన్ని ఆదుకోవాలని చెప్పి, ఫ్యాక్టరీ యొక్క క్రషింగ్ కెపాసిటీని పెంచడం జరిగింది. అయితే పెంచిన తరువాత అనుకొన్న రీతిలో ఆదాయం రావడంలేదనే భావంతో, ఎన్.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో నడుస్తున్న ఇతర షుగర్ ఫ్యాక్టరీల నష్టాన్ని పూడ్చుకోవడానికి కొన్ని మిల్లులను అమ్మకాలకు పెట్టాలని భావించారు. అందులో భాగంగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ, వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని హిందూపూర్ షుగర్ ఫ్యాక్టరీలను అమ్మకానికి పెడుతున్నాం అన్న మాట ప్రకటించడంతో రైతాంగం ఆందోళన చెంది వాటిని అమ్మవద్దంటూ ఆందోళన, ఉద్యమాలు లేవదీసిన విషయం మీకు తెలుసు. ఈ సంవత్సరం ఎన్.ఎస్ ఎఫ్. ఆధ్వర్యంలో చెరుకు పండించిన రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకపోవడంవల్ల రైతులు ఆందోళన చెందడమే కాక రెండు నెలల క్రిందట ముత్యంపేట ఫ్యాక్టరీకి చెరుకును పంపించే రైతాంగం అంతా వ్యవసాయశాఖ మంత్రిగారిని కలవడం, ఎన్.ఎస్.ఎఫ్., ఎం.డి.ని కలవడం జరిగింది. ఈ ఫస్ట్‌కి 5 కోట్ల రూ.లు ఇప్పిస్తామన్నారు. ఏ 5, 10 కోట్ల రూపాయలో కాదు. రైతాంగానికి మొత్తం బకాయిలు చెల్లించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని, తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దానికితోడు, ఇంకొక ముఖ్యమైన విషయం ఉంది. షుగర్ ఫ్యాక్టరీ యొక్క క్రషింగ్ కెపాసిటీ పెంచాలనే భావంతో కరీంనగర్ జిల్లాలోని ఎన్.ఎస్.ఎఫ్. యాజమాన్యం ఒక కరపత్రాన్ని ప్రచురించడం జరిగింది.

"ఎన్.ఎస్.ఎఫ్. కార్మిక, రైతు సోదరులకు విజ్ఞప్తి. ఇందుమూలంగా తెలియ చేయునది ఏమనగా ఫ్యాక్టరీ యాజమాన్యంవారు 1997–98 సీజన్‌కుగాను చెరుకు పండించడానికి ఆయకట్టు కల్పించడమైనది. అందుకుగాను ప్రతి ఎకరం పంటకు నాలుగు టన్నుల విత్తనం కొనుగోలుకు వడ్డీలేని లోన్ కల్పిస్తాం..." అని స్వయంగా ఎన్.ఎస్.ఎఫ్ కరపత్రాలు కొట్టించిన విషయాన్ని మీద్వారా తెలుపుకుంటున్నాను. ఆ కరపత్రాన్ని మీద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. ఆ విధంగా ప్రతి ఎకరానికి 2500 రూ.లు వడ్డీలేకుండా రుణం ఇప్పిస్తామని చెప్పారు. విత్తనంవేసి మూడునెలలు అవుతున్నా, ఇంతవరకు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రకటించినవిధంగా వారికి ఇవ్వవలసిన ఇంటరెస్టు ఫ్రీలోన్ సౌకర్యం కల్పించకుండా, వారిని ఇబ్బంది పెడుతున్న విషయాన్ని మీరు దృష్టిలో పెట్టుకోవాలి.
1-10 మ. ఈనాడు ఒకవైపు ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీలను అమ్మివేస్తామంటున్నారు. కాని రైతు షుగర్‌కేన్ పండించడానికి ముందుకు రావడమే గొప్ప విషయం. అటువంటప్పుడు రైతును ఆదుకోవడానికి, ప్రోత్సాహకాలను, సబ్సిడీలను ప్రకటించి అమలు చేయండి. చేయకుండా కేవలం ప్రకటనల రూపంగా వాటిని నిలుపుచేస్తే రైతాంగం

నష్టపోతోంది. ఇందాకా రామయ్యగారు చెప్పారు, ఈ సంవత్సరం రికవరీ శాతం కూడా పడిపోయింది. ప్రకృతివైపరీత్యాలవల్ల అయితేనేమి, మరి యితర కారణాలవల్ల అయితే నేమి 10.5 శాతం నుంచి 9.5 శాతానికి షుగర్ రికవరీ పడిపోయింది. దానిని బట్టి రేటు ఫిక్సు చేయండి. షుగర్ ఫ్యాక్టరీలను అమ్ముదామనే ఆలోచనను విరమించుకోండి. ఆ ఫ్యాక్టరీలు లాభాల బాటలో ఆదాయం తెచ్చే మార్గంలో నడిచేలా దృష్టిని కేంద్రీకరించండి.

రెండు అంశాలు క్లియర్‌గా చెబుతున్నాను. 1. చెరుకు రైతులకు చెందిన బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లించడానికి ప్రయత్నం చేయండి. విత్తనాలకు ఇంట్రెస్టు ఫ్రీ లోను యిచ్చి, ప్రతి ఎకరానికి 4 టన్నుల చొప్పున రూ. 2,800 వెంటనే యిప్పించి రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రయత్నం చేయండి. హిందూపూర్, మెట్‌పల్లి షుగర్ ఫ్యాక్టరీలను అమ్మే ప్రయత్నం విరమించుకోండి. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో వచ్చిన వాటిని అమ్మేద్దామనే దురాలోచనను విరమించుకోండి. రైతాంగాన్ని ఆదుకోవడం, ప్రోత్సహించడంవంటి ఆలోచన చేయాలని మనవి చేస్తూ, విజ్ఞాపన పత్రాన్ని మీద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీస్ గురించి గతంలో చాలాసార్లు మన హౌసులో చర్చకు వచ్చింది. షుగర్ మినిస్టరుగారు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందినవారు. పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఆంధ్రాషుగర్సు, కొవ్వూరు దగ్గరున్న చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ, భీమడోలు షుగర్ ఫ్యాక్టరీ కోఆపరేటివ్ సెక్టారులో వున్నాయి. దివాళాలో వున్నవి వున్నాయి. ముఖ్యంగా ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీస్ అన్నీ కూడా రూపాయలు మింటు చేస్తున్నాయి. ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీస్ కోట్లాది రూపాయలు లాభాలు గడిస్తున్నాయి. మరి ఎందుచేత కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ నష్టాలకు గురి అవుతున్నాయి? ఎందువల్ల కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ అమ్మివేసే పరిస్థితిలో వున్నాయి? ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాల పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. రైతాంగం అందులో పెట్టుబడులు పెట్టారు. షేర్ హోల్డర్సుకు రూపాయి కూడా తిరిగిరాదు. గవర్నమెంటు లోన్సు హారతికర్పూరం అయిపోతాయి. గతంలో 1974-75లో షుగర్ ఫ్యాక్టరీస్ గురించి చర్చ వచ్చినపుడు నేను ప్రముఖంగా పాల్గొన్నాను. పాలకొల్లు ఫ్యాక్టరీ దివాళా తీయడానికి కారణం ఆనాడు ఉన్న ఎం.డి. ఆనాడు వున్న బోర్డు ప్రధాన కారణం అని తేలిపోయింది. ప్రభుత్వం ఆడిట్ వారిని పంపించింది. పంపించగా కొన్ని కోట్ల రూపాయలు మేనేజిమెంటువల్ల నష్టం వచ్చినట్లు తేలింది. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ దివాళా తీయడానికి కారణం మేనేజిమెంటు. పాలకొల్లు ఫ్యాక్టరీ దివాళాకు ఎం.డి., బోర్డు ప్రధాన కారకులని గవర్నమెంటు వేసిన కమిటీ ఋజువు చేసింది. ఆనాడు క్రషింగ్ పర్ డే 2500 టన్నులు వుంటే గాని లాభం వుండదంటే ఆనాడు మొలాసిస్ మీద కంట్రోల్ వుండేది. కంట్రోల్ వుండటంవల్ల తక్కువ రేటు వుండటంవల్ల నష్టాలు వచ్చాయన్నది వాస్తవం. ఈనాడు మొలాసిస్‌మీద కంట్రోల్ లేదు. రూ. 2 వేలు కోట్లు రూ. 2500 కోట్లు కేవలం ఎక్సైజుమీదను, సారాయి మీదను ఆదాయం వస్తోందంటే దానికి కారణం

మొలాసిస్ అని మనవి చేస్తున్నాను. సేల్సుటాక్సు తరువాత ఎక్కువ ఆదాయాన్ని తెచ్చేది ఎక్సైజు మాత్రమేనని మనవి చేస్తున్నాను. ఎక్సైజు లైసెన్సు యివ్వడంవల్ల వచ్చే ఆదాయాన్ని తెచ్చేది ఎక్సైజు మాత్రమేనని మనవి చేస్తున్నాను. ఎక్సైజు లైసెన్సు యివ్వడంవల్ల వచ్చే బ్రాంది, సారా, చీప్ లిక్కర్లకు మొలాసిస్ బేసిస్‌గా వుంది. ఇది వాటికి బేసిక్ ఇన్‌గ్రేడియంట్. ఫ్యాక్టరీలో నాలుగున్నర శాతం మొలాసిస్ దిగుబడి వస్తుంది. లక్ష టన్నులు క్రష్ చేస్తే అందులో 444 వేల టన్నుల మొలాసిస్ ఉత్పత్తి అవుతుంది. ఈ షుగర్ ఫ్యాక్టరీస్‌ను బ్రతికించడానికి ప్రభుత్వానికి ఒక ఆలోచన వచ్చింది. ప్రతిదానికీ రెమిడీ ప్రైవేటైజేషను. ప్రయివేటు రంగంలో లాభాలు బాగా వస్తాయని వారి ఉద్దేశం. లక్షలాది ప్రైవేటు ఫ్యాక్టరీలు కూడా దివాళాలో వున్నాయి. ప్రైవేటు వారికి వీటిని అమ్మడం ద్వారా, ప్రైవేటీకరణ చేయడంద్వారా బ్రతికిస్తామని ప్రభుత్వం అనుకుంటే అది మన రాష్ట్రాభివృద్ధికి, రైతాంగం అభివృద్ధికి చాలా నష్టం. ఈ ఫ్యాక్టరీస్‌కు షుగర్‌కేన్ సప్లయి చేసే రైతాంగం ఆర్థిక పరిస్థితి చూస్తే, ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా రైతాంగం బాగా అభివృద్ధి చెందారంటే, కేన్ సప్లయి చేయడం ద్వారా, అనేక రకాలుగా లబ్ధి పొందారు. గ్రామాల అభివృద్ధి జరిగింది. దీనికి రెమిడీ బంగారు బాతు పీక పిసికివేయడం కాదు. పరిష్కార మార్గం ఆలోచించాలి. రైతుల పెట్టుబడితో నిర్మాణం చేసిన కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన మార్చుకోకపోతే రాష్ట్ర ఆర్థికాభివృద్ధి జరగదు కనుక ఆ ఆలోచనను విరమించుకోవాలని మనవి చేస్తున్నాను. వాటిని ప్రాక్టికల్‌గా బ్రతికించాలని మనవి చేస్తున్నాను. అన్ని ఫ్యాక్టరీలలోనూ ఓల్డ్ మెషినరీ వుంది. వాటిని రీప్లేస్ చేయాలి. టెక్నాలజీ మార్చాలి. కొత్త టెక్నాలజీ అప్లయి చేయాలి. ప్రభుత్వానికి మనసు వుండాలి, వుంటే మార్గం కనిపిస్తుంది. అమ్మ పడటం తేలికే, కాని నిర్మాణం చేయడమే కష్టం. నష్టాలలో వున్న ఫ్యాక్టరీలను వాటిని ఎట్లా మార్గంలో పెడదాం, ఎట్లా నష్టాలు తీరేలా సాల్వ్ చేద్దాం, ఏ విధంగా మార్కెట్‌లోకి వెడదాం, క్వాలిటీ సంపాదించి ఏ విధంగ నడిపిద్దాం అని ఆలోచించాలే తప్ప అమ్మకానికి పెట్టడం సరికాదు. జక్కా వెంకయ్యగారు యిందాక చెప్పారు. ఇవి గ్రామాల అభివృద్ధికి, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, రైతుల ఆర్థిక పరిపుష్టికి మాత్రమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి యివి వున్నాయి. రైతుల ఇన్‌వాల్వ్‌మెంటువుంది. రైతుల అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక వనరులను సృష్టించాలి. వీటిని బ్రతికించడానికి ఆలోచిస్తే మార్గం దొరుకుతుంది. ఇప్పటికే 4 షుగర్ ఫ్యాక్టరీలను మార్కెట్‌లో అమ్మకానికి పెట్టారు. కొనేవారు రావడంలేదు. సాధ్యమైనంతవరకూ వీటిని బ్రతికించడానికి చూడాలి. పరిస్థితులు మారేయి. రేటు బాగా పెరిగింది. డబ్బు ఖర్చు చేస్తే బ్రతుకుతాయి. వీటిల్లో వర్కర్సున్నారు. వాళ్లకు జీతాలివ్వడంలేదు. పాలకొల్లులో ఎన్నికల ముందు వాగ్దానం చేశారు. వేలాది కుటుంబాలు వీటిపై ఆధారపడి వున్నారు. వారికి ఆల్టర్‌నేటివ్ జాబ్సు చూపించాలి. కాంపెన్సేషన్ యివ్వాలి. కార్మికులకు ఉపాధి కల్పించాలి. షుగర్ ఫ్యాక్టరీలకు ఆర్థిక వనరులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలి. ఆ రకంగా రాష్ట్రంలో వున్న చెరుకు పండించే రైతాంగం యొక్క ఆర్థికాభివృద్ధికోసం, కామధేనువులాంటి వీటిని బ్రతికించడానికి కృషిచేసి, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌ను

రక్షించాలని వాటిని అమ్మడంకోసం కాకుండా ఎక్స్‌పాండు చేసే రీతిలో ఆర్థిక స్తోమతు, రక్షణ కల్పించాలని కోరుతూ నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.20 మ. శ్రీ దాడి వీరభద్రరావు (అనకాపల్లి):– అధ్యక్షా, ఈనాడు సహకార రంగంలో కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకొనే పద్ధతిలో లాభదాయకంగా నడిచే విధానం ఉండాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా మూసివేసిన ఫ్యాక్టరీలు తిరిగి నడపాలని రైతులు ప్రతిపాదించడం, అదేవిధంగా ప్రభుత్వం అటువంటి ఫ్యాక్టరీలను తిరిగి లాభదాయకమయిన పద్ధతిలో అవసరం అయితే ఆధునీకరణ చేసే విధానంలో నడపాలని నిర్ణయం తీసుకోవడం కూడా అందరికీ తెలిసినదే. అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీ విషయానికి వస్తే ఆధునీకరణ చేసి తిరిగి మంచి పద్ధతిలో నడిపించాలని ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది. కానీ కొందరు గౌరవసభ్యులు తెలియచేసినట్లు కమీషనరేట్ కార్యాలయంలో దీనికి తగినచర్యలు తీసుకోవడం జరగడంలేదు. కమీషనరేట్ కార్యాలయం కేవలం అవినీతి అక్రమాలకు నిలయంగా నడుస్తున్న విషయం చాలామంది దృష్టికి రావడం జరిగింది. ఈ విషయం గౌరవ మంత్రివర్యుల దృష్టికి తెస్తున్నాను. ఎన్ని ప్రతిపాదనలు పంపినా సకాలంలో చర్యలు తీసుకోక 4 సంవత్సరాలనుండి ఆధునీకరణ ఫైల్‌ను కమీషనరేట్ కార్యాలయంలో నడపడం జరుగుతోంది. ఇటీవల ఢిల్లీ పంపినప్పుడు వారు కొన్ని రిమార్కులు పాస్‌చేస్తే దానికి తగిన సమాధానం ఇంతవరకు ఇవ్వడం జరగలేదు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులలో కూడా అన్‌రెస్ట్‌ను ఈ కార్యాలయం సృష్టిస్తున్నది. సుమారు 25, 30 సంవత్సరాలనుండి సీజనల్ వర్కర్లుగా పని చేస్తున్నవారిని ఖాళీలు వుండి తక్కువ డిఫరెన్స్ ఆఫ్ పే ఉన్న పోస్టులలో అబ్జార్బ్ చేయకపోగా ఎవరో ఒకరిద్దరు కోర్టుకు వెళితే కోర్టులను మిస్‌లీడ్ చేసి వారికి ఫేవర్‌చేసి కోర్టుకువెళ్ళని వేలాది కార్మికులకు అన్యాయం చేసే పరిస్థితి ఉంది. కోర్టుకు వెళ్ళినవ్యక్తి తనకు అన్యాయం జరిగిందని మాత్రమే చెబుతారు. తనను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని చెబుతారు. తనకంటే సీనియర్స్ ఉన్నారని చెప్పరు. దానికి కావలసిన సమాచారం అందించ వలసిన బాధ్యత కార్యాలయంమీద వుంటుంది. ఆ రకమయిన సమాచారం ఇవ్వడంలో వారు విఫలం అవుతున్నారు. అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీలో పి.ఏ. పోస్టు కావాలని పెడితే దానికి తగిన క్వాలిఫికేషన్స్ లేకపోతే రిజెక్ట్ చేయడం జరిగిందని కోర్టుకు తెలియదు. అక్కడ ఫోర్జరీ సర్టిఫికెట్లు ప్రొడ్యూస్ చేస్తే వాటిని రహస్యంగా దాచి మిగిలినవారికి అన్యాయం చేసే పద్ధతిగా గ్రేడ్ 11 క్లర్క్ క్వాలిఫికేషన్ ఉంది. కాబట్టి అబ్జార్బ్ చేస్తున్నాము అని చెప్పడం జరిగింది. అది కూడా సీజన్‌లో, ఫ్యాక్టరీ నడుస్తున్నప్పుడు ఈ విధంగా చేసి సీనియర్స్‌కు అన్యాయం చేసి ఒకవిధమయిన అన్‌రెస్ట్ క్రియేట్ చేయడం జరిగిందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దయచేసి దీనిని వెరిఫై చేయాలి. కమీషనరేట్ కార్యాలయంలో క్రింద ఉన్న అధికారి ఈ విధంగా మొత్తం కమీషనరేట్‌ను కబ్జాచేసి ఆర్డర్స్ పాస్‌చేసే పరిస్థితిలో వున్నారు. దీనిపై చర్య తీసుకొని, కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో సీజనల్ వర్కర్లు పెర్మినెంట్ పోస్టులలో అబ్జర్బ్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని

కోరుతూ, రికవరీ విషయంలో 50, 60 వేల టన్నులు క్రషింగ్ చేసినా రికవరీ లేదు అనే పద్ధతిలో హెరాస్‌మెంట్ చేస్తున్నారు అధికారులు అక్కడ ప్రత్యేకశ్రద్ధ తీసుకొని 90 వేల టన్నులు జరిగేట్లు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అటువంటి అధికారులను కూడా నిరుత్సాహపరచే పద్ధతిలో హెరాస్‌మెంట్ చేసే పద్ధతిలో ప్రత్యేకమయిన నోటులు పంపి అన్‌రెస్ట్ క్రియేట్ చేయడం జరుగుతోంది ఇటువంటి కార్యక్రమం నిలుపుదల చేయడానికి గౌరవ మంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. ఆధునీకరణ చేయడానికి వచ్చిన ప్రతిపాదనలన్నీ 1, 2 నెలల్లో తగినచర్యలు తీసుకొని కార్మికులకు తగు న్యాయం చేయాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం రాష్ట్రంలోని చక్కెర రైతులను ఆదుకొంటుందని భావిస్తున్నాను. మా ప్రభుత్వం చక్కెర రైతులను ఆదుకోదు అంటే కూర్చుంటాను. అధ్యక్షా, దేశం మొత్తంమీద 1950-51లో ఉన్న చక్కెరఫ్యాక్టరీల సంఖ్య 138. 1995-96 సంవత్సరానికి అవి 415కు పెరిగాయి. మన రాష్ట్రంలో కోఆపరేటివ్ సెక్టారులో 18 ఫ్యాక్టరీలు, పబ్లిక్ సెక్టారులో 7, ప్రైవేటు యాజమాన్యం క్రింద 11 వున్నాయి. కొన్ని జిల్లాలలో చక్కెరఫ్యాక్టరీలు లేవని రైతులు బాధపడుతున్నారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో గత దశాబ్దం నుండి ఈ ప్రభుత్వంగానీ, గత ప్రభుత్వం గానీ [illegible]బాద్‌లో షుగర్‌ఫ్యాక్టరీ తెస్తామని చెప్పినా ఇంతవరకు రాలేదు. జహీరాబాద్ అక్కడకు చాలాదూరం అవుతుందని అక్కడి రైతులు బాధపడుతున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ లాసులో వుంది కాబట్టి దానిని ప్రైవేటువారికి అమ్ముతారనే అనుమానం ఉంది. కార్మికులు ఆందోళన చేస్తున్నారు. పబ్లిక్ సెక్టారులో వున్న ఫ్యాక్టరీలను అమ్మివేయాలని సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టును ఆధారంచేసుకొని చెబుతున్నారు. ఇది మంచిదికాదు. అన్ని రోగాలకు జిందాతిలిస్మాత్ మందు అయినట్లుగా, అన్నింటికి సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టును వాడుతున్నారు ఇది మంచి పద్ధతికాదని తెలియజేస్తున్నాను. ప్రక్క రాష్ట్రం అయిన మహారాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా చక్కెర ఫ్యాక్టరీలను ఆదుకొంటోంది? మన బోర్డరు దగ్గరవున్న ప్రాంతాలనుండి రైతులు అక్కడకు చెరకు తీసుకొని వెళ్లడం జరుగుతోంది. రైతులను ఆదుకోడానికి మీరు చేస్తున్న సహాయ సహకారాలు చాలా తక్కువ. చెక్కరను పండించాలంటే నీటివసతి ఏర్పాటు మనం కల్పించవలసి ఉంది. నీటివసతి లేకపోతే చెరకు ఉత్పత్తి సరిగా వుండదు. చక్కెర ఫ్యాక్టరీలు రోజుకు 2,500 మెట్రిక్ టన్నులు క్రష్ చేయాలని ఉంటే రైతులనుండి పంట రావడంలేదు. కాబట్టి ఉత్పత్తి పెంచడానికి ప్రయత్నం చేయాలి. ప్రతిరోజూ కార్మికులకు పని కల్పించడానికి చెరకును ఫ్యాక్టరీలకు తరలించవలసిన అవసరం ఉన్నది. రైతులు చెరకు పంట వేసుకోవడానికి ఋణసౌకర్యం కల్పించనందుకు కూడా కొంత ఉత్పత్తి తగ్గుతున్నది. నీటివసతి లేక కొంత ఉత్పత్తి తగ్గుతున్నది. ఋణాలు లేకపోవడం, నీటివసతి లేకపోవడం ఈ రెండు రకాలయిన ఇబ్బందులకు రైతులు గురవుతున్నారు.

1.30 మ. కాబట్టి మన్న ఫ్యాక్టరీలను మూతవేయడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలలో భాగమే తప్ప మరొకటి కాదు. అందువల్ల ఫ్యాక్టరీలకు నష్టాలు వస్తున్నాయంటే కేవలం కార్మికులే కారణంకాదని అర్థం చేసుకోవాలి. ఫ్యాక్టరీలు నడవడానికి రైతులను ఎడ్యుకేట్‌చేసి, ప్రోత్సహించి చక్కెర ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి మనకు వుండదు. ప్రయివేటులో వుండే చక్కెర ఫ్యాక్టరీలలో 2,500, 5,000 టన్నులేకాకుండా 6,000 టన్నులవరకు క్రషింగ్ చేస్తున్నారు. వారు ముందుకు వెళుతున్నారు, కాని పబ్లిక్ సెక్టార్‌లో వుండే ఫ్యాక్టరీలు నష్టాలలో కూరుకుపోవడం మంచిదికాదు.

ఈ రోజు 33 చక్కెర ఫ్యాక్టరీలు నడుస్తున్నప్పటికీ 90 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల చెరకు గానుగ ఆడించినపుడు 87 లక్షల 31 వేల క్వింటాల్స్ దిగుబడి వస్తుంది. సగటు రేటు 9.51 వస్తుంది. అది నిజంగా లాభసాటే. నష్టమని చెప్పడంలేదు. ఈ లాభసాటి గురించి గతంలో బాగారెడ్డిగారి కమిటీ ఏర్పడింది. వారు చక్కెర ఫ్యాక్టరీల గురించి కొన్ని సూచనలు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన సూచనలు కూడా అమలుపరచ లేకపోతున్నారు. దానివల్ల రాష్ట్రంలో వున్న రైతులంతా దెబ్బతింటున్నారు. కేన్ అడ్వయిజరీ ప్రైస్‌ను ఇవ్వమని చెప్పారు. రైతు పండించిన పంటకు మద్దతు ధరను నిర్ణయించలేక పోతున్నాము. దానివల్ల కూడా ఇబ్బంది కలుగుతోంది. కేన్ అడ్వైజరీ ప్రైస్‌ను మనం ఇచ్చినపుడు రైతులు తప్పకుండా చెరకు పండించడానికి ముందుకు వచ్చి మనకు చెరకును అందిస్తారు. కాబట్టి వీరికి కేన్ అడ్వైజరీ ప్రైస్‌ను తప్పకుండా ఇవ్వాలి. అదే విధంగా ప్రభుత్వం కూడా మీరు ఇన్ని ఎకరాలలో పండించిన కేన్‌ను మేము తప్పకుండా క్రషింగ్‌కు తీసుకుంటామని రైతులకు హామీ ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో వారు పండించిన కేన్‌ను ఫ్యాక్టరీలవారు వాడుకోక పోవడంవల్ల అది ముదిరిపోయిన పరిస్థితి వచ్చింది. అటువంటి పరిస్థితులలో రైతు నష్టపోతాడు.

అందుచేత ముందుగా మీరు రైతులకు ఇన్ని ఎకరాలలో మీరు పంట వేస్తే మేము తీసుకుంటామనే హామీని ఇచ్చినట్లయితే వారు ఎక్కువ ఎకరాలలో పంట వేయడానికి ముందుకు వస్తారు. మీరు అటువంటిది ఏమీ చెప్పకుండా, వారికి సరైన మద్దతు ధర ఇవ్వకపోవడంవల్ల రైతులు నష్టపోయే పరిస్థితి వస్తోంది. అందుచేత వారికి కట్టెలు అమ్ముకునే ధర వస్తుంది తప్ప చక్కెర అమ్ముకునే ధరరాదు. ఆ విషయం గురించి మనం ఆలోచించాలి.

ఈనాడు రైతుల క్షేమతను పెంచడానికి మనం తీసుకున్న చర్యలు ఏమిటి? మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయితే, ఇన్నాళ్ళు మనం రైతే రాజు, రైతు దేశానికి వెన్నెముక అని చెబుతున్నప్పటికీ, ఆ రైతు నడ్డి విరుగుతున్నా మనం పట్టీ పట్టనట్లు వుంటున్నాము. ఈ రాష్ట్రంలో కోఆపరేటివ్ సెక్టార్ క్రింద ఎంత శ్రద్ధ

తీసుకోవాలో అంత శ్రద్ధ తీసుకోవడంలేదు. మహారాష్ట్రలో కాని, గుజరాత్‌లో కాని కోఆపరేటివ్ సెక్టార్ క్రింద చాలావరకు రైతులను ప్రోత్సహిస్తున్నారు. కాని మన రాష్ట్రంలో రైతులను, చక్కెర ఉత్పత్తి విషయంలో కాని, చెరకు ఉత్పత్తి విషయంలో కాని, పాల ఉత్పత్తుల విషయంలో కాని ప్రోత్సహించలేకపోతున్నాము. ప్రభుత్వం నడిపే డైరీ పరిశ్రమ కూడా మూసివేయబడే పరిస్థితికి దిగజారిపోయింది.

మన రాష్ట్రంలో ఏ రకంగా అయితే పంచవర్ష ప్రణాళికలద్వారా కోపరేటివ్ సెక్టార్‌ను పెంచుకోవాలని గతంలో నిర్ణయించామో, దానికి భిన్నంగా మన ప్రభుత్వం ఈనాడు చర్యలు తీసుకుంటోంది. అది మంచి పద్ధతికాదు. కోపరేటివ్ సెక్టార్‌ను పెంచడానికి ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలను అందించవలసినవి చాలా వున్నాయి. మీరు అది చేయకపోవడంవల్లనే చాలా ఇబ్బందులు వస్తున్నాయి. రైతులకు సరియైన సమయంలో రుణాలను ఇవ్వడంలేదు. పంటలు దెబ్బతిన్నపుడు రుణాల వసూలుకు ఒత్తిడి చేసే పరిస్థితి వస్తోంది. వారు ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పులుచేసి నష్టాలకు గురవుతున్నారు. ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థుల దగ్గరకు రుణాలకు వెళ్ళకుండా బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. వారికి హామీలు ఇవ్వాలి. 18 కోపరేటివ్ సెక్టార్‌లోని ఫ్యాక్టరీలలో 4 మూత పడ్డాయి. వీటిని అమ్మకుండా అక్కడ వుండేవర్కర్లనుకాని మేనేజ్‌మెంట్‌ను కాని ఒప్పించి 4 ఫ్యాక్టరీలను తెరిపించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి.

నిజాం షుగర్ ఫ్యాక్టరీని క్లోజ్ చేస్తారని, వాటి ఆస్తులను అమ్ముతారనే ప్రచారం కొనసాగుతోంది. కాని ఆ విధంగా అమ్మకుండా నిజాం షుగర్ ఫ్యాక్టరీకి చెందిన వాటిని ఏ ఒక్క యూనిట్‌ను అమ్మము, స్థిరాస్థులను కాపాడతాము, వర్కర్లకు పని కల్పిస్తామనే హామీ ఇవ్వాలి. రైతులకు బకాయిలు చెల్లించాలి.

రైతులకు బకాయిలను చెల్లించేటందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోందో చెప్పలేదు. చక్కెర ఫ్యాక్టరీలవల్ల ఎంతో చక్కెర ఉత్పత్తి చేయగలుగుతోంది. రైతులను మనం ఆదుకోగలుగుతున్నామా? చక్కెర ధర రోజు రోజుకూ పెరిగిపోతోంది. బ్లాకు మార్కెట్‌లో రూ. 15, 20 లకు అమ్మే పరిస్థితి వస్తోంది. ఈ చక్కెర రేట్లు స్థిరీకరించడానికి చెరకు పంటకు కనీస మద్ధతు ధరను నిర్ణయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే బాగుంటుందని మనవి చేస్తూ, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, వినియోగదారులకు సరసమైన ధరకు చక్కెరను ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావాలని, ఫ్యాక్టరీలు మూతపడకుండా చూడాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీని క్లోజ్ చేయకుండా చూడాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వ రంగంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీకి 7 యూనిట్లు వున్నాయి. ఈ ఏడింటిలో 3 ఫ్యాక్టరీలను అమ్మాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

హిందూపురం ఫ్యాక్టరీని అమ్మేసారు, మిర్యాలగూడా ఫ్యాక్టరీని అమ్మడానికి బేరం పెట్టి, ఎవరూ కొనడానికి ముందుకు రాకపోతే దానికి ఈ మధ్యనే లే-ఆఫ్ ప్రకటించడం జరిగింది. ఎన్.ఎస్.ఎఫ్. యొక్క యూనిట్లను ఒక్కొక్కటిగా అన్నిటినీ అమ్మివేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

మా నియోజకవర్గంలోని మిర్యాలగూడాలో వున్న ఫ్యాక్టరీని సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనాడు, అక్కడ స్థాపించడం జరిగింది. కానీ ఆ ఫ్యాక్టరీ అభివృద్ధి కావడానికి, చెరకు పండించడానికి కావలసిన ప్రోత్సాహాన్ని రైతులకు కావలసిన విధంగా ప్రభుత్వం నుండి కానీ, అదే విధంగా మేనేజ్‌మెంట్ వైపునుండి కానీ ఏరకంగానూ అందించకపోవడంవల్ల అక్కడ ఆ రకమైన పరిస్థితి రావడంజరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అనేకసార్లు రైతులు ఇక్కడకు వచ్చి అనేకసార్లు ముఖ్యమంత్రిగారికి, గౌరవనీయులైన విద్యాధరరావుగారికి మొరపెట్టుకున్నారు. అయ్యా, ఫ్యాక్టరీ నడవాలంటే, నిలబడాలంటే, చెరకు పండించడానికి రైతులు ముందుకు రావాలి. వారు ముందుకు రావాలంటే అక్కడ ప్రత్యేకంగా కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ సదుపాయాలు ఏర్పాటుచేయాలని చెప్పడం జరిగింది.

ఆ ఫ్యాక్టరీ చుట్టుప్రక్కల కొన్ని వాగులున్నాయి. ఆ వాగులనుండి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసినట్లయితే, 4 లేక 5 వేల ఎకరాలలో చెరకు పండించడానికి రైతులు సిద్ధంగా వున్నారు. ఎక్కువ అక్కరలేదు, 1, 2 కోట్ల రూపాయలు ఫ్యాక్టరీ అభివృద్ధికొరకు, చెరకు అభివృద్ధికొరకు ప్రభుత్వం నుండి ఇవ్వండని ఎన్నోమార్లు కోరినప్పటికీ ఒక్క పైసా కూడా ఇవ్వడం జరగలేదు. పైగా మేము ప్రత్యేకంగా కొన్ని గ్రామాలకు వెళ్ళి రైతులను ఆర్గనైజ్‌చేసి వారిని ప్రోత్సహించి వారిచేత చెరకు వేయించడం జరిగింది. అదే సందర్భంలో క్యాబినెట్ ఒక డెసిషన్ తీసుకుంది. మిర్యాలగూడా, మెట్‌పల్లి, హిందూపురం ఫ్యాక్టరీలను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం ప్రకటన రావడంతో చెరకువేసిన రైతులు కూడా వెనకడుగు వేయడం జరిగింది.

ఆ రకంగా ఆ ఫ్యాక్టరీలను అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రయత్నం ప్రభుత్వ పరంగా కానీ, లేక మేనేజ్‌మెంట్ వైపునుంచి కానీ చెయ్యలేదు. వాటిని అమ్మడానికి కొనుక్కున్నారే తప్ప, వాటిని అభివృద్ధి చేయడానికి ఆలోచించలేదు. ఆ కారణంగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీలో వున్న యూనిట్లు సిక్ అయ్యే పరిస్థితి వచ్చింది తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా సరే నిజాం షుగర్స్‌ను అమ్మడానికి కాకుండా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పూనుకున్నట్లయితే పరిస్థితి చక్కబడుతుంది. రైతులు అందరూ ఆందోళన చెందుతున్నారు.

మా మిర్యాలగూడాలో వుండే రైతులు అందరూ సమావేశమై ఈ ఫ్యాక్టరీ ఒట్.గ నుండి పోకుండా కాపాడుకోవాలి; మాకు కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వం ఇచ్చి సహకరించినట్లయితే 5,000 ఎకరాలలో చెరకు పండించడానికి సిద్ధంగా వున్నామని వారు

1.40 మ. నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ మధ్యనే 10,000 మంది మా ప్రాంతంలోని రైతులు సమావేశం జరిపి నిర్ణయం తీసుకొన్నారు. ప్రభుత్వం దీనిని ఆదుకోవాలి అని చూస్తున్నారని అనుకోవడంలేదు. ఇందుకుగాను ఏ ప్రయత్నం లేనందువల్ల, మన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఆలోచనలేదు. ఎంతసేపూ, అమ్మాలనే చూస్తున్నారు. సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద వెనకబడిన ప్రాంతాలను ఉద్దేశించి ఈ ఫ్యాక్టరీలన్నీ స్థాపించడం జరిగింది. ఆ ప్రాంతాలలో నిరుద్యోగ కార్మికులు, రైతులు ఈనాడు అపార్థం చేసుకునే పరిస్థితి ఉంది. వెనకబడిన ప్రాంతాలకు ఫ్యాక్టరీలు స్థాపించి అవి నడపకుండా తీసివేయడానికి అమ్మడానికి పూనుకుంటున్నారు. ఇది అన్యాయం. ఆ ప్రాంత ప్రజలను కాపాడాలని కోరుతున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీలన్నీ ఏ ఒక్కటి అమ్మడానికి పూనుకొకుండా లేఆఫ్‌ని ఎత్తివేయాలని, వాటిని అమ్మకుండా చూడాలని, అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాలనికోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:— ఏడుగురు గౌరవసభ్యులు ఈ నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌మీద మాట్లాడారు. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం సరయిన చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. మిత్రులు జీవన్‌రెడ్డిగారు కాంగ్రెస్ హాయంలో సరిగ్గా జరగలేదు కాబట్టి మేము వాటిని అమ్ముతున్నామని చెప్పకుండా తగు చర్యలు తీసుకుంటున్నాము అని అన్నారు. వారికే ముందే అనుమానం ఉంది. గతంలోని సంఘటనలు వారికి తెలుసు. ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కోఆపరేటివ్ రంగంలో, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ సంస్థని నిలబెట్టడంకోసం రైతులను ఆదుకునేందుకు తీసుకొన్న చర్యలు ఈ సభలోని గౌరవసభ్యులందరికి తెలిసినదే. వాస్తవాలను ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకుంటే ఈ రెజల్యూషన్‌ని వారు మూవ్ చేయవలసిన అవసరం లేదు.

ఈనాడు కోఆపరేటివ్ రంగంలో, 18 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్న సంగతి గౌరవసభ్యులకు తెలిసినదే. ఈ 18లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి నంద్యాల, గురజాల, పాలకొల్లు, కడప కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు మూతపడిన సంగతి, లేఆఫ్ ప్రకటించిన సంగతి గౌరవసభ్యులకు విదితమే. ఇటువంటప్పుడు, ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోలేదు, న్యాయం చేయలేదని చెప్పడంలో ఎంతవరకూ న్యాయం ఉంది. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ చూసినట్లయితే, 1988-89లో 43 శాతం యుటిలైజేషన్ ఉండినది. 89-90లో 40 శాతం, 92-93లో 36 శాతంవరకూ పడిపోయింది. నాగార్జున కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో చూసినట్లయితే 26 శాతం, 21 శాతం, 27 శాతం యుటిలైజేషన్ ఉండినది. నంద్యాల కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ 29 శతాం, 31 శాతం మధ్యలో ఉంటే అది కూడా ఇఫ్కో సహాయంతో 56 శాతానికి వెళ్ళి మళ్ళీ 49 శాతానికి పడిపోయింది.

సహకార చక్కెర కర్మాగారాలలో సభ్యులుగా
చేర్చుకొనుట గురించి.

ఇక కడప కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ చూసినట్లయితే, 1995లో కేవలం 38 శాతం యుటిలైజేషన్ కూడా లేక లేఆఫ్ ప్రకటించడం జరిగింది. బాంబే హైకోర్ట్‌ద్వారా ఐడిబిఐ లోన్ రికవరీకోసం జప్తుచేసి హ్యాండోవర్ చేసుకొన్న సంగతి మనకు తెలిసినదే. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకోవాలని నాబార్డ్ క్రొత్త నిబంధనలు పెట్టినప్పటికీ ఏ ఫ్యాక్టరీ నెట్‌వర్త్ పాజిటివ్‌గా లేదో, ఆ రాష్ట్ర ప్రభుత్వం దానికి గ్యారెంటీ ఇస్తేనేతప్ప వర్కింగ్ క్యాపిటల్ రిలీజు చేయకూడదని కండీషన్ ఉండింది. 8 ఫ్యాక్టరీలు 'ఏ' క్యాటగిరిలో నెట్‌వర్క్‌లో పాజిటివ్‌గా ఉండి, 6 ఫ్యాక్టరీలు నెగెటివ్‌లో ఉన్నా రాష్ట్రప్రభుత్వం వెంటనే రూ. 53 కోట్లకు గ్యారెంటీ ఇచ్చి వర్కింగ్ క్యాపిటల్ రిలీజు చేయించడం జరిగింది. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. ఈనాడు అక్కడ అందరికి పేమెంట్ ప్రాంప్ట్‌గానే జరుగుతోంది. స్టేట్ అడ్వైజరీ ప్రైస్‌తో కలుపుకొని ఈనాడు పేమెంట్ చేయడం జరుగుతోంది.

ఇక ఆముదాలవలస ఫ్యాక్టరీ చూసినట్లయితే తమ్మినేని సీతారాంగార్కి తెలుసు. వారు ఎంతో ఆవేదన చెందారు. వారి నియోజకవర్గంలోకి ఆ ఫ్యాక్టరీకి రూ. 4 కోట్లు స్టేట్ ఎస్.బి.ఎం. ద్వారా రుణం తీసుకువచ్చి ఈనాడు ఆ ఫ్యాక్టరీని నిలబెట్టడం జరిగింది. ఇక నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పవలసిన అవసరంలేదు. మిత్రులు జీవన్‌రెడ్డిగారు మరచిపోలేరు. రవీంద్రారెడ్డిగారు మరచిపోలేరు. 1990లో మాడ్రనైజేషన్ చేయాలని పాజిటివ్ అసెట్స్‌లేకున్నా, వర్కింగ్ క్యాపిటల్‌ద్వారా ఆనాడు దానిని ఎక్స్‌పాండ్ చేయాలని ఒక దివాళా తీయబోయే కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడంవల్ల నవంబరు 29న ఎక్స్‌పాన్షన్‌కోసం టిన్నీ కంపెనీకి ఇవ్వాలనీ ఆనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. డిసెంబరు 6వ తేదీన వారు బి.ఐ.ఎఫ్.ఆర్. ముందు ఫైల్ చేశారు. కంపెనీ దివాళా తీసే పరిస్థితిలో ఉంది, రీస్ట్రక్చర్‌కి ఆర్థిక సహాయం చేయాలని అక్కడికి వెళ్ళిన సంగతి అందరికి తెలిసినదే.

నిజాం షుగర్ ఫ్యాక్టరీలు రూ. 70 కోట్లు బకాయిపడి దివాళా తీసే పరిస్థితిలో ఉంటే ఈనాడు ఈ ముఖ్యమంత్రిగారు దానిని ఎలాగయినా నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో సివిల్ సప్లయిస్ శాఖద్వారా రూ. 73 కోట్లు అప్పు ఇచ్చారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎప్పటికప్పుడు నడుస్తూ, రైతాంగం ఎప్పటికప్పుడు పేమెంట్ తీసుకోవడం జరుగుతోంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పబ్లిక్ అండర్‌టేకింగ్. ఇటీవల డిఫరెన్షియల్ కేన్ ప్రైస్ దాని ఈక్విటీ క్రింద మార్చి, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ చూపించి బి.ఐ.ఎఫ్.ఆర్. ముందుకు వెళ్ళకుండా ఆపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం ఆదుకొన్న సంగతి గౌరవసభ్యులకు తెలియనిదికాదు.

ఎఫెక్టివ్‌గా పని చేసే ఫ్యాక్టరీ యూనిట్స్‌ని నడిపి ఎక్కడయితే కేన్ సప్లయి లేదో, ఎక్కడయితే బాగాలేదో దానికి సంబంధించి ప్రతిపక్ష నాయకులతో సంప్రదించి చూసి వేయాలనీ అనుకున్నాం. పదే పదే గౌరవసభ్యులు విఠల్‌రెడ్డిగారు చెప్పేవారు — వారు

సభలో లేరు. చనిపోయిన పెద్దలు బోడేపూడివారు కూడా అదే విధంగా అన్నారు. హిందూపూర్ ఫ్యాక్టరిలో 17,000 టన్నుల క్రషింగ్ కెపాసిటీ ఉంది. మిర్యాలగూడ మాస్త్రీ రంగారెడ్డిగారు ఆవేదనతో చెప్పారు. కేవలం అక్కడ అవ్లైలబిలిటీ ఈ సంవత్సరం 30,000 టన్నులు కూడా లేని పరిస్థితి ఉంది.

నిజాం షుగర్ ఫ్యాక్టరీని దాదాపు రూ. 350 కోట్ల సంస్థను ఆదుకోవాలనీ దానిని రివైవ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. మిర్యాలగూడ, మెట్‌పల్లి ప్రైవేట్ సంస్థలు. వాటిని రివైవ్ చేయాలని ఆనాడు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆనాడు జీవన్‌రెడ్డిగారు వచ్చారు. నేను స్పష్టంగా హామీ ఇచ్చాను. అక్కడే రివైవ్ చేస్తాము, లేకపోతే మేము కొనసాగిస్తామని అప్పుడు హామీ ఇచ్చాను. పత్రికా ప్రకటన చేశాను. ఈనాడు నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఎఫెక్టివ్‌గా నడపడం జరుగుతోందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌ద్వారా ఈనాడు మొదటివారము, రెండో వారంలోపు బాక్ అంతా రైతులకు చెల్లింపు చేయడం జరుగుతుంది. ఈనాడు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ క్రింద 2,500 టన్నులు లేనిదే వయబిలిటీలేదని వెంకయ్యగారు చెప్పారు. ఈ ప్రభుత్వం 14 ఫ్యాక్టరీలను రివైవ్ చేయడమేకాకుండా ముందు షుగర్‌కేన్ పెంచాలని, క్రషింగ్ కెపాసిటీ పెంచాలని అన్నారు. ఆముదాలవలసలో కేవలం 54,000 టన్నుల క్రషింగ్ కెపాసిటీ ఉంటే అది ఎలా సర్వైవ్ అవుతుంది? ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడంవల్ల వచ్చే సంవత్సరం 1,40,000 టన్నులు క్రష్ చేసే పరిస్థితిలో ఉందని మనవిచేస్తున్నాను.

ఇక హనుమాన్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ కెపాసిటీ 85,000 టన్నులకు పడిపోయింది. వచ్చే సంవత్సరం 2,00,000 టన్నులు క్రషింగ్ జరగబోతుందని మనవి చేస్తున్నాను. ఈ విధంగా కోఆపరేటివ్ సెక్టార్‌లో 14 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో అన్నిచోట్లా ఇంచుమించు ఈ సంవత్సరం కేన్ క్రషింగ్‌కన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువగా

1-50 మ. క్రషింగ్ చేయబోతున్నాము. కారణం ఏమిటంటే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు కేన్ పేమెంట్స్‌ను రెగ్యులరైజ్ చేయడం మూలంగా మొలాసిస్‌కుకూడా సరైన గిట్టుబాటు ధర వచ్చేవిధంగా అక్కడి కలెక్టర్స్‌కు ప్రత్యేక అధికారాలు యివ్వడం మూలంగా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవడం మూలంగా ఈనాడు మాగ్జిమం ప్రయిజస్ వచ్చేట్లు చేస్తున్నాము. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో షుగర్ ధర తక్కువగా వున్నప్పుడు కేంద్రప్రభుత్వం వీరికి లీక్‌కు యిచ్చేవారు. ఎక్కువ వుంటే ప్రయివేట్‌వారికి యిచ్చేవారు. అయితే అలాజరగకుండా ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని పర్సెంటేజ్ ఆఫ్ ప్రొడక్షన్‌ద్వారా ఫ్యాక్టరీకి రిలీజ్ యిచ్చే విధంగా ప్రతి ఫ్యాక్టరీకి యూనిఫార్మ్‌గా వుండే విధంగా ప్రతినెలా పేమెంట్స్ యివ్వడం జరుగుతోంది. గత సంవత్సరపు స్టాక్స్ గూర్చి కూడా ఈనాడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి, అదనంగా రిలీజెస్ తెచ్చి రైతులకు పేమెంట్స్ చేస్తున్నాము. ఉదాహరణకు. ఏటికొప్పాకకి 25 వేల క్వింటాల్స్ ఒక్కసారి రిలీజ్ చేశామని తెలియజేస్తున్నాను. రైతులు ఈనాడు కేన్ ప్లాంటేషన్ అన్నది

కెపాసిటీని మించి చేస్తున్నారు. కనుక మొన్న దీనిని ఆపుదల చేయవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది.

ఆధునికీకరణ గురించి అందులో వున్న కన్వర్టబిలిటీని గూర్చి దాడి వీరభద్రరావుగారు చెప్పారు. అక్కడ ఎంప్లాయీస్‌లో అన్‌రెస్ట్ వుందన్నారు. వారికి నేను చెప్పేది ఏమిటంటే ప్రయివేట్ యాజమాన్యంలో convertibility for one tonne of cane, ఈనాడు 254 రూపాయలు వుంటే, కోఆపరేటివ్ సొసైటీ షుగర్ ఫ్యాక్టరీలలో 370 రూపాయల నుంచి 650 రూపాయలవరకు వుందని తెలియజేస్తున్నాను. మరి అంత high convertibility rate వుంటే ఈ ఫ్యాక్టరీలు ఏవిధంగా రన్ అవుతాయి. ఆ విషయాన్ని ఆలోచించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ క్రిటికల్ పొజిషన్‌ను ఎలా ఎదుర్కోవాలి అన్న విషయాలను గూర్చి ఆలోచిస్తున్నదని కూడా తమకు తెలియజేస్తున్నాను. కేన్ ప్రొడక్షనులో ఈనాడు రైతుకు హెక్టారుకు 71 టన్నులు రావడంలేదు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న పాలసీవల్ల, ఈనాడు ఇంపోర్టెడ్ షుగర్‌ను ఎలవ్ చేయవలసి వస్తున్నది. గ్యాట్ ఒప్పందంవల్ల ఇది తప్పనిసరి అవుతోంది. 4 వేల టన్నులు అప్పుడే విడుదల అయింది. ఇంకో 3,500 టన్నులు రాబోతున్నది. దీనివల్ల షుగర్ ప్రైజెస్ క్రష్ అయ్యే ప్రమాదం వుంది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం 484.50 రూపాయలు యిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 125.50 రూపాయలు అదనంగా యిచ్చి 610 రూపాయలు అంటే 8.5 శాతం రికవరీమీద ఈనాడు కేన్ ప్రైస్ యిచ్చాము. పోయిన సంవత్సరం 109 రూపాయలు ఉంటే ఈనాడు 125 రూపాయలు అంటే దాదాపు 16.50 పైసలు ఎక్కువ యివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పాలసీవల్ల రైతాంగం షుగర్ ప్రైస్ క్రష్ అయి నష్టపోకుండా countervailing excise duty ఎత్తివేయాలని ఈనాడు ముఖ్యమంత్రిగారు ఢిల్లీవెళ్ళి అక్కడ సంబంధిత మంత్రితో మాట్లాడబోతున్నారు. మిలర్స్ నష్టపోతారు. రైతాంగం నష్టపోతుంది. కనుక ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంపై, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది. షుగర్ ఫ్యాక్టరీ ప్రైసెస్, రైతుకు యిచ్చే ధరను బ్యాలన్స్ చేసి ఈనాడు ధర చెల్లించడమూ, వారికి నష్టం కలుగకుండా చేయడం జరుగుతోంది. అందుకు అవసరమైన చర్యలను మేము చేపడుతున్నాము.

ఇక ఆధునికీకరణ కార్యక్రమాల విషయంలో సాయిల్ టెస్టింగ్ లేబొరేటరీస్ ప్రతి ఫ్యాక్టరీలోనూ ఏర్పాటు చేస్తున్నామని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మనవద్ద హెక్టారుకు 71 టన్నుల ప్రొడక్టివిటీ వుంది. తమిళనాడులో 100 వుంది. బెటర్ క్వాలిటీ సీడ్‌ను రైతాంగానికి యిచ్చి ప్రొడక్టివిటీని పెంచేందుకు మేము ప్రయత్నాలు చేస్తున్నాము. భూమిలోని లోపాలను సరిచేసేందుకు సాయిల్ టెస్టింగు లేబొరేటరీస్‌ను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకునేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటోందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కనుక ఈ నాన్ అఫిషియల్ రెజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:- భారతిగారూ, మీరు మంత్రిగారి జవాబు ప్రకారం విత్ డ్రా చేసుకుంటున్నారా?

శ్రీమతి పి. భారతి:- లేదు.

Chairman:- The question is:

"That this House recommends to the Government to take immediate steps to ensure effective administration of Co-operative Sugar Mills in the State for running them profitably and to ensure admission of new sugar-cane growers as Members of Co-operative Sugar Factories, where already requested, instead of handing over them to the private parties in the name of losses."

(Pause)

The motion was negatived and the resolution was lost.

Chairman:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, i.e., the 4th April, 1998.

(The House then adjourned at 1.57 p.m. to meet again at 9.00 a.m. on Saturday, the 4th April, 1998)

------***------

పేజి
నెం.

9. 1998-99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక : గ్రాంట్ల కొరకు అభ్యర్థన – మూడవరోజు. .. 172

అభ్యర్థన నెం. XX – వైద్య, ఆరోగ్య సేవలు. ..
(ప్రతిపాదించబడినవి)

10. అనధికార తీర్మానము : (1) నూతన చెరకు రైతులను సహకార చక్కెర కర్మాగారాలలో సభ్యులుగా చేర్చు కొనుట గురించి. (వీగిపోయినది). .. 181

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."